Vol. I
No. 4

23rd March, 1962.
Firday,
2nd Chaitra, 1884 S. E.

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT
### PART II — Proceedings other than Questions and Answers.

CONTENTS

| | | Pages. |
|---|---|---|
| Motion on Address by the Governor (Not concluded). | ... | 133 |
| Business of the House. | .. | 204 |

Note;—* at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT GOVERNMENT TELUGU PRESS, AMEERPET, HYDERABAD-16.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

*(Part II - Proceedings other than Questions and Answers)*

OFFICIAL REPORT

*Fourth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly.*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Friday, the 23rd March,* 1962.

The House met at Half Past Eight of the Clock.

*(Mr. Speaker in the Chair.)*

(NO QUESTIONS—PART I NOT PUBLISHED)

## MOTION ON ADDRESS BY THE GOVERNOR

మిస్టర్ స్పీకర్:-గవర్నరుగారి ప్రసంగముపై తిరిగి చర్చను ప్రారంభిద్దాము. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిని మాట్లాడ వలసినదిగా కోరుతున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):-అధ్యక్షా, మనం యీనాడు నూతన శాసనసభా సమావేశములో సమావేశమైనాము. గవర్నరుగారు మనలనందరినీ పిలిచి ఒక పెద్ద ఉపన్యాసము యివ్వడానికి ప్రయత్నించారు. ఆ ఉపన్యాసములో చాలా ఎక్కువ విషయాలుంటాయేమోనని ఆశించాము. కాని నిరాశ మాత్రమే మిగిలింది. మొట్టమొదట ఆయన ఎన్నికలు చాలా ప్రశాంతముగా జరిగినవని చెప్పారు. అయితే ఒక విషయం మాత్రం నిజం. ఎన్ని వివాదాలు, ఎన్ని తగాదాలు జరిగినప్పటికి ఎన్నికలు మాత్రం జయప్రదముగా జరిగినవనే చెప్పాలి. కాని అనేకచోట్ల అధికారములో వున్నవారు యీ తగాదాలను,వివాదాలను ఉపయోగించుకున్నారనిమాత్రం చెప్పక తప్పదు. అన్ని పార్టీలను పిలిచి కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను తయారుజేశారు. దానిలో యీ మాటలు చెప్పారు.

"The ruling party will ensure that no cause is given for any complaint that it will use its official position for the purpose of its election campaign."

దీనినే గనుక వారు తప్పక అమలుజరిపివుంటే బహుశా కాంగ్రెసుకు యిన్ని వోట్లు వచ్చి వుండేవి కావేమోననే అనుమానం కలుగుతుంది. అమలు జరపలేదు, ఇచ్చిన హామీకి మొట్టమొదటనే వ్యతిరేకంగా ప్రవర్తించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య సాంప్రదాయములను స్థాపించవలయు ననుకునే వారు

చేయకూడని పనులుకూడా కొన్ని అధికారములో వున్నవారు చేశారని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. 'మీకు పనులు కావాలంటే మమ్మల్నే ఎన్నుకోండి, ప్రతిపక్షాన్ని ఎన్నుకుంటే మీకు పనులు కావు, పనులు కావాలంటే మమ్మల్నే ఎన్నుకోండి' అనడం జరిగింది. ఉన్నతమైన ప్రజాస్వామ్యాన్ని యీ దేశంలో సుస్థిరంగా నెలకొల్పాలని పదే పదే కాంగ్రెసు అధ్యక్ష పీఠమునుండి క్రిందివరకూ చెప్పడం జరుగుతున్నది. ఇది పార్లమెంటరీ సాంప్రదాయములను గౌరవించడమే అవుతుందా; ప్రజాస్వామ్య స్థాపనకు పునాది అవుతుందా? అని అడుగుతున్నాను. అసలు ఆపోజిషన్ లేకుండా మొత్తం డిక్టేటర్ వ్యవస్థ కావాలనుకుంటున్నారేమో తెలియడం లేదు. పార్లమెంటరీ సంప్రదాయములో అపోజిషన్ తప్పకుండా ఉండాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో అపోజిషన్ కూడా ఒక భాగం అనే ముఖ్యమైన విషయాన్ని యికనైనా గమనించాలి. అపోజిషన్ యొక్క ప్రాముఖ్యతను గౌరవించడం మొదలయిననాడే మన ప్రజాస్వామ్య వ్యవస్థ మొదలవుతుంది.

అధికార దుర్వినియోగం గూర్చి ఒక విషయం చెబుతాను. మనమంతా ప్రజాస్వామ్య వికేంద్రీకరణము కావాలని ఎంతో ఉత్సాహముతో కోరుకున్నాము. కాని, దాని అమలులో నేను ప్రజాస్వామ్య వికేంద్రీకరణము యొక్క వికృత రూపమును కళ్లారా చూడవలసి వచ్చింది. అదే ప్రజాస్వామ్య వికేంద్రీకరణము అంటే మాత్రం ఆ తరువాత మనం చాలా బాధపడవలసివస్తుంది. ఎన్నికలు అయిపోయినవి గనుక యిప్పటికైనా అధికారములో వున్నవారు అధికార వికేంద్రీకరణముయొక్క నిజమైన రూపమును గమనించి, ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించాలని నేను యీనాడు చెప్పక తప్పదు.

రాష్ట్ర సమస్యలగూర్చి గవర్నరుగారు ఎన్నో విషయాలు చెబుతారని ఆశించాము. కాని, వారు చాలా తక్కువ విషయాలతో ముగించడానికి దానినిబట్టి మనము ఎటువైపు ప్రయాణము చేస్తున్నామో తెలుసుకొనడానికి ప్రయత్నించారు. మనది ప్రధానముగా వ్యవసాయ ప్రాంతమని నేను ప్రత్యేకముగా యిప్పుడు చెప్పవలసిన అవసరములేదు, మనకు పరిశ్రమలు ఏమీలేవు. కేంద్రప్రభుత్వము పరిశ్రమలగూర్చి ఏమీ ఆలోచిస్తున్నది, ఎన్నికల సమయంలో యిచ్చిన వాగ్దానాలను ఏవిధంగా కార్యరూపములో పెట్టడానికి ప్రయత్నిస్తున్నది. జరుగుతున్న సంవత్సరములో ఏమైనా పరిశ్రమలు మనకు రానున్నవా? యీ విషయాలు గవర్నరు తమ ప్రసంగములో చెప్పివుంటే ఎంతో బాగుండేది. అవకాశము కలిగేది. మనం ఫ్యూడల్ వ్యవస్థనుండి ప్రజాస్వామ్య వ్యవస్థకు నిజముగా ప్రయాణము చేస్తున్నామని అనుకొనడానికి అవకాశము ఏర్పడి వుండేది. దానినిబట్టి మనము ఎటువైపు ప్రయాణము చేస్తున్నామో తెలుసుకొనడానికి కాని, వాటిగూర్చి గవర్నరుగారు తమ ప్రసంగములో ఏమి చెప్పలేదు. మాకు నిరాశమాత్రం మిగిలింది. మనది వ్యవసాయ ప్రాంతం, అంటే నీటిపై పూర్తిగా ఆధారపడి వున్న ప్రాంతం అన్నమాట. నీటి పంపకమునకు సంబంధించి 1951 వ సంవత్సరములో జరిగిన అంతర్రాష్ట్రీయ ఒడంబడికను కేంద్రం ఎంతవరకు గౌరవిస్తున్నది, యితర రాష్ట్రాలు ఎంతవరకు గౌరవిస్తున్నవి అనే విషయం ఆలోచించవలసివున్నది. దురదృష్టవశాత్తు యితర రాష్ట్రాలు యీ ఒడంబడికకు ఎసరు

పెట్టడానికి ప్రయత్నిస్తున్నది. అందుకు కేంద్రం బాధ్యత వహించి గుల్జారీకమిషన్ ను నియమించింది. ఇది ఎంతో కష్టాన్ని, నష్టాన్ని కలిగించే విషయంగా మనం అనుకున్నాం. ఈ ఒడంబడికను మార్చడానికి ప్రయత్నించడం అన్యాయమని, చాలా ప్రమాదకరమని ఏకగ్రీవంగా గత ఆంధ్రప్రదేశ శాసనసభలో ఒక తీర్మానముచేసి పంపించడం జరిగింది. అది ఏకగ్రీవమైన అభిప్రాయము, ఆనాడు కాంగ్రెసు అధ్యక్షులుగాను, యీనాడు మనకు ముఖ్యమంత్రిగానున్న శ్రీ సంజీవ రెడ్డిగారు భువనగిరిలో మాట్లాడుతూ 1951 వ సంవత్సరములో జరిగిన యీ ఒడంబడికను మార్చడానికి ప్రయత్నించడం తప్పు అని చెప్పారు. అయితే మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారైన శ్రీ చవన్ గారు 'ఆయన అధ్యక్షులుగా చెబితే, నేను వర్కింగ్ కమిటీ మెంబర్ గా చెబుతున్నాను-అది చెల్లదు, పొమ్మన్నారు.' దీనిపై ప్రజలలో ఎన్నో భయాలున్నాయి. చివరకు ఇదివరకు జరిగిన ఒడంబడిక పోయి, చివరకు యు. పి. కేరళ కూడా ఈ జలవిభాగంలో కలుస్తాయేమోననే అనుమానం కలుగుతున్నది. దీనిని గవర్నరుగారు తమ ప్రసంగములో గర్హించక పోవడం, ఖండించకపోవడం చాలా విచారకరం. దానివల్ల వారు యీనాడు ఆంధ్ర జీవితములోని ముఖ్యమైన సమస్య 'మిస్' అయినారని చెప్పక తప్పదు. గుల్జారీగారు యిప్పుడు యీ వూళ్లోనే వున్నారు. ఈ వేళ ఒరిస్సా రాష్ట్రము వెడుతున్నారు. మద్రాసుకు కూడా invite చేస్తున్నారు. మద్రాసుకు ఏమి హక్కు వున్నదని అడుగుతున్నాను. Composite State గా వున్నప్పుడైతే మదరాసుకు హక్కు వుంది. మనం విడిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పరచుకొన్నాక కృష్ణమీదగాని, గోదావరిమీదగాని వారికి సంబంధం పోయింది. మరి, వారిని invite చేయడానికి ఆలోచిస్తున్నప్పుడు మన ప్రభుత్వం ఏ విధమైన ప్రతిఘటన చేస్తున్నదో తెలియదు. కాని గవర్నరుగారి ఉపన్యాసములో 'అది తప్పు' అని చెప్పకపోవడం తప్పు.

ఇక రాష్ట్రంలోని విషయం. భూసంస్కరణల గురించి చెప్పలేదు. 8 లక్షల ఎకరాల బంజర్లు పంచామని చెప్పారు. నిజమే అనుకొంటున్నాము. బంజర్ల గాథ ఒక విషాద గాథగా మనం చూస్తూనే వున్నాము. పంచుతున్నాము, యిస్తున్నాము అంటారు. పంచిన పొలాలు మాత్రం పెరగడం లేదు; వున్న పొలాలు పూడిపోవడం మాత్రం పెరుగుతున్నది. దీనికి నివారణోపాయము యింతవరకు చూపించలేదు. అసలు పాలసీ లేని ఉపన్యాసం అది. ఇంకా పాలసీ తేల్చుకోలేదని నిన్న బడ్జెటు ఉపన్యాసంలో చెప్పారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు గురించి ఒకమాట చెప్పారు. 9 కోట్లు ఖర్చు చేయడానికి ఆలోచిస్తున్నాము అన్నారు. ఇదేమీ పెద్ద విషయం కాదు. Official capacity వల్ల, జనంలోని వుత్సాహంవల్ల, ప్రభుత్వం పట్టుదలవల్ల ప్రతి సంవత్సరంకూడా...... 2 కోట్ల రూపాయలు...పని పూర్తిచేసిన తరువాత మరు సంవత్సరం డబ్బు యివ్వడం మామూలు అయిపోతున్నది. దీనిని ఏ విధంగా పరిష్కారం చేయడానికి ఆలోచించారో తెలియదు. పోచంపాడు ప్రాజెక్టు యింతవరకు clearance రాలేదు. వంశధార ప్రాజెక్టు ప్రారంభించి పనిచేయడానికి కేంద్ర ప్రభుత్వము, ఇతర ప్రభుత్వాలుకూడ అడ్డంగానే వున్నాయి. Clearance వస్తోందని ప్రతి తడవ చెబుతూనే వున్నారు. అయితే,

ఎప్పుడు వస్తుంది ? శ్రీశైలం ప్రాజెక్టు పని ఆపమంటారేమోనని ఇంజనీర్లు జనం అంతా భయంతోనే వున్నారు.

మనం కొత్త శాసన సభలోకి వచ్చాము. మనకు కేంద్రంతో సంబంధం వున్న పథకాల విషయంలో ఒక సమగ్రమైన, ఉత్సాహ పూరితమైన, ఆవేశ పూరితమైన ఆలోచన లేకపోగా నిరాశా పూరితమైన ఉపన్యాసం యిచ్చారు. కొత్త ప్రభుత్వం వచ్చింది ధీమాగా ఏమైనా చేస్తారేమో అది ప్రజలు అనుకొంటుంటే ఏమి చేయలేము అనే విధంగా గవర్నరుగారు చూపించడం విషాదకరం. మన పాలిసీలను నిర్ణయించుకోవలసిన అవసరం వున్నది. చాల గట్టి ప్రతిపక్షం వచ్చిందంటున్నారు. రావడం ప్రశ్న కాదు. Potentality capacity గల జనంఉన్న ఆంధ్రప్రదేశ్ లో పెద్దెత్తున్న ప్రధానమైన నిర్మాణ కార్యక్రమాలు అమలు చేయడానికి ఆలోచించాలి. వ్యవసాయ కూలీలున్నారు. వారి సంగతి ఎక్కడ వుందో తెలియడం లేదు. రైతాంగం బాధ పడుతున్నారు. వారి విషయం రావడంలేదు. ప్రభుత్వం యింతవరకు పాలసీ నిర్ణయించుకోలేదు కనుక మేము ఏమీ మాట్లాడడానికి లేదు. Industrial Projects విషయమై గవర్నరుగారి ఉపన్యాసంలో ఒక్కమాటకూడ చెప్పలేదు. ఉన్నితన్ అద్వర్యాన వేసిన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్సు కమిటీని గురించి చెప్పారు. అందులో రెండు ప్రధానమైన విషయాలున్నాయి. ఒకటి డైరెక్టురేట్సును సెక్రటేరియట్ తో మర్జి చేయాలని చెప్పారు. తెలంగాణా - ఆంధ్రనుంచి వచ్చిన ఉద్యోగస్తులలో తేడాలు లేకుండా చేయాలని చెప్పారు. వారి emoluments equal compasion లో వుండాలన్నారు. Details చూచినట్లయితే యీ రెండూ మినహా మిగతా వన్నీ ఒప్పుకొన్నాము అన్నారు. అసలు ఆ రెండూ మినహాయిస్తే ఆ రిపోర్టులో ప్రాణం లేదు. ఆ విషయం ఏమి చేశారో చెప్పివుండవలసింది. ఇప్పుడున్న ప్రభుత్వ విధానాలను మార్పు చేయవలసిన అవసరం వున్నది. పది సంవత్సరాలలో రెండు ప్రణాళికలను అమలు చేశాము. వచ్చిన అనుభవంతో Evaluation Committee వేశామన్నారు. అందులో Chief Secretary ని ఎందుకు వేశారు ? బ్యూరోక్రాటిక్ సిస్టంలో ఆ ఆఫీసర్లు ఒక 5 నిమిషాలలో ఆ కాగితాలు చూచి బాగుందో లేదో చెప్పడం జరుగుతుంది కాని deep గా subject లోకి వెళ్లి అడ్మినిస్ట్రేషనులో వుండే చిక్కులను సమగ్రంగా పరిశీలించరు. అటువంటివారిని ఎందుకు వేశారు ? Cabinet Committee వేస్తారేమో నాకు తెలియదు; వేస్తే వేయవచ్చు. Subject వివరంగా చూడాలి. బల్వంతరామ్ మెహతాగారి అనుమతితో డిసెంట్రలైజేషనుమీద ఒక కమిటీ వేయాలని యింతకుపూర్వం మంత్రిగారన్నారు; కాని ఆ ప్రభుత్వం పోయింది; ఆ మంత్రి గారు elect కాలేదు. కాని మనం యీ పది సంవత్సరాలలో ఎంత నష్టం వచ్చిందో చూచుకోవాలి. Finance Commission డబ్బు యిచ్చిందని సంతోష పడుతున్నాము. వారు ఒక మంచిపని చేశారు. Central Excise వున్న 32 items కు 22 items కలిపారు. అంటే ఎడమ చేతితో యిచ్చి కుడి చేతితో తీసుకున్నారు. First Commission 40%, Second Commission 25% రికమెండ్ చేసింది. ఈ కమిషను 20% రికమెండ్ చేసింది. Items చేర్చినందువల్ల ఒక కోటి 40 లక్షల ప్రయోజనం వచ్చింది. అదికూడ సున్న అవుతుందని

మనవి చేస్తున్నాను. 1961 లో జనాభా లెక్కలు తీశారు. క్రిందటి తడవ జనాభా ప్రకారం సెంట్రలు ఎక్సైజులో 9.65 % యిచ్చారు. ఇప్పుడున్న నిష్పత్తి ప్రకారం 8.22 వచ్చినందువల్ల వచ్చిన రెండు లక్షలు కూడ సున్నకు సున్న, హళ్లికి హళ్లి అవుతుంది. కేంద్ర ప్రభుత్వం కూడ సరిగా చేయలేదు. అందువల్ల యీ finance విషయంలో సెంట్రలు గవర్నమెంటును ఒత్తిడి చేయాలి. Planning Commission statutory body కాదు. ఒక executive order వల్ల ఏర్పడింది. Finance Commission ద్వారా యీ పంపకం—ఈ రెండు పంపకాలవల్ల ఎవరు ఎంత పంచాలో తేలడంలేదు. ఫైనాన్సు కమీషను స్టాట్యుటరీ రెవల్యూషన్ కావాలని చేసింది. అట్లా లేకపోతే మనకు చాల నష్టం వస్తోంది. స్టాట్యుటరి డివల్యూషను వున్నట్లయితే పన్నులు వేసి వసూలు చేయవలసిన అవసరం లేకుండా పోతుంది.

Provincial subjects లోని అన్ని items మీద కేంద్రం encroach అవుతున్నది. ఈవిషయం తమరు స్పీకరుగా రాగానే నేను తమకు మనవి చేశాను. కేంద్రం ఎంక్రోచ్ అవ్వడంవల్ల మనకు నష్టం వస్తోంది. ఈమాట నేను చెప్పేదేకాదు. ఫైనాన్సు కమిషనువారి రిపోర్టులో వున్నది. శాసన సభలకు చెప్పుకోవలసిన బాధ్యత వున్నది. లేకపోతే ప్లానింగు కమిషను 5 సంవత్సరాల కొకసారి ప్లాను తయారుచేస్తే కాబినెట్స్, లెజిస్లేషను మాత్రమే అయిపోతాయని చెప్పారు. మనకు ఫైనాన్సు కమిషనువల్ల రావలసిన ప్రయోజనం రావడం లేదు. Income tax కూడ 8 % ఎక్కువచేశామన్నారు. Collection క్రింద 10 %. జనాభా నిష్పత్తి ప్రకారం 90 %, కలెక్షనుమీద 10 % యివ్వాలంటే యీ కమీషను జనాభా నిష్పత్తి కూడ 80 % కలెక్షను మీద 20 % యిచ్చింది. ఇట్లా అయితే వ్యవసాయ రాష్ట్రాలుగా వున్న ఆంధ్ర మున్నగు రాష్ట్రాలు దెబ్బతిని పోతాయి. Urbanization లో develop అయిన బొంబే, కలకత్తా, U. P మున్నగు రాష్ట్రాలకు ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం వుంది. అందువల్ల యిచ్చిన కూడా వృధా అయిపోయే పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితులలో మనం దానిమీద ఆధారపడి ప్రయోజనం లేదు. Items ఎక్కువచేసిన మాట నిజమే. 1/6 వచ్చే items వేయలేదు. మన రాష్ట్రం చాల విషాద పరిస్థితిలో వున్నది. Taxation వేయవలసి వస్తుందన్నారు. ఎవరిమీద వేస్తారు? ఇప్పటికే రైతాంగంమీద heavy burden వున్నది. Industrial sector లేదు. కమర్షియల్‌గా అభివృద్ధి అయితే additional excise తీసుకుంటాము అంటున్నారు. గవర్నరుగారు Third Finance Commission డబ్బు యిచ్చింది సంతోషం అనుకుంటే లెక్కలు చూచుకోకపోతే సంతోషించాలి కాని లెక్కలు చూచుకుంటే అంత సంతోషించ నక్కరలేదు.

Power విషయంలో మనం దాదాపుగా యిప్పటికే exhaust అయిపోయాము. Power అంటే అధికారం కాదు. ఇవ్వాళ్టి రోజున ఆంధ్ర దేశానికి ఎక్కడ చూచినా power load చాలలేదు. కనుక మీకు alternative load యిస్తాము. మీ ఊరికి electricity రావడానికి వీలులేదు అనే స్థితికి ప్రభుత్వం ఎందుకు వచ్చినది? నేను చెప్పేది policy question కాదు. అసలు fact లో ఉన్నది. మనం తీసుకువచ్చిన power లో చాల భాగం జనం

వాడుకుంటున్నారు. ఏవైనా Industrial projects వచ్చేటట్లయితే వాటికి electricity యివ్వాలి. ఎక్కడ నుంచి యిస్తారు? ఇక్కడ ఉన్నటువంటిది exhaust అయిపోయింది. ఊళ్లో ఉన్న lines తీసివేసి వీటికి యివ్వాల్సిందేగాని వేరేవిధంగా యిచ్చే పరిస్థితి లేదు. దానికోసం ఏమిప్రయత్నం చేసినారు? అప్పర్ శీలేరు వ్యవహారం ఉన్నది. అది ఒక విషాద గాథగా తయారైంది. ఎన్నటికి అది బైటికి వస్తుందని అడుగుతున్నాను. అప్పర్ శీలేరు వ్యవహారం యింకా Central Government తేల్చలేదు అని నిన్న మన ఇరిగేషన్ మినిస్టర్ గారు చెప్పారు. Unanimous opinion వచ్చేంతవరకు మేము తీసుకోము అన్నారు. సంతోషమే కాని unanimous opinion మాత్రం రాదు. వాళ్ళు మనం unanimous గా ఒప్పుకోవడం అసంభవం. వాళ్ళమాటకు మనం అయినా ఒప్పుకోవాలి మనమాట వాళ్లు అయినా ఒప్పుకోవాలి. ఈ రెండూ జరగక పోతే ఎట్లా తీసుకువస్తారు? అంటే కేంద్రం చేతిలో సర్వాధికారాలు పెట్టుకున్నది. అటు finances గాని, యిటు administration గాని, priorities గాని, allotments గాని, work execution గాని మొత్తం Planning Commission చేతిలో ఉన్నది. Planning Commission యొక్క position ఏమిటి అని ఆలోచించితే, అది executive order లో పుట్టినదేగాని statutory గా Constitution లో లేదు. అయినా అది all powerful and all pervading అయి కూర్చున్నది. Plan కావాలని కోరే వాళ్ళేగాని, అది రాష్ట్రాలయొక్క స్వాతంత్ర్యాన్ని హరించే పద్ధతిలో ఉన్నట్లయితే, రాష్ట్రాలకు యిదివరకు ఉన్న సౌకర్యాలను కూడ యితర రాష్ట్రాలకు అభిమానమో, దురభిమానమో చూపిస్తూ నష్టం చేయడానికి ప్రయత్నించినట్లయితే ఆ Planning Commission యొక్క విధానాన్ని ఎదుర్కొనక తప్పని స్థితి వస్తుంది. Water విషయంలోగాని, electricity విషయంలోగాని సర్వాధికారం Planning Commission కు ఒప్ప జెప్పేసి మనం నిస్సహాయ స్థితిలో ఉంటున్నాము. Planning Commission, పంపించిన plans అన్నిటికి జవాబు చెపుతూ ఉంటే Cabinet అంతా Lagislature లో నిస్సహాయస్థితిలో కూర్చుంటున్నారు. మంత్రివర్గం ఏమిచేయలేకుండా ఉన్నది" అని policy క్రింద చెప్పడం లేదు. Political set up లో ఉన్న పెద్ద పొరపాటు అని చెపుతున్నాను. దీనిని సరిచేసుకోవా లన్నట్లయితే ఎట్లా? మనకు సంజీవరెడ్డిగారు ముఖ్య మంత్రిగా వచ్చారు. చాల సంతోషము. ఇదివరకు గట్టిగా నిలబడ్డ ఆయన; administration లో మంచిపేరుపొందినవారు. వారు వచ్చినందుకు చాల ఉత్సాహంగా నడుస్తుంది అనుకుంటే రెండు నష్టాలు కనబడ్డాయి. (1) కృష్ణా-గోదావరి waters విషయంలో గుల్హాతీ కమిషన్ అట్లా ఉండగా మేము వేరే రాష్ట్ర ముఖ్యమంత్రులందరిని సమావేశ పరుస్తున్నాం అన్నారు. అది కాంగ్రెసు అధ్యక్షులుగా చెప్పారు. అందువల్ల నేను ఇప్పుడు అడగడానికి హక్కు లేదు. కాని ముఖ్య మంత్రిగా దానిలో పాల్గొన బోతున్నారు. మైసూరు ముఖ్యమంత్రి కంఠి, "మనం మాట్లాడే ముందు ఇంజనీర్లు అందరిని conference కు పిలిచి, ఆ conference లో ఒప్పుదల అయిన తరువాత మనం కూర్చుందాం" అన్నారు. ఇంజనీర్లను కూర్చోబెడితే ఏమి జరిగేది మనకు తెలుసు. ఇంజనీర్లను కూర్చో

బెడితే బలిమలకు ఏగతి పట్టిందో దీనికి కూడ అదే పడుతుంది. ఎప్పుడూ వాళ్ళు agreement కు రాలేదు. కనుక యిది political settlement కావలసినదే. ఇదివరకు 1951 agreement నుంచి ఒక అడుగు దిగితేనేగాని political agreement కు కూర్చునేటటువంటి base లేదు. అందరిని పిలిచి మాట్లాడుదాము అన్నారు. దానికి ఆయన ముందు వీళ్ళు మాట్లాడనిదే మనం మాట్లాడితే ప్రయోజనం లేదు అని చెప్పారు. అందుకే Press వాళ్ళు ఎవరో అడిగారు, "దీనిని negate చేస్తున్నారా ?" అని. 'Negate చేయడం లేదు. ముందు యిది అయినతరువాత అయితే బాగాఉంటుంది" అని చాల polished గా negate చేశారు. Pound of flesh కావాలని వాళ్ళు కోరుతూ ఉంటే, ఉన్నది పోతుందేమోనని మనం ఏడుస్తూ ఉంటే agreement ఎక్కడ వస్తుంది ? ఇదివరకు ఆంధ్ర శాసనసభ ఏకగ్రీవాభిప్రాయంతో 1951 agreement ను మార్చ డానికి వీలులేదు అని చెప్పిన దానిని assert చేసుకోకపోతే Provincial autonomy లో మనకు ఏదైన freedom ఉన్నట్లయితే అదంతా పోతుంది. కనుక దానిని assert చేయాల్సిన అవసరం ఉన్నది.

ఆంధ్ర ప్రజా జీవితంలో విద్యావిధానం గాని యితర విషయాలు గాని చాల విషాద ఘట్టంలో ఉన్నవి. Elections లో మనం చూశాము. ప్రతి వాళ్లు "మా అబ్బాయికి ఉద్యోగం యిప్పించండి" అని అడిగినవాళ్లే. నన్నే elect చేసుకుంటే నీకు యిస్తాను అని చెప్పారు. సరేనని ఒప్పుకొన్న తరువాత జిల్లా పరిషత్తులో ఎవరిచేతనో రెండు రోజులు శెలవు పెట్టించి ఆ కాగితం వీడికి యిచ్చారు. వాళ్ళు మా అబ్బాయికి ఉద్యోగం వచ్చింది అనుకొని అతడు ఉద్యోగంలో చేరేటప్పటికి election అయిపోయింది. ఉద్యోగమూ పోయింది. రెండూ పోయినాయి. దీనిని బట్టి unemployment ఎంత serious గా ఉన్నదో మనకు అర్థం అవుతున్నది. Election కోసం నేను చెప్పడం లేదు. దానిని solve చేసే పద్ధతి ఏదైనా ఉన్నదా ? క్రొత్తగా వచ్చిన శాసన సభ్యులకు గవర్నరుగారు ప్రథమంగా ఉత్సాహపూరితమైన వాతావరణంలో ఒక ఉపన్యాసం యిస్తే, 5 సంవత్సరాలు ఆ spirit ను maintain చేసేటట్లుగా ఉండాలి అనుకుంటాము. Unemployment గురించి ఆయనకు తెలియనే తెలియదు. రాజ భవనంలో ఉన్నవారికి ప్రజలు అనుభవించే unemployment సంగతి ఎట్లా తెలుస్తుంది? తెలియకపోవడం న్యాయమే. కాని ఎలక్షన్‌లలో ప్రతి ఊళ్ళో అవస్థపడి, జనాన్ని ఎదుర్కొని వచ్చిన ప్రతి శాసన సభ్యుడికి—కాంగ్రెసు సభ్యులు కావచ్చు, ఇతరులు కావచ్చు, ముఖ్యమంత్రిగారు కావచ్చు—ప్రత్యక్షంగా కంటికి ఎదురుగా నిరుద్యోగ సమస్య కనపడుతున్నది. రాజ్యాంగంలో కొన్ని ఎక్కువ హక్కులు రాష్ట్రానికి రావలసిన అవసరం ఉన్నది. అందువల్ల నేను సంజీవరెడ్డిగారికి మనవి చేస్తున్నాను. వారు యిక్కడ ముఖ్యమంత్రిగా ఉండగా అందరము కలిసి మన అభిప్రాయాన్ని కేంద్రానికి పంపించాము. కేంద్రానికి యిన్ని అధికారాలు వుండడము న్యాయంకాదు. రాష్ట్రానికి యెక్కువ అధికారాలు ఇవ్వాలి. వాళ్లు Federal State గాఏర్పడాల్సిన అవసరం ఉన్నది. Foreign affairs, defence, communications అందుకు సంబంధించిన Finances మినహాయించి మిగతావి అన్నీ రాష్ట్రాలకే పూర్తిగా ఉండడం మన అభిమతం అనే

అభిప్రాయాన్ని యిదివరకు కేంద్రానికి పంపించాము. మన హక్కులు మనం స్థిరపరచుకొనేటందుకు ప్రయత్నించాలి. అది ఎప్పుడు జరుగుతుందో అప్పుడే ఈ Planning Commission యొక్క, Finance Commission యొక్క నిస్సహాయ స్థితినుంచి బయట పడలేము. పన్ను వేసుకోవడమా, వేసుకోక పోవడమా అనే విషయం మనకు వస్తుంది. Income tax ఒకప్పుడు state subject. ఇప్పుడు central subject. అన్నిటికన్న పెద్ద మొత్తంగా ఉండి 500 కోట్లు రాబోతున్న corporation tax ఉన్నది. In come tax ను రోజు రోజుకు తగ్గించివేస్తున్నారు. Corporation tax రోజు రోజుకు పెంచు తున్నారు. దానిలో దమ్మిడి మనకురాదు. మనకు ఉన్న ముఖ్యమైన resources అన్నీ extra taxes అనో, excise duties అనో, additional excise duties అనో, అన్నీ కేంద్రం తీసుకుంటూ ఉంటే—మనం పన్ను వేస్తాము పన్ను వేస్తాము అంటే దేని మీద వేస్తాము ? వట్టిపోయిన గేదె దగ్గర పాలు పితికితే కారేది రక్తం తప్పితే యింకేమి కాదు. ఈ రోజు ఉన్నటువంటి పరిస్థితిలో మన గవర్నరుగారి speech ఏమి ఉత్సాహ పూరితంగాలేదు. మూడు ప్రధానమైన విషయాలు తేలాలి. దేశంలో ఉన్న నిరుద్యోగ సమస్య నివారణకు, వ్యవసాయ జీవితంలో వస్తున్నటువంటి అవస్థలను మార్పుచేసుకునేందుకు, నిత్యం కరువుతో బాధపడుతున్న ప్రాంతాలను బాగుచేయడానికి ప్లాన్‌లు అమలు జరుపుకోవాలి.

ఆంధ్రలో 4వ University పెడతామని Third Five Year Plan లో చెప్పారు. ఆ మాట యిందులో ఎక్కడైనా mention చేస్తారేమో అను కున్నాము. గుంటూరు యూనివర్శిటీ ఇదివరకు Third Five Year Plan లో వచ్చింది. అది తప్పకుండా రావాలి. ముఖ్యమంత్రిగారు యిదివరకు ఒకసారి చెప్పారు మనకు ఏమి అధికారాలు లేవు" అని. President గా ఉన్నప్పుడు కూడ మళ్లీ ఒకసారి ruiterate చేశారు States కు హక్కులేదు అని. కనుక ముఖ్యమంత్రిగారు బాధ్యత తీసుకొని మనకు రావలసిన హక్కులన్నీ వచ్చేటట్లు ప్రయత్నం చేయాలి.

ఇవ్వాళ State Assembly కి ఉన్న direct elections ఎత్తివేయాలనే అభిప్రాయం అక్కడక్కడ వస్తున్నది. ఇదే కనుక వచ్చేటట్లయితే ఈ మాత్రం democracy, ఈ మాత్రం Parliamentary expression, ఈ మాత్రం asseriton పోయి dictator ship కో దేనికో దారితీస్తుంది. కనుక దానిని అరికట్టి యిప్పు డున్నటువంటి direct election, Parliamentary సాంప్రదాయపు రాజ్యాంగం తోటి మనం ముందుకు నడచి పోదాము. గవర్నరుగారి ఉపన్యాసంలో ఉత్సా హం లేకపోయినా, ప్రజలలో ఉన్న ఉత్సాహంవల్ల మనమీద వారు చూపించిన ఆవేశం, ప్రేమవల్ల మనం ఆవేశం, ఉత్సాహం తెచ్చుకొని ముందుకు నడుద్దాము అని చెపుతూ, గవర్నరుగారి ఉపన్యాసంలో ఏమి లేనందున చింతపడుతూ, మీరు ఈ అవకాశం యిచ్చినందుకు నమస్కారాలు చెపుతూ శెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి (పాలకొల్లు) :—అధ్యక్షా, గవర్నరుగారు చెప్పిన ఉపన్యాసమునకు అభినందిస్తూ రెండు మాటలు చెప్పదలచుకున్నాను. ముఖ్యంగా ఇరిగేషన్ విషయంలో మాట్లాడవలసిన అవసరం ఉన్నది. క్రొత్త క్రొత్త

స్కీములు కావాలని చాలా చెబుతున్నాము. వాటిని గురించి ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. అయితే ఉన్న స్కీములు improvements గురించి మాత్రం ఎవరూ ఆలోచించడంలేదు. మురుగు కాలువలు బాగుచేయాలని చెబుతున్నాము. పంట కాలువలు బాగుచేయాలని చెబుతున్నాము. పెద్ద కాలువలను బాగుచేయాలని చెబుతున్నాము. పెద్ద కాలువలను బాగుచేస్తే చివర శివారులలోవుండే భూములకు నీటి సప్లై బాగా అవుతుంది. పశ్చిమగోదావరి జిల్లాలో నరసాపురం కాలువ వుంది. ఒకప్రక్క హైవేస్ శాఖవారు రోడ్డు ఎత్తుచేసి rivetment చేసారు. రెండవప్రక్క హైవేస్‌కు సంబంధం లేనందువల్ల ఎవరూ దానిని ముట్టుకోలేదు, ఇరిగేషన్ డిపార్టుమెంటు అటుకూడా rivetmen చేస్తే water level పెరిగి శివారులలోవుండే భూములకు నీరు సప్లై అయి పంట బాగా పండడానికి అవకాశం ఉంది. ఇపుడు వుండే పరిస్థితులలో ఆహారాన్ని ఎక్కువ పండించవలసిన బాధ్యత మనపై ఉన్నది. కనుక ఇటువంటి స్కీములను ముందుగా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మురుగు కాలువలవల్ల నష్టం కలుగుతోంది. శివారులలోవుండే భూములు దెబ్బతింటున్నాయి. వరదల వల్ల affect అవుతున్నాయి. Salt exactions వల్ల affect అవుతున్నాయి. ఈ విషయంలో ముందుగా తగిన శ్రద్ధతీసుకుని improvement చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సకాలంలో ఎరువులు సప్లై కావడంలేదు. ఇది చాలా important. పంట బాగా పండించాలంటే సకాలంలో నీరు సప్లై కావాలి; ఎరువులు సప్లై కావాలి. తగిన శ్రద్ధ తీసుకుని ఎరువులు సకాలంలో తెప్పించినట్లయితే పంట బాగా పండించడానికి అవకాశం ఉంటుంది. కృష్ణా గోదావరీ నదీజలాలను గురించి అనేక తర్జన భర్జనలు జరుగుతున్నాయి. ఇది చాలా ముఖ్యమైన విషయం. 1951 వ సంవత్సరంలో ఒక అగ్రిమెంటు జరిగింది. దానిని ఇప్పుడు పొరుగు రాష్ట్రాలు తిరగదోడడం జరుగుతోంది. అందువల్ల మన స్కీములు చాలా దెబ్బతింటాయనే అభిప్రాయం దేశంలో పూర్తిగా ఉంది. మన ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు చాలా మేధావంతులు. వారు ఈ సమస్యను జాగ్రత్తగా take up చేసి మనకు నష్టంరాని రీతిగా ఏవిధంగా solve చేస్తారో చూడవలసిఉంది. తగవు అనేది ఎట్లాగు వచ్చింది. గుల్హాటీ కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వము ఎట్లాగు అప్పాయింట్ చేశారు. అది త్వరగా ముగిసేటట్లు లేదు. దానిని ముఖ్యమంత్రిగారు జాగ్రత్తగా పరిశీలనచేసి మనకు నష్టంలేకుండా చూడాలని కోరుతున్నాను, అంతేకాక గోదావరి నీటిని మద్రాసుకు తరలించాలని ఈమధ్య లేనిపోనిది పేపర్లలో చూస్తున్నాము, అది చాలాఅక్రమము. ఇదివరలో రామపాదసాగర్ ప్రాజెక్టుకు అంతా తయారైనది. దానిని కొన్ని కారణాల వల్ల నిలుపు చేసారు. ఈనాడు ఇచ్చంపల్లి డాము కడితే ఆ benefits క్రొత్త డాముకు వచ్చి నాగపూరునుంచి విశాఖపట్నం వరకు స్టీమ్ నావిగేషన్ కెనాల్ క్రింద చేయవచ్చును. కొన్ని లక్షల ఎకరాల భూమి సాగులోనికి వస్తుంది. మా డెల్టా అంతలోను రెండు పంటలకు నీరు సప్లై చేయడానికి అవకాశం ఉంటుంది. దీనిని జాగ్రత్తగా ఆలోచించవలసి ఉంది. గోదావరి నది మీద ఇదివరకు ఉండే మూడు అడుగుల షట్టర్లను ఆరు అడుగుల షట్టర్లు చేయాలనే స్కీము ఉన్నది. బరాజ్‌కు ఒక స్కీము ఉన్నది. వాటిని త్వరలో

చేయించాలని మనవి చేస్తున్నాను. మా పది లక్షల ఎకరాలలోను నీటి సప్లైలేక చాలా భూమికి ఇబ్బంది కలుగుతోంది. రెండవ పంటకు నీరు సప్లై కావడం లేదు. షట్టర్లు పెంచడం కాని బారాజ్ కాని త్వరగా జరిగినట్లయితే ఎక్కువ ఆహారం ఉత్పత్తి అయి ఆంధ్ర దేశంనుంచి ఇతర రాష్ట్రాలకు సప్లై చేయడానికి అవకాశం ఉంటుంది. దానిని take-up చేసి అయిదు సంవత్సరాలలో చేయిస్తారని మనవి చేస్తున్నాను. పన్నులను హెచ్చు చేయాలని గవర్నరుగారు తమ ప్రసంగంలో సూచించారు. మన ప్రణాళికల అమలుకు పన్నులు వేయడం అవసరమే. అయినప్పటికి ప్రజల ఆర్థిక పరిస్థితిని కూడా గమనించవలసి ఉన్నది. ధరలు పెరుగుతున్నాయి. వాటిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి steps తీసుకోలేదు. దేశంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉన్నది. విద్యార్థులు చదువుకున్నా ఉద్యోగాలు లేకుండా ఉంటున్నారు. ఇటువంటి కష్టపరిస్థితులలో ఒక ప్రక్క ధరలు పెరుగుతూంటే మరొక ప్రక్క పన్నులు పెంచితే దేశంలో anarchy ఏర్పడే అవకాశం ఉన్నది. అదే డిక్టేటర్‌షిప్‌కు కూడా దారి తీయవచ్చును. నిరుద్యోగ సమస్య taxation ధరల స్థిరీకరణ—ఈ మూడింటిని సమన్వయం చేసే విధానం దేశంలో ప్రవేశ పెట్టాలని మంత్రివర్గానికి మనవి చేస్తున్నాను. సేల్సు టాక్సు గురించి కూడా కొంచెము మనవి చేయాలి. Rice Mills మీద పన్నులు వేయడం చాలా అన్యాయమని వర్తకులందరు ప్రభుత్వంవారికి మనవి చేసుకున్నారు. దానిపై రెండు సంవత్సరాలకు మాత్రం పన్ను తొలగించడం జరిగింది. మిగతాది తగ్గించలేదు. రెండు సంవత్సరాలకు తగ్గించి తరువాత తగ్గించకపోవడం న్యాయంకాదని, అందువల్ల దరిమిలా వచ్చిన మిల్సు కట్టుకోవలసి వస్తుందని అందువల్ల మొత్తం తొలగించి న్యాయం కలుగచేయాలని కోరుతున్నాము. సేల్సుటాక్సు విషయంలో వర్తకులతో consult చేసి ఏమైన చేసినట్లయితే ప్రజలలో అలజడి ఉండదని వర్తకులుకూడా ప్రజలలో ఒక భాగమేనని మనవి చేస్తున్నాను. ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ కె. పున్నయ్య (పొందూరు):— అధ్యక్షా, ఎన్నికల అనంతరం ప్రప్రథమంగా యీ సమావేశం జరగడం, ఈ సమావేశములో రాష్ట్రంలో నిర్వహించబడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సభ్యులకు పరిచయం కలుగ జేస్తూ ప్రస్తావన గవర్నరుగారు చేయడం ముదావహం. ప్రభుత్వపు పాలసీ యీ ప్రస్తావనలో లేదని ప్రతిపక్ష సభ్యులు, ముఖ్యంగా శ్రీ లచ్చన్నగారు నిన్ననే తెలియజేశారు. ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడిన వెంటనే clear and efficient administration తన ప్రభుత్వంయొక్క పాలసీ అని శ్రీ సంజీవరెడ్డిగారు ప్రకటన చేయడం శ్రీ లచ్చన్నగారుగాని ప్రతిపక్ష సభ్యులుగాని గుర్తించే ఉంటారు అని నా అభిప్రాయము. ప్రభుత్వ ఆర్థిక విధానం ఏమిటంటే సోషలిస్టు తరహా సమాజాన్ని స్థాపన చేయడం గురించి కృషిచేయడం అనేటటువంటిది. ఎలక్షను మేనిఫెస్టోలో కాంగ్రెసు పార్టీ ప్రకటన చేయడం, అందుకు సంబంధించిన ప్రభుత్వమే యిక్కడికి రావడం అనేది జరిగిన తరువాత ఆ ఆర్థిక విధానమే నిర్వహించబడుతుందనే విషయంకూడా ప్రతిపక్ష సభ్యులు ప్రత్యేకంగా తెలుసుకొనవలసిన అవసరం ఉన్నదని మరొకసారి యిక్కడ తెలియజేస్తున్నాను. అందుచేత ప్రభుత్వపాలసీ యిదివరకే నిర్ణయం అయిపోయినది. మరి

యీా ప్రభుత్వం చేయవలసినది ఏమంటే clean and efficient administration సాధించడం. ఇది సాధారణమైన విషయం కాదు. మహత్తరమైన ఆశయము. ఏ రాష్ట్రం యొక్క ముఖ్యమంత్రి కూడా యీా విధమైన ఆశయాన్ని ప్రకటన చేయలేదనే సంగతి ప్రతిపక్ష సభ్యులు ముఖ్యంగా తెలుసుకోవాలి. ఇంతసుహత్తరమైన ఆశయ సాధనకు ముఖ్యమంత్రిగారు చేయవలసిన కృషిలో ప్రతిపక్ష సభ్యులుకూడా ప్రభుత్వపక్ష సభ్యులతో సహా ముఖ్య మంత్రిగారితో సహకరించాలని యీా సంధర్భంలో ప్రతిపక్ష సభ్యులను ప్రార్థిస్తున్నాను. Fair elections జరగడం లేదని శ్రీలచ్చన్నగారు ప్రస్తావన చేశారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాను దృష్టిలో పెట్టుకొని చెప్పారని చెప్పినారు. వారు ఉదహరణకు ఒక చోట ఇచ్ఛాపురంలో ఎవరో జండా తీసివేశారు కాబట్టి fair and smooth elections జరగడంలేదని ప్రస్తావన చేశారు. ఒకచిన్న సంఘటన తెలియజేస్తూ, అదికూడా ఎంతవరకు నిజమనేది వారుగమనించాలి, వారి నియోజకవర్గంలోనే కాంగ్రెసు పార్టీకి సంబంధించిన జండాలను స్వతంత్ర పార్టీ కార్యకర్తలు కాల్చివేశారనే సంగతి ప్రభుత్వానికి తెలుసును. వారికి తెలుసును, దానిపై enquiries జరుగుతున్నాయి. అందుచేత smooth elections జరగడం లేదని వారుచెప్పడం వారి అభిప్రాయంతో వారి జిల్లాకు పార్టీకి సంబంధించిన సభ్యులే ఏకీభవిస్తున్నారని అనుకోను. శ్రీ గున్నయ్యగారి నియోజకవర్గంలో స్వతంత్ర పార్టీ నాయకులు పోలీసు మద్దతును సంపూర్ణంగా వినియోగించు కున్నారు. స్వతంత్ర పార్టీకి సంబంధించన జీపులోనే డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరును తీసుకొని వెళ్ళడం, వారు అభ్యంతరం తెలిపినప్పటికీ లెక్కచేయకుండా వారందరినీ తీసుకొనివెళ్ళి యిష్టంవచ్చిన ప్రకారం ప్రారంభం చేయడం జరిగింది. చివరకు ఎన్నికలలో హతాశులైనారు. ఆఫీసర్లను వినియోగించుకొన్నంత మాత్రాన నెగ్గగలరా ? నెగ్గలేరు. అటువంటివి చాలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో బాకినవలస గ్రామంలో కాంగ్రెసు హదులపై దౌర్జన్యం చేయడం దానిపైన అక్కడ ఉన్న శాసన సభ అభ్యర్థి శ్రీ తవిటయ్యగారు రిపోర్టుచేస్తే దానిపైన అతీగతీ లేకుండా విచారణ జరిపించని పరిస్థితులున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో దౌర్జన్యం ప్రతిపక్షీయులు జరిపించారు గాని కాంగ్రెసు పక్షంవారు జరిపించలేదనేసంగతి తమకు తెలుసును. ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడానికి కాంగ్రెసు వారు కృషిచేశారు. అక్కడ కుల తత్వాలను కూడా రెచ్చగొట్టిన ప్రతిష్ట స్వతంత్ర పార్టీ వారికి లభించింది. వాతావరణం కలుషితం అయిపోయింది. ఈ రోజు కూడా కులతత్వం రెచ్చిపోయింది. అందుకు శ్రీ లచ్చన్న గారు కారణభూతులు. వారు మరల ఇంకా విపరీత పరిస్థితులు తీసుకురావడానికి ప్రయత్నం చేయడం చాలా శోచనీయమైన పరిస్థితి. ఎలక్షన్‌లో అనేకమైన అభిప్రాయాలను తెలియజేసుకోవడం జరిగింది. రెచ్చిపోయిన వాతావరణాన్ని యిప్పటికైనా శాంతపరచడానికి ప్రతిపక్ష సభ్యులు పూనుకోవాలి. అందుచేత శాంతియుతమైన వాతావరణమును నెలకొల్పడానికి ముఖ్యంగా శ్రీ లచ్చన్నగారు కృషిచేయాలని నేను ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. వారిపార్టీ సభ్యులు కూడా యీా కార్యక్రమం సందర్భంలో

ప్రత్యేకమైన శ్రద్ధతీసుకొని శాంతి యుతమైన వాతావరణమును జిల్లాలలో నెలకొల్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మూడవ పంచవర్ష ప్రణాళికలో 305 కోట్ల రూపాయల ఖర్చుతో అయిదు సంవత్సరాలలో ప్రతి నియోజక వర్గంలో అభివృద్ధి సాధించడానికి ప్రయత్నం చేసే అవకాశం ప్రభుత్వం కల్పించినందులకు ఎంతో సంతోషం. అందుచేత ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో పాల్గొని targets సాధించడానికి అందరు సభ్యులు కృషి చేస్తారని ఈ సందర్భంలో నేను నమ్ముతున్నాను. ఏ కార్యక్రమం జరగడం లేదని ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయం అక్కడక్కడ ఉంది. అయితే సమితి అధ్యక్షులుగా స్వతంత్ర పార్టీ సభ్యులు ఉన్నారు. వారు కూడా కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషకరమైన విషయం. శ్రీ లచ్చన్నగారు మైనరు ఇరిగేషన్ పనులను జిల్లాపరిషత్తులకు గాని సమితులకుగాని అప్పగించ కూడదని తీవ్రమైన విమర్శచేశారు. ఆ విమర్శతో వారిపార్టీకి సంబంధించిన సమితి అధ్యక్షులు జిల్లా పరిషత్తు సభ్యులుగా ఉన్నవారు అంగీకరిస్తారనుకోను. సమితులకు డబ్బు ఎక్కువ కావాలని వారంతా కోరుతూ ఉండడం అందరికీ తెలిసినదే, అందుచేత శ్రీ లచ్చన్నగారు కూడా సమితులకు ఎక్కువ డబ్బు నివ్వాలని కోరాలి. ఆ విధముగా కోరక పోవడం విచారకరం. రెవిన్యూ కలెక్షను ఏజెంట్లు అయిన డిపార్టుమెంటే మైనరు ఇరిగేషనువర్కు చేయించాలన్నారు. కలెక్షను పని పరిషత్తులు సమితులు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఎంతటి బ్రహ్మాండమైన బాధ్యత అప్పగించి నప్పటికీ చేయడానికి సమితులు పరిషత్తులు సిద్ధంగా ఉన్నాయని ప్రభుత్వానికి హామీ యిస్తున్నాను. కలెక్షను బాధ్యతలేని ఎంబెజెల్మెంటు లేకుండా సక్రమంగా వసూలుచేసి ప్రతి నయాపైసా ప్రభుత్వపు ట్రెజరీలో కట్టించడానికి బాధ్యత స్వీకరిస్తాయని మనవి చేస్తున్నాను. ఆ కార్యక్రమం వీలయినంత తొందరలో పరిశీలన చేయాలి. ప్లాను ఖర్చులలో దుబారా జరుగుతుందనే విమర్శలు వింటున్నాం. వాటిని దృష్టిలో పెట్టుకుని Evaluation Committee ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం సమంజసమైనది. ఎవరో నాన్ అఫీషియల్సునువేసి నిర్మించడమా లేక ప్రభుత్వంలో ఉన్న అధికారులనువేసి Evaluation Committee ని నిర్మించడమా అనే విషయం ప్రస్తావన చేయబడినది. కాని ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఆలోచన చేసి ప్రభుత్వ అధికారులతో ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమాలు సరిగా నిర్వహించబడుతున్నవా లేవా అని ఆలోచించవలసిన అవసరముంది. ఆ కమిటీవారి రిపోర్టు శాసన సభకు కూడా సమర్పించాలి. దానిపైన చర్చ జరపవలసిన అవసరం ఉంది. ఆ విధమైన రిపోర్టు శాసనసభకు సమర్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్ జిల్లా పరిషత్తులకు సమితులకు అప్పగించడం, ఆ కార్యక్రమాలు సంతృప్తికరంగా నిర్వహించబడుతున్నాయని ప్రభుత్వాధికారుల మన్ననలను పొందడం జరిగింది. ఎలిమెంటరీ స్కూళ్లను మిడిల్‌స్కూల్సుగా మార్చుటకు అవసరమైన బిల్డింగ్సు కట్టాలి. ఆ విధముగా ఏ ప్రదేశాలలో పాఠశాలలకు భవనాలు కావాలో వ్రాసి రిపోర్టు తెప్పించుకుని జిల్లా పరిషత్తులకు సహాయం చేయడం చాలా అవసరం. ఇది ముఖ్యమైన కార్యక్రమం. విద్య విషయాలు

స్కూలు భవనాల నిర్మాణం విషయంలో ప్రభుత్వం గట్టిశ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

శ్రీ లచ్చన్నగారు fisheries గురించి చెప్పారు. వారి దుస్థితి ప్రభుత్వానికి ప్రజలకు తెలుసు. Scheduled tribes వారివలె వీరుకూడ చాల నికృష్ట జీవితమును గడుపుతున్నారు. Tribal Samithis ఏ విధముగా ఏర్పాటు చేస్తున్నారో అటువంటి ప్రత్యేకమైన సమితులకు వీరికికూడ ఏర్పాటుచేస్తే బాగుంటుంది. వారి సాంఘిక పరిస్థితి చాల నికృష్టముగా వుంది. రాకపోకలు లేవు. పారిశ్రామికాభ్యుదయం విషయములో Industrial Development Corporation అని State Financial Corporation అని ఏర్పాటు చేశారు. వాటికి సంబంధించిన Administrative reports ఈ సభవారికి త్వరలో అందచేస్తే ఆ విషయాలన్ని సమగ్రముగా తెలుసుకొని అవసరమైన సూచనలు చేయడానికి వీలవుతుంది. ఇక electricity విషయములో ప్రభుత్వము శ్రద్ధ తీసుకోవాలి. భారత దేశ మొత్తముగా 35 యూనిట్ల తలసరి వాడకం వుండే ఆంధ్ర దేశములో 15 యూనిట్లు మాత్రమే వాడకం వుండడము అంతపురోభివృద్ధికి సూచన కాదు. Elelctricity resources పూర్తిగా వినియోగించుకొనుటకు ప్రభుత్వము ప్రయత్నము చేయాలి. నదీజలాల విషయమై ముఖ్యమంత్రిగారు తీసుకొన్న ప్రత్యేకశ్రద్ధ వారి పాలసీకూడ చాల సమంజసమైనదని నా భావము. అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులుగా ఇండియా మొత్తముమీద వారికి పలుకుబడి వుంది. వారికివున్న good will ను good offices ను వినియోగించుకొని గట్టి ప్రయత్నము చేస్తామని వారు చెప్పినప్పుడు మనందరం వారికి సహకారమిచ్చి తోడ్పడం మంచిది.

* *శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల)* :— అధ్యక్షా, గవర్నరుగారి ఎడ్రెస్‌పై చర్చ చేస్తున్నాము. గవర్నరుగారి ఎడ్రస్ ఒక feudal institution యొక్క శేషం లాగ కనిపిస్తున్నది. ఇంగ్లాండులోకూడ Throne address ఎందుకో అనే భావము పుట్టినది. అయితే విక్టోరియా కాలంనాటివారు కొంత మంది మన కాన్‌స్టిట్యూషన్ వ్రాయడములో తప్పకుండా అది కాపీచేశారు. ఇప్పుడు మనము దానిని చర్చిస్తున్నాము. ఈ కాలము అంతా బడ్జెటు చర్చ పెట్టినట్లయితే సమగ్రముగా చర్చ చేసుకొనేందుకు వీలు అవుతుంది. ఇవాళ మాట్లాడిన మాటలు బడ్జెటు సమయములో మరల మాట్లాడవలసి వస్తుంది. కాబట్టి ఇది నిష్ఫలమైనదని ప్రత్యేకముగా చెప్పనక్కర లేదు. అయినప్పటికి, ఈమాట చెప్పానుకదా అని గవర్నరుగారిపైన ఏవిధమైన గౌరవం తక్కువ అని ఎవ్వరూ అనుకోకూడదు. నాకు వారిపైన సంపూర్ణమైన గౌరవము వున్నది. ఈ పద్ధతి చాలా అనవసర కాలహరణముగా కనుపిస్తోంది. అందుచేత సమయము వచ్చినప్పుడు కాన్‌స్టిట్యూషన్‌ను మార్చడానికి కూడ మనము యత్నము చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

జనరల్ ఎన్నికలు బాగా జరిగినాయని మొదటి పేరాలో వుంది. మామూలుగా ఎడ్రసు విషయమై చర్చ చేసినపుడు రెండు విషయాలు చర్చ చేస్తాము. ఇందులో చూపించిన పాలసీ ఒకటి రెండవది గవర్నర్‌గారు ఇచ్చిన

address పంపించే కృతజ్ఞతా తీర్మానమునకు సవరణలు ఇచ్చినట్లయితే సవరణల విషయము. ఆ సవరణలు ఇంకా మనందరి ముందుకు రాలేదు. అందుచేత ఇందులో ఏమైన పాలసీ నేను చూస్తువుందా లేదా అని చూడాలి. పాలసీ వుందని గట్టిగా ఒకరు చెప్పారు పాలసీ ఏమివున్నది అని నేను చూస్తున్నాను. కొన్ని శీర్షికలతో కొన్ని పేరాగ్రాఫ్ లువున్నవి. మొదటి పేరాలో administrative reforms వుంది. పాత గవర్నమెంటులో ఏమిజరిగినదో అదే చెపుతున్నది. Urdu as regional language అని తరువాత శీర్షిక వుంది. Steps have also been taken to implement అని పాత గవర్నమెంటు చెప్పినదే ఇందులో వుంది. 3rd plan విషయమై ఒక పేరాగ్రాఫ్ వుంది. అందులో 305 కోట్లు రూపాయలు ఇదివరకే కేటాయింపు చేశారు. 48 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారని పాతవిషయమే ఇందులో వుంది. కొత్త పాలసీ ఏమీలేదు. State Evaluation Committee అనేది కూడ కొత్త పాలసీ కాదు పాతవిషయమే. పంచాయతీ రాజ్యములో కొత్త పాలసీ ఏమీ కనుపించలేదు. పంచాయతీలు అన్నీ ruling party కి (పరిపాలక పక్షమునకు) political గా ఏవిధముగా సహాయకారులుగా పనిచేస్తున్నవీ మనము చర్చించుకోవచ్చు. దీనిలో కొత్త పాలసీ ఏమీలేదు. Education విషయములో యూనివర్సిటీ ఎడ్యుకేషన్ విషయమై గాని, elementary education లో స్కూలు టీచర్ల విషయమై ఒక నూతన విధానము తేవడానికి గాని, చదువుకొన్నవారి నిరుద్యోగసమస్య పరిష్కారము చేయడము విషయమై గాని ఇందులో పాలసీ ఏమీ వ్రాయలేదు. Irrigation and power విషయమై మాత్రము ఒక కొత్త పాలసీ కనిపించినది. కృష్ణా, గోదావరి నీటి తగాదా విషయమై ఇదివరకు తీసుకొన్న stand కన్న ఇప్పుడు కొంత తగ్గుదల వచ్చింది. ఇందులో ఇదే కొత్త పాలసీ. దాని వివరాలలోకి కొంచెము సేపు అయిన తరువాత వెడతాను.

తరువాత పేరా large and medium scale industries గురించి ఇందులో కూడా కొత్త పాలసీ వుంది. Socialistic pattern అని గట్టిగా ఆసేతు హిమాచల పర్యంతము కాంగ్రెసువారు చెపుతూ వుంటారు. "My Government have adopted a liberal and flexible approach to the private sector to ensure that this industrialisation is rapid" అని గవర్నరుగారి address లో వుంది. Socialistic pattern యొక్క అమలు ఈమోస్తరుగా వుంది. దిగుదల తప్ప సోషలిజ మిందులో ఎక్కడున్నది. 25, 30 లక్షల out turn కన్న హెచ్చువున్న industries అన్నింటిని public sector లోకి తీసుకొని ఆరోజున ఇది socialistic pattern అని చెపితే నమ్మడానికి వీలవుతుంది. దేశములో వున్న పెద్ద ఇండస్ట్రీస్ అన్ని ఏ కొద్దిమంది చేతులలోనో వున్నాయి. హైదరాబాదులో వున్న ఇండస్ట్రీస్ అన్నీ పెద్ద industrialists చేతుల్లోకి వెళ్ళడానికి తగిన ఏర్పాట్లు చేస్తూ "మేము socialistic pattern కు చేస్తున్నాము. ఇది మా పాలసీ" అని చెప్పడము చాల హాస్యాస్పదమని ప్రత్యేకముగా నేను చెప్పనక్కరలేదు.

Medical and Health services విషయమై ఏమైన కొత్త పాలసీ వున్నదా? డాక్టర్లులేని ఆసుపత్రులు, మందులులేని ఆసుపత్రులు తగ్గించడం ఒక పాలసీ విషయము కాదు.

Labour విషయమై కొత్త పాలసీ వుందా? I. N. T. U. C. కాంగ్రెసుకు సంబంధించిన ఆర్గనైజేషను. వారేవచ్చి dock yard labour యొక్క సమ్మె ఒకటి ఏర్పాటు చేస్తున్నట్లుగా నిన్న ఈవాళ వచ్చిన పత్రికల్లో కనుపిస్తోంది. బహుశా ఇది కొత్త విధమైన పాలసీ ఏమో!

Seasonal conditions విషయము నిన్న ప్రతిపక్షమువారు చెప్పినవి ముఖ్యమంత్రిగారు వినేవుంటారు. అందులో కొత్తపాలసీ ఏమీలేదు.

Loans విషయమై చెప్పారు. నేను నాపర్యటనలో అక్కడక్కడకు వెళ్ళినపుడు కొంతమంది రెవెన్యూ ఆఫీసర్లతో మాట్లాడడము తటస్థించినది. "Land revenue collection కు, loans collection కు politicians" అడ్డువస్తున్నారని వారు చెప్పారు. అటువంటి ఫిర్యాదులకు ఇకపైన చోటు లేకుండా చేస్తారని ఆశిస్తున్నాను.

Legislative programme లో కొత్తపాలసీ మాత్రం కనిపించినది. "మేము ఏమీ చేయదలచుకోలేదు. రెండు పనులు చేస్తామ"ని అన్నారు. ఏహద్దు లేకుండా "reconstitution of a council for a suitable period" వాయిదా వేయడానికి శాసనము చేస్తామని అన్నారు. ఇది కొత్తది. ఏమునిసిపల్ కౌన్సిల్సులో వారి మనుష్యులు తక్కువ రావడానికి వీలుంటుందో అటువంటి చోట "suitable period" అనేది వుంటుందా? ఎవరికి suitable? suitable గవర్నమెంటుకా, ప్రతిపక్షానికా కాంగ్రెసు గవర్నమెంటులోని ఒక గ్రూపుకా అని ప్రశ్నిస్తున్నాను. Administrative గా suitable అవుతుందాలేదా అనేది ఏమీ చూడకుండా ఒక arbitrary శాసనము తీసుకొని వస్తామని చెప్పారు.

Finances కనిపెట్టడానికి సభ్యులు సహకరించాలని చివరిభాగములో వ్రాసివుంది. దానిని కొంచెం విపులముగా ఫైనాన్సు మినిష్టరుగారు నిన్న చెప్పారు. "For various reasons it has not been possible to introduce any new taxes in 1961-62" అని చెప్పారు.

1961-62 సం॥లో కొత్త టాక్సులు వేయటానికి వీలయింది కాదు, అనేక కారణాలవల్ల అని అన్నారు. ఏకారణమో తెలియదు. అప్పటికి రానున్న ఎన్నికలు ఒక కారణం కాదని నేను నమ్మవచ్చునా? నిజమైన కారణాలు ఆర్థికంగా వున్నట్లయితే తరువాత వారు తప్పకుండా చెబుతారని ఆశిస్తున్నాను.

"We have thus lost one year. It is. therefore, imperative that a bold taxation policy is evolved now to enable us to raise Rs. 45 crores during the next four years".

అసలు ప్లాను పిరియడ్‌లో అయిదు సంవత్సరాలకు 1,756 కోట్ల రూపాయలు టాక్స్ హెచ్చుఅవుతుంటే ప్రతి గంటకు నాలుగు లక్షల రూపాయలు టాక్స్ దేశంలో హెచ్చుఅవుతున్నది. తప్పకుండా 45 కోట్లు వేయవలసిందే, ఇచ్చుకొంటారా లేదా అనేది అక్కరలేదు. ప్లాన్ పిరియడ్‌లో మొదలుపెట్టిన దానికంటె, 4.6 కోట్లు ఎక్కువ అయినది. ప్రజలు ఇచ్చుకోగలరా అన్నదిలేదు. ఇండైరెక్టు టాక్సెస్ ఎక్కువ అవుతున్నాయి, కమర్షియల్ టాక్సెస్ ఎక్కువ అవుతున్నాయి. క్రాపువారి టాక్సులు ఎక్కువ అవుతున్నాయి, మేము

ఎన్నికలలో మెజారిటీతో వచ్చాము కాబట్టి బోల్డుగా టాక్సేషన్ పాలసిని అవలంబిస్తున్నాము, దానికి శాసన సభ్యులందరు సహాయం చేయవలసిందని వారు చెబుతున్నారు. ఆ వివరాలు ఆ బిల్లులు వచ్చినప్పుడు టాక్సేషన్ ప్రపోజల్ వచ్చినప్పుడు మాట్లాడటానికి వీలవుతుంది. గవర్నరుగారి ఉపన్యాసంలో పాలసీ మేటర్ వుందేమోనని చూశాను. సాధారణంగా గవర్నరుగారి ఉపన్యాసములో కొత్త గవర్నమెంటు యొక్క పాలసి వుంటుంది. కాని ఆ పాలసి దీనిలో కన్పించటంలేదు అని చెప్పటం కోసం, పాతవే తప్ప కొత్తవేం లేవని చెప్పటానికే నేను ఇది చెప్పుతున్నాను. విమర్శకోసం చెప్పటం లేదు. వుందని ఒక మిత్రుడు గట్టిగా చెబితే నేను మనవిచేశాను. మామూలుగా గవర్నమెంటు ఏర్పాటు అయిన పిదప ఒక నెల రోజులు టైమ్ వుంటే కొంత సమయం వుంటుంది. కాని ఈ శాసనసభ వెంటనే రావటం వల్ల సమయం ఎక్కువ వుండకపోయి వుండవచ్చు. కొత్తపాలసీ ఫారమ్ చేయటానికి వీలు లేకపోయివుండవచ్చు. అది అర్థమయ్యే విషయము. కాని అలా మాట్లాడకుండా కొత్త పాలసీ వుందని చెబితే ఎలా? దీనిలో కొత్తపాలసీ ఏమీ లేదు. అంతా పాతపాలసీయే పాత వరవడిలో కొన్ని చోట్ల జిగుదలగా మాత్రం వుంది.

ఇక, ఎన్నికల గురించి చెప్పారు. నేను వివరాలలోనికి వెళ్ళకుండా కొన్ని విషయాలు మనవిచేస్తాను. నిన్న సుందరయ్యగారు, పోలీసువారు జోక్యం చేసికొని, కాంగ్రెసుతో ఏకీభవించి చేసిన విషయాల గురించి చెప్పారు. ఇవాళ పున్నయ్యగారు అక్కడ పోలీసువారు మరొక పార్టీతో ఏకీభవించినారని చెప్పారు. వారితో కానివ్వండి, వీరితో కానివ్వండి, ఎవరితో ఏకీభవించినా చర్చించవలసినదే. సుందరయ్యగారు చెప్పిన ఇన్‌స్టెన్సెస్ చాలా వున్నాయి. కాబట్టి ప్రత్యేకంగా డిపార్టుమెంటుద్వారా ఎంక్వయిరీ చేస్తామని చెప్పక జ్యుడిషియల్ ఎంక్వయిరీ కమిటీ వేసి ఎంక్వయిరీ చేయించాలి. ఈ విధంగా ఈ ఎన్నికలలో జరిగినప్పుడు వచ్చే ఎన్నికలలో కూడా ఎందుకు జరగకూడదు? కనుక మనకు కొత్త వరవడి కావాలన్నట్లయితే, కొత్త కోడ్ ఆఫ్ కాండక్ట్ ఏర్పాటు చేసుకోవాలంటే ఒక కమిటీ వేసి చర్చచేసి వారిసలహా ప్రకారం కొన్ని ఏర్పాట్లు చేసుకొంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఎన్నికలు చాల స్మూత్‌గా జరిగాయని చెప్పవచ్చు. కొన్ని చోట్ల కొన్ని అన్యాయాలు జరిగినట్లుగా అందరకూ తెలియక పోవచ్చు. నాకు ప్రజాపార్టీ అనేది ఉండేది. కొంతమంది మెంబర్స్ వుండే వారం. కాని ఈ రికగ్నిషన్ ఎన్నికలు ప్రారంభం అవుతున్న సమయంలో అప్పుడు వున్న రికగ్నిషన్ సరిగా ఉన్నప్పటికీ, పాత పర్సంటేజ్ ఆఫ్ ఓట్స్ సరిగా వున్నప్పటికి కూడా కొత్త ఎన్నికలు వచ్చేవరకు డిస్టర్బ్ చేయకూడదనే మామూలుగా సబబుగా వున్న దానిని ఎలక్షన్ కమీషన్‌వారు ప్రజాపార్టీని రద్దు చేశాము అని అన్నారు. ఈ సభలో జనసంఘం సభ్యులు లేరు. అయినా వారికి రికగ్నిషన్ ఇచ్చారు. రేస్‌లో పరిగెత్తుతున్నప్పుడు కాళ్లు అడ్డుపెట్టి పడగొట్టినట్లు చేశారు. అయితే ఈ గవర్నమెంటును అనవలసిన పనిలేదు. కాని ఎన్నికల విషయం వచ్చింది కాబట్టి చాలా స్మూత్‌గా జరిగిందంటే అటువంటి పనులు కొన్ని జరిగాయని చెబుతున్నాను. డెమొక్రసిలో నిష్పక్షపాతంగా వుంటారని వారిమీద జ్యుడిషియల్

అప్పీలు కూడా లేనటువంటి, ఎలక్షన్ కమీషన్‌వారు తల్లక్రిందులైన ఆర్‌బిట్రరరీ డెసిషన్ తీసుకొన్నారు. కనుక అది తమ దృష్టికి తేవటం నా విధి అని చెబుతున్నాను.

ఇక లంచాలు ఇవ్వటం, త్రాగుడు ఇవ్వటం, బాహాటంగా విరివిగా జరిగాయి. ఎనుములు పంపిన కాన్‌స్టిట్యుయన్సీలు వున్నాయి. వోట్లకోసం బొట్టేళ్లను పంపిన కాన్‌స్టిట్యుయన్సీలు వున్నాయి. ఈ మోస్తరుగా చాలా వున్నాయి. మన దేశంలో క్యారెక్టర్ పెరిగితేనేకాని ఇవన్నీ పోయే టట్లుగా కనుపించడం లేదు. అయితే గ్రామస్థులను నిందించి లాభంలేదు. ప్రజలను ఆశలతో వున్న వారిని అని లాభంలేదు. పెద్ద ప్రతినిధుల మనుకొని చెప్పుకొని వచ్చే అభ్యర్థులే ఇటువంటి పనులుచేసి ఓట్లు సంపాదించి నట్లయితే, వారిని అనవలసింది. ఇక ముందు అయినా మన దూరదృష్టి, క్యారెక్టర్ ఇంప్రూవ్ అవుతాయని నేను ఆశిస్తున్నాను.

ఎన్నికల్లో అఫిషియల్ ఇంటిమిడేషన్ అనేది చాలా జరిగింది. వావిలాల గోపాలకృష్ణయ్య గారు రూలింగ్ పార్టీ వారు అఫిషియల్ ప్రెషర్ ఏ విధంగా తీసుకు వచ్చారో, చదివితే అంతావిన్నారు. నా కాన్‌స్టిట్యుయన్సికి మంత్రులు వచ్చి ఇతర పార్టీలకు ఓటు ఇచ్చినట్లయితే మీ గొంతుక మీరే కోసుకున్నట్లే, ఇతర పార్టీలకు ఓటు యిస్తే మీకు నీళ్లురావు, పంటలు రావు, ఏ పనులు కూడా జరగవు అని చెప్పిన ఇన్‌స్టెన్‌సెస్ వున్నాయి. అభ్యర్థులు చెప్పటం అంటే ఏదో ఎడ్వర్‌టైజ్‌మెంట్ క్రింద, బూస్టింగ్ క్రింద భావించవచ్చు. కాని మంత్రులు వచ్చి తాము మంత్రి పదవులలో వుండి, సిబ్బంది వారి వెంట వున్నప్పుడు పనులు కావని చెప్పిన సంఘటనలు ఎన్నో వున్నాయి. ఆలాగు చెప్పటం ఎంత తప్పో గమనించండి. కమిటి వేస్తే అవన్నీ రుజువు చేస్తాము. గ్రామ గ్రామానికి వెళ్లి ఫలానా వారికి ఓటు ఇస్తే పనులు కావు, కాంగ్రెస్ పార్టీ వారికి ఇవ్వండి అని చెప్పిన ఉదాహరణలు ఎన్నో వున్నాయి. అధికార దుర్వినియోగం జరిగిందని చెప్పక తప్పదు. అధికార దుర్వినియోగం అనేది కోడ్ ఆఫ్ కాండక్ట్ క్రిందకు వస్తుంది కాని అది శిక్షించే నేరం కాదు. రూలింగ్ పార్టీ వారి హృదయాలకు మాత్రం మేము అప్పీలు చేయగలము. ఇక ఎప్పుడూ కూడ జిల్లా పరిషత్ ఎన్నికలు వచ్చినప్పుడు పంచాయతి సమితి ఎన్నికలు వచ్చినప్పుడు అధికార దుర్వినియోగం చేయకుండా ఏదో పూర్వజన్మ సుకృతం వల్ల పెద్ద మెజారిటీతో వచ్చారు కనుక దానిని సద్వినియోగం చేయవలిసిందని వినయ పూర్వకంగా మనవి చేస్తున్నాను.

అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అని అన్నారు. ఈ ఎడ్రెస్ చదివితే దేశంలో ఎక్కడా కూడా కరప్షన్ అనేదే లేనట్లుగా కనిపిస్తోంది. ఎంత చక్కగావుంది ఇది చదివితే! కాని ఎక్కడకు వెళ్లినా దక్షిణ ఇస్తే కాని ఒక్క కాగితం కూడా కదలని సంగతి తెలియని వారెవరైనా వున్నారా? దీనికి తీవ్రమైన ఏర్పాటు ఏదైనా చేయాలని కోరుతున్నాను. ఎక్కడో అనాధులైన వారిని, పొలిటికల్‌గా సహాయంలేని వారిని నలుగురు కానిస్టేబుల్స్‌ను, ఇద్దరు గుమాస్తాలను తీసేస్తామని ప్రతిరోజూ యాంటి కరప్షన్ రిజల్ట్స్‌ను పబ్లిష్ చేయటంవల్ల కాదిది, పొలిటికల్

ఇన్‌ఫ్లుయన్స్‌తో కూడుకొన్న కరప్షన్ అనేది చాలావుంది కాబట్టి దీనికి తీవ్రమైన కృషి చేయవలసిందని నేను మనవి చేస్తున్నాను. ఇది నేను ఒకపార్టీ మెంబర్‌గా చెప్పటంలేదు. ప్రతి పక్షంగా చెప్పటం లేదు. ఈ దేశంలో ఒక దేశీయుడిగా మనవి చేస్తున్నాను. పౌరులలో పౌరుడిగా మనవి చేస్తున్నాను. మన దేశం బాగు పడాలంటే ఎడ్మినిస్ట్రేటివ్ హెల్ప్‌తోవున్న కరప్షన్, పొలిటికల్‌గా వున్న కరప్షన్ తీసివేయడానికి మనం ప్రయత్నం చేయకపోతే మన శాసనాలు, మెజారిటీతో వున్న మన రాజ్యాలు ఓమ్మెత్తి పోతాయని మనవి చేస్తున్నాను. ఆ సంగతులన్నీ ముఖ్యమంత్రిగారికి తెలుసు; కాని ఇంతవరకు మాత్రం చేయలేదు. దీనికి ప్రతి పక్షంలోని అందరం ఏ విధమైన సహాయం చేయమన్నా చేస్తాము. ముఖ్యంగా డబ్బు ఇచ్చిన కరప్షన్ కన్నా, డబ్బు ఇచ్చి ఉద్యోగాలు సంపాదించిన కరప్షన్ కన్నా కూడా పొలిటికల్ కరప్షన్ దేశాన్ని, లోపల వున్న రక్తాన్ని ఎముకల వరకు నాశనం చేస్తుందన్న విషయం యావన్మంది గ్రహించవలసింది. పొలిటికల్ కరప్షన్‌కు మనం లోనయినట్లయితే దానిని ప్రోత్సహించి నట్లయితే, "అయ్యో, పాలిటిక్స్‌లో ఈ విధంగా జరగక తీరదు" అనే నిరాశా భావంతో కాని, తప్పు భావంతోకాని వుంటే వచ్చే భావి పౌరులకు ఏవిధమైన ఉపకారం చేసినవారం కాము. మన విషయంలో మన తరువాత తరంలో వచ్చేవారు కృతజ్ఞతో తలచుకోరని, కరప్షన్ విషయంలో గవర్నమెంటుకు సంబంధం వున్నంతవరకు ఎన్ని యత్నాలు చేయాలో అన్ని యత్నాలు చేయాలి. దానికి ఇక్కడేకాదు, దేశంలో ఎంతయినా సహకారం వస్తుందని నేను హామీ ఇస్తున్నాను.

తరువాత తెలుగువిషయము చెప్పారు. తాలూకా levelలో కూడా తెలుగు చేసామని అన్నారు. కాని పంచాయతీలకు గ్రామాలకు కూడా తాకీదులు ఇంగ్లీషులోనే వెళ్లుతున్నాయి. కనుక, గ్రామాలకు పంచాయితీలకు పంపించే తాకీదులు తెలుగులో పంపించండని మనవిచేస్తున్నాను. తెలుగులో పంపించినట్లయితే, అక్కడ తెలుగు చదువుకొన్నవాళ్లు ఉంటారు, వాటిని చదివించి తెలుసుకొంటారు. ఇంగ్లీషులో పంపినట్లయితే, వారు చదువుకోలేరు. కాబట్టి, పంచాయితీలకు గ్రామాలకు పోయే వ్యవహారమంతా తెలుగులోనే జరిగేటట్లుగా వెంటనే చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. తరువాత ఉర్దూను Regional language గా చేశామన్నారు. Region అంటే ఏమిటి? రాష్ట్రమంతా region అనేనా, లేకపోతే ఉర్దూ బాగా ప్రాబల్యము ఉన్నచోటనా; ఈ విషయం clear చేసినట్లయితే బాగుంటుంది. ఉద్యోగస్తులకు పౌరులకు ఉన్నటువంటి వ్యవహారాలు కొంతవరకు అంతా సాఫీగా జరుగుతుంది. తరువాత, Third Five Year Plan ఉన్నది. ఈ Five Year Plans అనేవి నిజంగా Plans గానే ఉన్నాయి! బడ్జెటులో తీసుకువచ్చి Plan అంటున్నారు, ఎందుకంటున్నారంటే, అయిదేళ్లవరకు కూడా వాళ్లను అడగకుండా దానికి Five Year Plan అని అంటున్నారు. అయిదేళ్లవరకు ఇంతడబ్బుఅని వేసి, అంతవరకు ఎవరేమి అడగకూడదని ఈ విధంగా చేస్తున్నారు. పల్లెటూళ్లలో ఒకచోట rural dispensary ముందు ఉండిన దానిని తీసివేస్తే, దానిని మరల ఏర్పాటుచేయవలసిందిగా ఏడు ఏళ్ళుగా ప్రభుత్వాన్ని అడుగుతూఉంటే, దాని విషయమేమి పట్టించుకోవడంలేదు.

దానికి అయ్యే ఖర్చు పెట్టుబడి రూపాయలే. అది మలేరియా రీజియన్ అక్కడికి పోవడానికి సరియైన దోవలేదు. రెండెడ్ల బండికూడ పూర్తిగా వెళ్ళదు, వర్షా కాలంవస్తే, జీపులు కొంతవరకే వెళ్ళుతాయి. మిగిలిన దూరము కాలినడకనే వెళ్ళవలసియుంటుంది. అక్కడ ఇదివరకే ఉన్నటువంటి ఒక rural dispensary తీసివేశారు. దానిని పునరుద్ధరణ చేయవలసిందిగా కోరడం జరుగుతున్నది. కాని అది Plan లో లేదన్నారు. రెండవ Planలో లేదు, మూడవ Planలో లేదు, కనుక వాళ్ళకు హాస్పిటల్ లేదు, మందులులేవు. కనుక ఈ Plan అనేటటువంటి దంతా కూడా తమయొక్క సౌకర్యంకోసం, అక్కడలేనివి వద్దనడానికి, కావలసినవి తప్పకుండా వచ్చేదానికి తప్ప, మరేమికాదు. ఈ Plan అనేది ఈ Budget మాత్రమే తప్ప మరేమి కాదు. మనకు స్వతంత్రము వచ్చిన తరువాత ప్రజలు దేని కొరకై బాధపడుతున్నారో, ఏదైతే ప్రజలకు ముఖ్యావసరమైనా దానిని సాధించడానికి, ప్రజల కష్టాల నివారణ కోసను Plan ఉంటుందేగాని ఇదేమి Plan? బడ్జెటులో ఎన్ని డిపార్టుమెంట్సు ఉన్నాయో వాటన్నిటికి వేశారు. ప్రతి ఒక డిపార్టుమెంటులోను ఇది కన్పిస్తుంది. Plan expenditure, non-plan expenditure అంతా దాంట్లో కలిపితే, ఎన్‌సైక్లోపీడియా బ్రిటానిక్ అంత పెద్ద పుస్తకము అయిపోయింది ఇక్కడ Plan అనేది socialistic pattern of society నిర్మించవలెననే ఉద్దేశముతో చేశామని అంటున్నారు. మనకు దేశములో ఉన్న డబ్బు అంతాకూడా 40 కోట్ల ప్రజలు కష్టపడి సంపాదిస్తున్నటువంటి మొత్తము 2,500 కోట్ల రూపాయల ఉత్పత్తి, 26 కోట్ల రూపాయలకు పైన వచ్చేటటువంటి ఎగుమతి దిగుమతులు సరఫరాలు ఇదంతాకూడా Plan క్రింద వెళ్లుతున్నది. దేశములో ఒక నూరు, నూటయాభై మంది కుటుంబాలకు మాత్రం పోతున్నవి. ఈ డబ్బు అంతా ఈ ఆస్థి అంతాకూడా 100, 150 కుటుంబాలకు తప్ప ఎవరికి కూడా పోవడంలేదు. దీనిని socialistic pattern of society అంటారా? అదికాదు. ఈ విషయం ప్రత్యేకంగా చర్చకు వచ్చినట్లయితే, దేశంలో ఉన్నటువంటి సౌభాగ్యం అంతా ఏవిధంగా కొంతమందికే వినియోగం అవుతున్నదో, దాని వివరాలు చెప్పడానికి అవకాశం ఉంటుంది. అసలు మనకు 305 కోట్ల రూపాయలు ఇచ్చినది. చాలాతక్కువ ఏ basis మీద ఇచ్చారు? మిగిలిన వాటితోపాటు population దామాషాలో ఇచ్చినట్లయితే, దేనికిసరిపోతుంది? ఏవిధంగా సరిపోతుంది? నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఏమో State projects అంటారు. నైవల్లి ప్రాజెక్టు, భాక్రానంగల్ ప్రాజెక్టు ఇవి రెండు National Projects అంటారు. ఇది plan అనిచెప్పి, దీనికి మనం ఒప్పుకోవడమే పొరపాటు అని చెప్పుతున్నాను. ఇదేమీ plan కాదు. మనలను, అనాధులైనటువంటి ఆంధ్రులను అణగ ద్రొక్కడానికని, మనకు ఉన్నటువంటి powers అన్నీ కూడా తీసుకోడానికి ఇదివరకే యత్నంచేశారు. Essential Articles Control Act క్రింద చాలావరకు మన powers అన్నీ తీసుకొన్నారు. Industrial Development Regulation Act క్రింద మనకు ఉన్నటువంటి powers తీసుకొన్నారు. ఈ రోజున మన నదులన్నీ Control చేస్తామని అంటున్నారు. Central Government లో మన పట్ల పక్షపాతము ఉన్నన్నాళ్ళు మనము River Board కు ఒప్పుకోకూడదని మనవి చేస్తున్నాను. మామూలుగా అయితే, దేశములో ఉన్నటువంటి వ్యవహారా

లన్నిటి యొక్క co-ordination కు మనము ఒప్పుకోవలసిందే. కాని దేశములో ఇప్పుడు జరుగుతున్నటువంటి గోదావరి కృష్ణా Water dispute లో Central Government వారు, Planning Commission వారు మన ఎడల చూపుతున్న వైఖరిని బట్టి ఈ River Board కు మనం ఏమాత్ర ఒప్పుకోకూడదు. ఈవేళ పత్రికలలో కూడా పడింది. Irrigation కూడా control చేస్తారని Irrigation అనేది ఇన్నాళ్ళు మన subject గా ఉండేది. అటువంటి irrigation ను control చేస్తామంటారు. మనకు ఉన్నటువంటి నీరు ఉపయోగించుకొని మన irrigation projects కట్టకుండా చేస్తున్నారు. "మేము డబ్బు ఇస్తే కదా; అప్పుఇస్తే కదా వారు projects కట్టుకోగలుగుతారు'' అనే లక్ష్యంతో వారు ఇదివరకు మనలను అడ్డుతూ వచ్చారు. లేకపోయినట్లయితే శ్రీశైలం ప్రాజెక్టుకు ఎందుకు అడ్డు వచ్చారు. మేము వారికి ఋణాలు ఇస్తున్నామనే ధీమాతో తప్ప మరొకటి కాదు. ఇప్పుడు River Boards నిర్మిస్తామని అంటున్నారు. అప్పుడే ఏడు States ఒప్పుకొన్నారు. Andhra State ఇంతవరకు ఒప్పుకొన్నట్లులేదు; అంతవరకు వారికి ధన్యవాదాలు. ఆ విషయంలో ఈ ప్రభుత్వము గట్టిగా ఉండవలెనని వారిని కోరుతున్నాను. ఏదో ఢిల్లీనుండి పెద్దవారు వచ్చి, Lake View Guest House లో దిగి బాగా మాట్లాడి shake hand ఇచ్చేశారంటే, మనము వారికి లొంగిపోయి వారి మాటను ఒప్పుకొన్నట్లయితే, మనఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా wind up చేసుకోవలిసిందేననిచెప్పుతున్నాను. ఈ River Boards, River Development, Valley Development, Irrigation Power, అన్నీ వాళ్లే తీసుకొంటామంటున్నారు. మనమేమైనా మాట్లాడితే, Central Government వారు "ఆంధ్రులు ఒంటెద్దువంటి వారు" అని అంటారు. వాళ్లకు ఉన్న wealth ఏమీ మనకు ఇవ్వరు. Industrial Wealth మనకు ఏమి ఈయరు. National Projects చేయమంటే చేయరు. "మీరే భరించండి, అప్పు ఇస్తాం అంటారు. కాని మా River Waters మేము వాడుకొనేందుకు, మా Irrigation Projects మేము చేసుకొనేదానికి మాకు హక్కు ఉన్నదంటే "మీరు ఒంటెద్దులాటివాళ్లు" అని అంటారు. మేము తక్కువ ధరలకు ధాన్యము పండిస్తాము, మాకు నీళ్లు ఇవ్వవలిసిందని అంటే, లేదు కృష్ణా, గోదావరి waters పైవాళ్లకు ఇవ్వాలి అన్నారు. మాకు ఇదివరకు చేసుకొన్న agreement ఉన్నదంటె, agreement ఉంటే ఏమి అని ప్రధానమంత్రిగారు అన్నారు. అటువంటివారు ఈరోజున చాల సభ్యంగా మనమంతా co-ordination చేసుకొందాము, దానికొరకు River Boards ఏర్పాటు చేస్తాము. ఒప్పుకోవలసిందని అంటున్నారు. నేను ఈ విషయంలో మరొకమారు మన ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను అది మనమెంతమాత్రము ఒప్పుకోకూడదని.

తరువాత Evaluation Committee వచ్చింది. Evaluation తప్పకుండా చేయవలసిందే, కాని ఆఫీసర్లు వ్రాసినటువంటి, Departments నడిపిస్తున్నటువంటి ఏర్పాట్లు అన్నిటికి evaluation అనేది ఆఫీసర్లే జూపితే, వారు ఏమి చేస్తారంటే, మేము చేసింది అంతా బాగా ఉందని అంటారు. Evaluation అనేదానికి value ఉండదు. కనుక Evaluation Committee లో non-officials ను వేయాలని

చెప్పుతున్నాను. నిజంగా evaluation చేయాలన్నట్లయితే, లేకుంటే అది మానివేయండి. అంతేగాని ఈ విధంగా officers తో వేస్తే, work ఎక్కువ అయిపోతుంది, files పెరిగిపోతాయి; అది తప్ప ప్రయోజనం ఉండదు బహుశః నేను చెప్పినదాట్లో బేసబబు ఏమీలేదని, దీనిని ప్రభుత్వంవారు అంగీకరిస్తారని అనుకొంటున్నాను.

తరువాత పంచాయితీ రాజ్యం విషయం చెప్పారు. ఇది ఒక నూతన జమీందారీ రాజ్యం మాదిరి ఏర్పడుతున్నది. ఈ పంచాయితీ సమితులలో, జిల్లా పరిషత్తులలోను జమీందారులు వస్తున్నారు. ఒక పంచాయితీ సమితి ఎలెక్షన్‌కొరకు 1, 2 లక్షలు ఖర్చుపెట్టుకొంటున్నారు. Government ని decentralization అని అంటున్నారు, గాని అది అనుకొన్న విధంగా లేదు. మంత్రుల అధికారమును గట్టిపర్చుటకు పనికి వస్తుంది. జిల్లా పరిషత్తుకు ప్రెసిడెంటును ఎన్నుకోవాలంటె, మంత్రులు పర్యటన చేసి, అక్కడ తమవారిని ఒకరిని నిలబెట్టుతారు. పరిషత్తులో మంత్రులకు వోటింగు హక్కు కూడ ఉంచుకున్నారు. అంటే ఇక్కడ ఒక పెద్ద వినాయకుడు ఉంటె, అక్కడ ఒక చిన్న వినాయకుని ఏర్పాటు చేయడంకోసం ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమం ఇది అని యావన్మందికి తెలిసినటువంటిదే. కనుక ఇందులో decentralization ఏమీ లేదు; పంచాయతీ రాజ్యములేదు. ఒక నూతనమైనటువంటి జమీందారీ పంచాయతీ రాజ్యం ఏర్పడిందని మనవి చేస్తున్నాను. దేశంలో నిజమైన పంచాయతీ రాజ్యం కావాలన్నట్లయితే ఈ మధ్యవర్తులెవరు అక్కర లేదు. దేశంలో ఈ Planning Commission యొక్క బరువు అంతాకూడ Central Government మీద పెడుతున్నారు. Central Government బరువంతా కూడా State Governments మీద వేస్తున్నారు. State Government వచ్చి జిల్లా పరిషత్తులమీద వేస్తున్నారు. అలాగే జిల్లా పరిషత్తుల బరువు సమితుల మీద, పంచాయితీలమీద, ప్రజలమీద పడుతున్నది. కనుక ఇది నిజమైనటువంటి పంచాయితీ రాజ్యమేమి కాదు. గాంధీగారు చెప్పినటువంటి పంచాయితీ రాజ్యంలో, ఒకరి బరువు ఒకరిమీద పడకుండా ఉండాలి. బాగా కదలనటువంటి నీళ్లలో ఒక చిన్న రాయి వేసినట్లయితే వలయాలన్నీ ఉంటాయిగాని, ఒకదాని బరువు రెండవదానిమీద ఏ విధంగా అయితే ఉండదో, ఆ విధంగానే నిర్మాణం అంతా చేయాలి. గాంధీగారు పంచాయితీయొక్క భావమంతా విశదీకరించారు. కాని ఇప్పుడు ఉన్నటువంటి ఈ పంచాయితీ రాజ్యం ఆ విధంగాలేదు. ఇక్కడ ప్రభుత్వాన్ని ఎవరైతే నడిపిస్తున్నారో వాళ్ల ప్రతిమలే తిరిగి జిల్లాలలో, సమితులలో ఉండే విధంగా ఉంటున్నది. ఈ విషయం ప్రత్యేకంగా తీసుకొన్నప్పుడు దీన్నంతా వివరంగా మాట్లాడడానికి వీలు అవుతుంది. ఇప్పుడు ఉండే విధానములో, ఈ జిల్లా పరిషత్తులవల్ల, సమితులవల్ల అన్యాయమే జరుగుతుందిగాని, న్యాయం జరగడం లేదు. పోనీ సమితులకు election proportional representation మీద పెట్టితే కొంచెము minority వాళ్ల opinion వీలవుతుందని మనవి చేస్తున్నాను. అసలు ఈ సమితులను తీసివేస్తే మంచిది, లేదు అవి ఉన్నన్నాళ్ళు మాత్రము; వాటి కమిటీల election లో proportional representation ఇవ్వండి; ఇవ్వకపోతే

minorities కు ఏమీ అవకాశం ఉండదు. వారికి కావలసిన 31 మంది పైకి వచ్చి, మిగిలిన 49 మందిని శుభ్రముగా తుడిచి వేస్తున్నారు. వారియొక్క అభిప్రాయాలు తెలియకుండా పోతాయని మనవి చేస్తున్నాను.

తరువాత గోదావరి కృష్ణ నదీజలాల పంపిణీ తగాదా విషయం యావన్మందికీ తెలుసు. కొంతవరకు గవర్నమెంటువారు తగ్గుదలలోకి వచ్చారనేది విశదమవుతోంది. ఏ మాత్రంకూడ ప్రభుత్వం 1951 అగ్రిమెంటుకు తగ్గకూడదు. చీఫ్ మినిస్టర్సు కాన్ఫరెన్సు అనేది యీ ప్రభుత్వం పిలవనక్కరలేదు. 1951 సం॥ అగ్రిమెంటు మనమంగీకరించాము. అందువలన మనం పిలవవలసిన అగత్యం లేదు. నిజమైన కష్టము వారికి ఉన్నట్లయితే వారినే పిలవమనండి. అంతే కాదు ఇప్పుడు మనము తగ్గవలసిన సమయం కాదు. ఎలెక్షన్సు అయినవి. అయినవెంటనే మైసూరు చీఫ్ మినిస్టరు ఏమన్నారంటే—ఇంతవరకు వారు తీసుకొన్నటువంటి స్టాండుకు ఒక్క అంగుళంకూడ తగ్గము—అని చెప్పినారు. ఇక్కడ వీరేమి చెప్పారంటే—మనం ఒక కాన్ఫరెన్సు చేస్తే బాగుటుందని అన్నారు. అది ఏమియు న్యాయంగా లేదని మనవి చేస్తున్నాను. పైకి సబబుగా వుంటుంది అనేటటువంటి మాటగా అన్నారేమోగాని అది సబబు కాదని, చాల అపారమైనటువంటి నష్టము తీసుకువచ్చేటటువంటిదని మనవి చేస్తున్నాను. అంతేగాక మైసూరు గవర్నరు అడ్రెసులో ఏమి చెప్పారంటే— సెంట్రల్ గవర్నమెంటుకు Inter states Rivers Disputes Act క్రింద reference వ్రాశామన్నారు. మనకు ఏమైనా కాపీ వచ్చిందా? నిన్న నేను short notice question కూడ పంపించాను. దానికి ఏదైనా జవాబు యిచ్చినట్లయితే యివాళ చర్చకు పనికి వస్తుందేమోననుకొన్నాను. మైసూరువారు ఏమి వ్రాశారో తెలియదు; ఏమేమి వాదాలు చేర్చినారో తెలియదు. వారు వాదాలు మారుస్తూ ఉంటారు. వారు కొత్త వాదాలు ఏమి పెట్టారో చూచుకోకుండ, మనం కాన్ఫరెన్సు పెడదామని, amicable గా settle చేద్దామని అంటే మాత్రం దూరదృష్టి కాదది; అపారమైన నష్టం సంభవిస్తుంది. ఈ సమస్య ఒక గవర్నమెంటుకు లేక ఒక ప్రతిపక్షానికి సంబంధించినది కాదు. ఆంధ్రదేశం ఎన్నాళ్లైతే ఉంటుందో, ఈ గిరులు ఎన్నాళ్లైతే వుంటాయో, ఈ నదులు ఎన్నాళ్లైతే ప్రవహిస్తాయో అన్నాళ్లుకూడ ఉండే సమస్య ఇది. అందుచేత బహుజాగ్రత్తగా నిపుణతతో, వెయ్యికళ్లతో చూస్తుండవలసినదని నేను వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

అద్దేపల్లి సత్యనారాయణ మూర్తిగారు tail end భూముల సమస్య గురించి చెప్పారు. సంవత్సరానికి కృష్ణకు 32 లక్షలు, గోదావరికి 32 లక్షలు maintenance కు పోతూవుంటుంది. అయితే మురుగు కాల్వల విషయమై tail end భూముల విషయమై కంప్లైంట్సు దాదాపు 20 సంవత్సరాలుగా వింటున్నాము. పశ్చిమ గోదావరి నుండి వచ్చిన సభ్యులు యీ రోజునకూడ అదే కంప్లైంట్ చేస్తుంటే, మన ఇంజనీరింగ్ స్టాఫ్ అంతా ఏమి చేస్తున్నారో నాకు ఆశ్చర్యముగా ఉన్నది. గవర్నమెంటువారు దీని విషయమై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొనవలసియున్నది. దేశమంతటికీ ఆహార ధాన్యాలు సప్లై చేస్తున్నట్లు

వంటి రాష్ట్రంలో పంటలకు ఆటంకం లేకుండ ప్రభుత్వం ప్రత్యేకమైన యత్నాలు చేయవలెనని సూచన చేస్తున్నాను.

నేను వచ్చినటువంటిది మాడుగుల ప్రాంతం; రెండు నియోజక వర్గాల నుంచి contest చేశాను—విశాఖపట్టణం, మాడుగుల. రెండూ ఒకే మాదిరివి. విశాఖపట్టణం చాల ముఖ్యమైనదని ప్రతివారు చెబుతుంటారు. ఎలెక్షన్సు వచ్చే సరికి public expenses మీద ప్రధాన మంత్రిని తీసుకువచ్చి ఎలెక్షన్ స్పీచెస్ కూడ యిప్పిస్తారు. ఆ రోజున ప్రజాపార్టీ విశ్వనాథంగారు మైక్రోఫోన్ కూడ ఉపయోగించటానికి వీలులేదని హై కోర్టులో ఒక కండిషన్ వ్రాస్తారు. కాని విశాఖకు ఏమి చేస్తున్నారు? జనసంఖ్య ఉపద్రవంగా పెరిగిపోతోంది. 60 వేల జనాభా ఉన్న పట్టణంలో యీ రోజున 1 లక్ష 80 వేల మంది ఉన్నారు. ఒక ప్లాన్ లేకుండ పెరుగుతోంది. క్రిందటిమారు Town Improvement Trust అని 10 లక్షల రూపాయలతో పెట్టారు. అట్టి చిల్లర వట్టి దండుగ. విశాఖ పట్టణం అంతటి నగరానికి ఒకటి, రెండు, కోట్లు యిచ్చి Town Improvement Trust పెడితే విలువ వుంటుంది. అక్కడ underground drainage కావాలి. లేకపోతే చాల కష్టముగా ఉన్నది. బీచ్ డెవలప్ కావాలి. విశాఖపట్టణానికి ఏ సహాయం చేసినా, ఆంధ్రప్రదేశానికే కాదు, భారతదేశానికంతటికీ సహాయం చేసిన వారవుతారని మనవిచేస్తున్నాను. కలకత్తా మొదలుకొని కొలంబో వెళ్ళే వరకు తూర్పు సముద్రతీరములో అంతటి రమణీయమైనటువంటి ప్రకృతి మధ్యన పట్టణం మరెక్కడా లేదు. అక్కడ ఒక్క రూపాయి ఖర్చు పెట్టితే పది రూపాయల గుణం యిస్తుంది. 10 లక్షలు కాకుండ రెండు కోట్లయినా యిచ్చి ట్రస్ట్ ఏర్పరచి under-ground drainage కి కావలసిన ఏర్పాట్లు చేయాలి. మంచినీటి సప్లై కూడ చాల తక్కువగా ఉన్నది. అవతల అనకాపల్లి వద్ద ఒక నది ఉన్నది, ఇవతల గోస్తని ఒక నది ఉన్నది. ఈ రెండు నదులనుంచి కూడ నీరు సరిగా అందే ఏర్పాటు లేదు. నీరు తక్కువగా ఉన్నది. మంచి నీటి ఇబ్బంది హెచ్చుగా ఉన్నది. ప్రత్యేకంగా విశాఖపట్టణం విషయమై శ్రద్ధ తీసుకొనవలసి యున్నదని మనవి చేస్తున్నాను.

మాడుగుల నియోజక వర్గం మెట్ట ప్రాంతం—కొండ వాగులున్నవి. శారదా నది మూడు భాగాలుగా వస్తుంది. ఆ మూడు భాగాలు కలిపి integrated irrigation scheme పెట్టకపోతే అక్కడ వరదలవల్ల నష్టము చాల ఎక్కువగా ఉన్నది. పై ప్రాంతంలో భూములు ఎండి పోతుంటాయి. వరదలకు క్రింది పల్లపుభూమి అంతా కొట్టుకు పోతుంది. పంటలు లేకుండ పోతున్నాయి. ఇన్నాళ్లుగా మాడుగులను వదిలిపెట్టారు. కారణాలు చెబితే ప్రతిపక్షంవారు ఏవో చెప్పారంటారు. ప్రతి సంవత్సరం బ్లాక్సు ఏర్పాటు చేస్తున్నారు. మాడుగులకు మాత్రం లేదు. ఫిర్కా డెవలప్ మెంట్ స్కీము వచ్చినప్పుడు మొట్ట మొదట వేసిన బ్లాక్-మాడుగులకు. తరువాత తీసి వేశారు. ఎక్కడా కూడ వారు అనుకొన్న మనిషి శాసనసభకు ప్రతినిధిగా రాకపోతే అక్కడ పని జరగదు. నేటివరకు మాడుగులకు బ్లాక్ లేదు. గ్రామాలన్నీ చాల మారుమూలల్లో ఉన్నవి. రోడ్లులేవు. రోడ్లకు డబ్బు యివ్వండి, ఆసుపత్రికి డబ్బు యివ్వండి. అక్కడ ముఖ్యంగా ఎర్రవాయి ఉన్నది. అది ఎరుపెక్కి

స్పర్ధ ఏమీలేదు. ఈ మూడు తరగతుల వారికి మనం ఎంతైనా సహాయం చేయాలి. చిన్న తరగతుల వారికి డబ్బు తక్కువగల వారికి కూడ మనం సహాయం చేయకపోతే—ఇక మన సహాయమంతా ఎవరికి ?— అని కూడ అడుగుతున్నాను. ఇవి కేవలం కంట్రాక్టర్స్ యొక్క లాభాలకోసము మాత్రమే పుట్టిన గవర్నమెంట్స్ కావు. ఇది ప్రజా రాజ్యమని ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. వీరి ముగ్గురిని ప్రభుత్వం జ్ఞాపకంలో ఉంచుకోవాలని మాత్రమే నేను మనవి చేస్తున్నాను. ప్రశ్నలకు జవాబులు చెప్పటంలో మీకు ఒకటే నా మనవి. మీరు ( ప్రభుత్వం ) ప్రతిపక్షాన్ని గౌరవించండి. ప్రతిపక్షాన్ని హేళన చేయకండి. మీకు తోచినంతవరకు, మాకు అర్థమైనంతవరకు చెబుతాము. నిర్మాణాత్మకమైన సూచనలు మీరు చెప్పండి. దానిని మేము కాదంటే—మీరు ప్రతిపక్షాన్ని అనండి. కేవలం పార్టీబలంకోసం ప్రభుత్వం తెచ్చే తీర్మానాలను, శాసనాలను మేము ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ప్రతిఘటిస్తున్నాము. అది మా ధర్మము. అది మేము ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వేస్తున్నాము గాని, కేవలం గవర్నమెంట్‌ను ఊరికే విసుగ్గించాలనే పద్ధతిలో మాత్రం ప్రతిఘటించటం కాదని మనవి చేస్తున్నాను. ఆర్థిక మంత్రి గారు శ్రద్ధగా విన్నందుకు వారికి నా కృతజ్ఞత. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా కృతజ్ఞత.

*Mr. Speaker*:—I have to inform the House that the last hour for receiving cut motions on the budget estimates for 1962-63 is 5 p.m. on the 23rd March 1962, i.e. today. Cut motions received after that hour will not be allowed.

*శ్రీ పి. సుందరయ్య*:—నిన్న కట్ మోషన్స్ 26వ తారీఖుదాకా ఇవ్వవచ్చునన్నారు.

మిస్టర్ స్పీకర్:—ఇవాళ సాయంత్రం ఐదు గంటలలోపల కట్ మోషన్స్ ఇవ్వాలి.

**Sri P. Narsa Reddy (Nirmal)* :—Mr. Speaker, Sir, while supporting the Motion of Thanks to the Governor for his Address, I wish to throw light only on two points. The first is with regard to the establishment of Panchayat Samithis in the Tribal areas. Whereas in other areas where there are multi-purpose projects Panchayat Samithis have been constituted Wherever. C. D. Blocks have been granted, the tribal areas have been deprived of the establishment of such Panchayat Samithis. In our District, i.e., Adilabad District, in Utnoor a multi-purpose project has been established since the last 8 or 9 years. But even after a survey for about two or three years there was no appreciable response from the tribals in the matter of utilising block funds or the amenities provided by the multi-purpose projects. In 1958-59 with the establishment of Panchayat Raj various Panchayat Committees were formed in the entire Utnoor Taluk and the Tribals were returned as Sarpanches in the entire Taluk and after that there was considerable progress in the expenditure and utilization of the amenities provided by the multi-purpose projects. The reason for this improvement was that the tribals were also brought into the programmes and they were given responsibilities; they were asked for advice and their advice was taken.

In 1960, Mr. Hemendroff, a Reader in London University, who has spent considerable time as Director, Social Welfare in India has visited Utnoor Taluk in Adilabad District, and he was of the opinion that after the ushering in of the Panchayat Raj among the tribals, great enthusiasm and great awakening had come among them and as such there had been great progress and development among the Tribals He had also opinioned that in order that the tribals might be made full-fledged participants in the programmes they should be given more responsibilities as is done in other areas where C. D. Blocks have been established. So, the reference of the Governor in his address to the establishment of Panchayat Samithis in the Tribal areas is most welcome because we are all aware that the tribals are the weaker section of our society and in order that they should also come up with us we should give them responsibilities and take them forward with us. Apart from this, a tribal representative is elected and sent to the Zilla Parishad, but he cannot participate in its deliberations nor can he take advantage of any of the funds given by the Zilla Parishad, nor can the standing Committee of the Zilla Parishad assist the tribals in the welfare projects because of the tribals' aloofness. If Panchayat Samithis are constituted, naturally the President of the Panchayat Samithi would be a member of the Zilla Parishad and the tribal representative would have occasion to mingle with the other members of the Zilla Parishad through the President of the Panchayat Samithi and the other members would be able to assist the tribals by assessing their needs etc. Therefore, this proposal of the Government that Panchayat Samithis should be constituted in the tribal areas is commendable. As the proverb goes, "the strength of the chain lies in the weakest link". If we want to have an all-round development and improvement, it is most necessary that the tribals should be given more responsibilities.

The general trend of opinion about Panchayat Raj seems to be that the Panchayat institutions have been made the medium to enforce or collect taxes from the poorer sections of the society, eg. tax on cycles etc. I do not think this is a correct assessment inasmuch as the Panchayat institutions are self-governing bodies and whatever taxes they want to impose or meant to provide whatever amenities they have in mind to the people, and as such they have got a right to impose these taxes. So far as Adilabad District is concerned, the Panchayat Samithis have been functioning there for the last three years and no taxes were imposed which adversely affected the people nor were the taxes which were imposed by the Samithis evaded. I do not know about the other districts. But so far as Adilabad is concerned, the allegation or suggestion that it has been amedia to tax the poor is not correct.

Secondly, so far as adverse seasonal conditions are concerned, with reference to Adilabad District, I would submit, Sir, that the western part and also the eastern part where there is lot of black-cotton soil, there has been much drought and famine conditions existing. The cotton crop and jawar crop have totally failed; and except in certain tracts where there is paddy, in the other areas, the cultivators and poor classes are suffering quite a lot. Through you, Sir, I would request the Government which has already given amenities in the past, to extend once again for Adilabad District this year more

పోయింది. 30, 40, సంవత్సరాలుగా పంటలు లేవు. చెరువులకు మరమ్మతులు లేవు. ఎరుపెక్కి పోయింది. Agricultural languageలో leach out అయిపోయిందని అంటారు. అక్కడ ప్రజలయితే ఉన్నారు. 46 కోట్ల భారతీయుల లెక్కల్లోకి, 3కోట్ల 12 లక్షల ఆంధ్రుల జనాభా లెక్కల్లోకి వస్తారు. వారిని మరచిపోవద్దని కోరుతున్నాను. ప్రతి ఏడు శారదానది స్కీము, అవతల రైవాడ స్కీము, మరొక చిన్న స్కీము కళ్యాణపురం స్కీము ఉన్నది. శారదానది మూడు భాగాలుగా వస్తుంది. పెద్దేరు ఉన్నది. బొడ్డేరు ఉన్నది. అక్కడ, రిజర్వాయర్లు కట్టాలి. కట్టించినట్లయితే చిరకాలము ప్రభుత్వానికి మా ప్రజలందరు కృతజ్ఞతతో ఉంటారు.

అక్కడ ఒక Higher Rural Institute start చేయటానికి నేను అడిగితే ఒక పాత కాంగ్రెసు వాడి 200 ఎకరాలు యిచ్చాడు. దానికి మన ప్రభుత్వం సంవత్సరానికి 5 లక్షల రూపాయలు చొ॥ మూడు సంవత్సరాలు 15 లక్షలు రూపాయలు యిస్తే, సెంట్రల్ గవర్నమెంటు వారు 65 లక్షలు యిస్తారు. నేను సెంటరుతో బేరమాడి టెక్నికల్ కౌన్సిల్ వారి వప్పుదల తీసుకువస్తే, యీ గవర్నమెంటు వారు తమవద్ద 15 లక్షలు లేవు, ప్లానులో లేదు అంటారు. 111 కోట్ల బడ్జెటులో సంవత్సరానికి 5 లక్షలు చొ॥ 3 సంవత్సరాలు యివ్వలేరా ? వారు రు. 65 లక్షలు యిస్తారు. ఇప్పుడైనా యిస్తారా అని వారు పదే పదే అడిగారు. ఆ Institute కోసం యితర రాష్ట్రాలు కొట్టుకుంటున్నాయి. మద్రాసులో రెండు ఉన్నవి. ఆంధ్రలో ఒకటీలేదు. దేశం అంతటికీ 11, 12, ఉన్నవి. ఇప్పుడైనా ప్రత్యేకంగా ఆర్థిక మంత్రి గారు తలచుకున్నట్లయితే తప్పకుండ యివ్వగలరు. 111 కోట్ల బడ్జెటులో కావాలంటే నేను డబ్బు చూపిస్తాను. Administration side, Contingencies side 1 % తగ్గిస్తే 15 లక్షలు వస్తాయి. ఎంత డబ్బు అనవసరంగా conteigencies లో వేస్తామో అది వారికి తెలియనటువంటిదికాదు. ఇప్పుడైనా ఆ మొత్తము ఇవ్వవలసినదని, ప్రజల యొక్క కృతజ్ఞత పొందవలసినదని నేను ప్రార్థిస్తున్నాను.

Medium scale industries కు దేశంలో అక్కడక్కడా Industrial units కట్టారు. కాని అక్కడ తయారయిన వస్తువులు మాత్రం డిపార్టుమెంటు వారు మొట్టమొదట కొనరు. మొట్టమొదట డిపార్టుమెంటువారు తీసుకొని మిగిలిన వాటికి టెండర్సుపిలిస్తే వీలుగాఉంటుంది. లేనిచో అక్కడయిన production అమ్మకంకాక నిలిచిపోతోంది. చిన్నచిన్న మొత్తాలు రెండు లక్షలు, మూడు లక్షలు, అయిదు లక్షలు పెట్టుబడి పెట్టినవారున్నారు. Production అయిన తరువాత ఒక్క సంవత్సరంకంటె ఎక్కువ ఆగలేదు. కాని డిపార్టుమెంటు వారు కొనుటలేదు. Industrial units లో తయారయిన సామాను మొట్టమొదట గవర్నమెంటుకు అవసరమయినది తీసుకొని మిగిలిన సామానుకు టెండర్సు పిలిపించవలసినదని మనవి చేస్తున్నాను.

Small scale industries అనేవి పది లక్షలకంటె తక్కువ పెట్టుబడిగల వారికి ఏర్పాటైనవి. కాని బిర్లా కూడ అందులో ఒక industrial unit తీసుకొంటున్నారు. ఆ పేరుతో కాకపోయినా యింకొక పేరుతో నడుపుతున్నారు. ఎక్కడ ఢిల్లీ ? ఎక్కడ కలకత్తా? ఎక్కడ పిలానీ ? అటువంటి వారికి హైదరాబాదులోను, విశాఖపట్టణంలోను industrial units లో కూడ చోటు కావాలి.

Transformers Ltd , అనే పేరుతో వారిది ఉన్నది. మనది Socialistic pattern కాబట్టి చిన్నవారికి అవకాశం యివ్వండి. తరువాత ఆ Industries కు కావలసిన ముడి సరుకు Controlled pricesకు సప్లై చేస్తామన్నారు. శ్రీ యల్. బి. శాస్త్రి గారు లోక్ సభలో మాట యిచ్చారు. చాల మంది అప్పో సప్పో చేసి చిన్న చిన్న పరిశ్రమలు స్థాపిస్తే వారికి ఆ ప్రకారం ముడి సరుకు సప్లై లేదు. గట్టిగా యిట్లా జరిగిందేమని అడిగితే open market లో కొనుక్కోమని చెప్పినారు. మరి industries అన్నింటికి ఏర్పాటు చేసిన Quotas ఏమైపోయినవి ? ప్లాను ఏమయినది ? అందుచేతనే నేను మొదట్లో మనవి చేశాను. బొగ్గులేక పరిశ్రమలు మధ్యను ఆగిపోతున్నాయి; సిమెంటులేక రోడ్లు, బ్రిడ్జిలు, ఆనకట్లు పని మధ్య ఆగిపోతున్నాయి, ఇది ప్లానుకాదు ఏమీకాదు, ఒక chaos. ఎవరికిష్టం వచ్చినట్లువారు చేసుకొంటున్నారు. నోరు గట్టిగా ఉన్నవారికి గాని, లేక బంధుత్వంగాని, పక్షపాతం గాని ప్రేమగాని, సంపాదించినటువంటి వారికే ఇది ఉపయోగ పడుతోంది గాని యిది ఒక ప్లాను కాదని మనవి చేయటానికి కారణం ఇందులో చాలా వ్యవహారాలు మాకు తెలుసును కాబట్టి, మేము ఉద్రేకంతో మాట్లాడుతున్నాము. జరుగుతున్నటువంటి విషయాలు గమనించకుండా కేవలం ఆఫీసర్స్ నోట్స్ మాత్రమే చూడటానికి మనం పూర్వకాలం బ్రిటిష్ దొరలమా ? కేవలం ఆఫీసర్స్ నోట్స్ మీదనే ఆధారపడటానికి మనం పూర్వకాలం బ్రిటిష్ దొరలమా? మనకేమీ తెలియదా ? మనమంతా ప్రజల మధ్యకు వెళ్ళినవాళ్ళము; ప్రజల మధ్య నుండి వచ్చిన వారము. ఇప్పుడు చటుక్కున ఆఫీసర్స్ నోట్స్‌పైన యీ ప్రేమ ఎందుకు వచ్చింది ? అందులో నిజం కనిపెట్టటానికి ఇష్టం ఎందుకు తగ్గింది ?—అని నేను మనవి చేస్తున్నాను. ఎన్. జి. ఓ. ల ప్రాబ్లమ్ సాల్వ్ చేసే విషయం—దానికి సంబంధించి ఒక్కమాటకూడ గవర్నర్ ఎడ్రెస్‌లో లేదు. ఎందుచేత ? వారి ప్రాబలమ్ సాల్వ్ చేయదలచటంలేదా ? లేనిపోని తగాదాలు మనం తెచ్చుకోవటమేనా ? విలేజ్ ఆఫీసర్స్ విషయంకూడ అందులో ఏమీలేదు. స్కూల్ టీచర్స్ ఎన్నోమారులు డిమాండ్ చేశారు. వారి విషయంలో కూడ అందులో ఏమీలేదు. మనకు వీరు ముగ్గురూ కూడ చాలా ముఖ్యులు. గవర్నమెంటు బాగా నడవటానికి ఎన్. జి. ఓ. లు చాలా ముఖ్యులు. వారు బేక్ బోన్ లాంటివారు. గవర్నమెంట్ ఎడ్మినిస్ట్రేషన్ బాగా వెళ్ళాలంటే మీకు ప్రతినిధులైన విలేజ్ ఆఫీసర్స్ చాలా ముఖ్యము. భవిష్యత్ పౌరులందరిని తీర్చిదిద్ది, వారికి గుణము, శీలము, తెలివితేటలు ఇచ్చేటటువంటి వారు స్కూలుమాష్టర్స్. వీరి ముగ్గురిని వదిలిపెట్టి మన బడ్జెట్ తయారుచేస్తే ప్రయోజనం ఏమిటి ? ఈ ముగ్గురికి సరిపోయినటువంటి ఏర్పాట్లు అయిన తర్వాతనే మిగిలిన బడ్జెట్ చేస్తే బాగుంటుంది గాని—యీ ముగ్గురిని వదిలిపెట్టి, ఏదో పాత పద్ధతిని బ్రిటిష్ గవర్నమెంట్ వారివద్ద నుండి వచ్చిన పద్ధతినే ఇప్పుడు కూడ అనుసరించటం సరైన విధానంకాదు. ఈ పదేళ్ళ నుండి కూడ సర్దుకోలేనటువంటి దానిని మనం ఇప్పుడైనా సర్దుకోవాలని నేను మనవి చేస్తున్నాను. ఇదివరకు మీరేమి చేయగలిగారని ప్రశ్నిస్తే లాభంలేదు. ఇదివరకు మాకు సత్తువ చాలలేదు, చేయలేదు. చేతనైన వారు పెద్ద మెజారిటీతో వచ్చారు కాబట్టి, మీరు చేస్తే, మేముకూడ సహాయము చేస్తాము. ఇందులో ప్రత్యేక

స్పర్థ ఏమీ లేదు. ఈ మూడు తరగతుల వారికి మనం ఎంతైనా సహాయం చేయాలి. చిన్న తరగతుల వారికి డబ్బు తక్కువగల వారికి కూడ మనం సహాయం చేయకపోతే—ఇక మన సహాయమంతా ఎవరికి ?— అని కూడ అడుగుతున్నాను. ఇవి కేవలం కంట్రాక్టర్స్ లాభాలకోసము మాత్రమే పుట్టిన గవర్నమెంట్స్ కావు. ఇది ప్రజా రాజ్యమని ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. వీరి ముగ్గురిని ప్రభుత్వం జ్ఞాపకంలో ఉంచుకోవాలని మాత్రమే నేను మనవి చేస్తున్నాను. ప్రశ్నలకు జవాబులు చెప్పటంలో మీకు ఒకటే నా మనవి. మీరు ( ప్రభుత్వం ) ప్రతిపక్షాన్ని గౌరవించండి. ప్రతిపక్షాన్ని హేళన చేయకండి. మీకు తోచినంతవరకు, మాకు అర్థమైనంతవరకు చెబుతాము. నిర్మాణాత్మకమైన సూచనలు మీరు చెప్పండి. దానిని మేము కాదంటే—మీరు ప్రతిపక్షాన్ని అనండి. కేవలం పార్టీబలంకోసం ప్రభుత్వం తెచ్చే తీర్మానాలను, శాసనాలను మేము ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ప్రతిఘటిస్తున్నాము. అది మా ధర్మము. అది మేము ప్రజా శ్రేయస్సు దృష్ట్యా చేస్తున్నాము గాని, కేవలం గవర్నమెంట్‌ను ఊరికే విమర్శించాలనే పద్ధతిలో మాత్రం ప్రతిఘటించటం కాదని మనవి చేస్తున్నాను. ఆర్థిక మంత్రి గారు శ్రద్ధగా విన్నందుకు వారికి నా కృతజ్ఞత. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా కృతజ్ఞత.

*Mr. Speaker*:—I have to inform the House that the last hour for receiving cut motions on the budget estimates for 1962-63 is 5 p.m. on the 23rd March 1962, i.e. today. Cut motions received after that hour will not be allowed.

శ్రీ పి. సుందరయ్య:—నిన్న కట్ మోషన్స్ 26వ తారీఖుదాకా ఇవ్వవచ్చునన్నారు.

మిస్టర్ స్పీకర్:—ఇవాళ సాయంత్రం ఐదు గంటలలోపల కట్ మోషన్స్ ఇవ్వాలి.

**Sri P. Narsa Reddy* (*Nirmal*) :—Mr. Speaker, Sir, while supporting the Motion of Thanks to the Governor for his Address, I wish to throw light only on two points The first is with regard to the establishment of Panchayat Samithis in the Tribal areas. Whereas in other areas where there are multi-purpose projects Panchayat Samithis have been constituted Wherever. C. D. Blocks have been granted, the tribal areas have been deprived of the establishment of such Panchayat Samithis. In our District, i.e., Adilabad District, in Utnoor a multi-purpose project has been established since the last 8 or 9 years. But even after a survey for about two or three years there was no appreciable response from the tribals in the matter of utilising block funds or the amenities provided by the multi-purpose projects. In 1958-59 with the establishment of Panchayat Raj various Panchayat Committees were formed in the entire Utnoor Taluk and the Tribals were returned as Sarpanches in the entire Taluk and after that there was considerable progress in the expenditure and utilization of the amenities provided by the multi-purpose projects. The reason for this improvement was that the tribals were also brought into the programmes and they were given responsibilities; they were asked for advice and their advice was taken.

In 1960, Mr. Hemendroff, a Reader in London University, who has spent considerable time as Director, Social Welfare in India has visited Utnoor Taluk in Adilabad District, and he was of the opinion that after the ushering in of the Panchayat Raj among the tribals, great enthusiasm and great awakening had come among them and as such there had been great progress and development among the Tribals He had also opinioned that in order that the tribals might be made full-fledged participants in the programmes they should be given more responsibilities as is done in other areas where C. D. Blocks have been established. So, the reference of the Governor in his address to the establishment of Panchayat Samithis in the Tribal areas is most welcome because we are all aware that the tribals are the weaker section of our society and in order that they should also come up with us we should give them responsibilities and take them forward with us. Apart from this, a tribal representative is elected and sent to the Zilla Parishad, but he cannot participate in its delibera-tions nor can he take advantage of any of the funds given by the Zilla Parishad, nor can the standing Committee of the Zilla Parishad assist the tribals in the welfare projects because of the tribals' aloofness. If Panchayat Samithis are constituted, naturally the President of the Panchayat Samithi would be a member of the Zilla Parishad and the tribal representative would have occasion to mingle with the other members of the Zilla Parishad through the President of the Panchayat Samithi and the other members would be able to assist the tribals by assessing their needs etc. Therefore, this proposal of the Government that Panchayat Samithis should be constituted in the tribal areas is commendable. As the proverb goes, "the strength of the chain lies in the weakest link". If we want to have an all-round development and improvement, it is most necessary that the tribals should be given more responsibilities.

The general trend of opinion about Panchayat Raj seems to be that the Panchayat institutions have been made the medium to enforce or collect taxes from the poorer sections of the society, eg. tax on cycles etc. I do not think this is a correct assessment inasmuch as the Panchayat institutions are self-governing bodies and whatever taxes they want to impose or meant to provide whatever amenities they have in mind to the people, and as such they have got a right to impose these taxes. So far as Adilabad District is concerned, the Panchayat Samithis have been functioning there for the last three years and no taxes were imposed which adversely affected the people nor were the taxes which were imposed by the Samithis evaded. I do not know about the other districts. But so far as Adilabad is concerned, the allegation or suggestion that it has been amedia to tax the poor is not correct.

Secondly, so far as adverse seasonal conditions are concerned, with reference to Adilabad District, I would submit, Sir, that the western part and also the eastern part where there is lot of black-cotton soil, there has been much drought and famine conditions existing. The cotton crop and jawar crop have totally failed; and except in certain tracts where there is paddy, in the other areas, the cultivators and poor classes are suffering quite a lot. Through you, Sir, I would request the Government which has already given amenities in the past, to extend once again for Adilabad District this year more

amenities like suspending collection of taccavi loans and granting of additional taccavi loans.

In conclusion, Sir, I thank you for this opportunity given to me.

(*Sri S. Jagannadham in the Chair*)

* ఎ. వెంకటేశ్వరరావు (నరసంపేట) :— అధ్యక్షా, నిన్నటి నుంచి గవర్నరుగారి ప్రసంగం పైన సంభాషణలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ మధ్య ఎన్నికలలో జరిగిన అక్రమాలు, అధికార పార్టీవారు గవర్నమెంటు మెషినరీని ఎన్నికలలో ఏవిధంగా ఉపయోగించుకున్నారనే సంగతిపైన పలువురు మాట్లాడారు. కాంగ్రెసు మిత్రులు "కమ్యూనిస్టులుకూడ అదే ప్రకారంగా మాపైన దౌర్జన్యాలు చేశారని,పోలీసులు కూడ కొన్ని కొన్ని ఘటనలలో వారికే సహాయం చేసినారని" చెప్పారు. ఇవన్నీ ఎన్నికలు శాంతియుతంగా జరగలేదనే దానికి బలం యిస్తాయిగాని ప్రశాంతంగా జరిగిందనే దానికి బలం యివ్వడంలేదు. ఎవరి వైపునుంచి జరిగిందనే విషయం విచారణలో తేలుతుంది. మా నరసంపేట నియోజకవర్గంలో జరిగిన దౌర్జన్యాలు మరే నియోజక వర్గంలోను జరగలేదు. అవి చాల విచిత్ర స్వరూపంలో బైట పడ్డాయి. కాంగ్రెసువాళ్ళు మాపైన చేశారా, లేక ఎవరు ఏమి చేశారు అనే విషయం అంత ముఖ్యమైనదికాదు. పోలీసువారు, నరసన్నపేట తాలుకా Circle Inspector, నెక్కొండ ప్రాంతపు Sub-Inspector ఏ ప్రకారం ఎన్నికలలో ప్రచారం చేసుకోకుండా అడ్డంకులు కలిగించారో అవన్నీ మీరు వినాలని నేను మనవి చేస్తున్నాను. 1962 ఫిబ్రవరి 6వ తేదీన ద్వారకపేట అనే గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ జండాను పీకివేస్తుంటే అక్కడ ప్రజలందరు ఎదిరిస్తే కాంగ్రెసు వారు తుపాకులు పట్టుకుని ప్రజల ఎదురు రొమ్ముల మీద పెట్టి మీరు ఈ రకంగా అడ్డం రావద్దు" అని అన్నారు. అట్లా జరుగుతున్నప్పుడు అయిదుగురు Police Constables, ఏమాత్రం అడ్డగించకుండా జండాను కాలబెడుతూ ఉంటే spectators గా నిలబడ్డారు. జండాలు కాలబెట్టడం అనేది మామూలే, పెద్ద విశేషంకాదు. దొంగ కేసులు పెట్టడం, దొంగ కేసులలో ముఖ్యమైన కార్యకర్తలను, నాయకులను యిరికించడం, ఆ నాయకులను పట్టుకోడానికై కాంగ్రెసు పార్టీకి ఓట్లు రాని, కమ్యూనిస్టు పార్టీకి బలం ఉన్న గ్రామాలపైన రాత్రి పూట రెండు గంటల వేళ, పోలీసువారిని వెంబడి పెట్టుకొని కాంగ్రెసు వాలంటీర్సు, ముఖ్యమైన కమ్యూనిస్టు కార్యకర్తల యిండ్లపైన దాడి చేయడం, తలుపులు పగల గొట్టడం, ఈ రకంగా దాదాపు 30 గ్రామాలలో జరిగింది. ఇది Public speech గా చెప్పడంలేదు, ఓడిపోయాము అనే కసితో చెబుతున్నారని కొందరు మిత్రులు అన్నారు. మేము అక్కడ గెలిచే వచ్చాము. గెలిచారు కాబట్టి ఊరుకోవడం మంచిదనడంకూడ సబబుకాదు. ప్రజాస్వామ్య యుగంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిపించాము అని గొప్పలు చెప్పుకుంటున్నారు. అది ఎంత వరకు సత్యం అనేది మనం అందరము ఆలోచించుకోవలసిన విషయం. అలా ఎన్ని Constituenciesలో జరిగింది; ఎన్ని గ్రామాలలో జరిగింది; అదేది పెద్ద వివాదాంశము కాదు. అధికార పార్టీవారు ఎన్నికలలో Government machinery ని ఏ పద్ధతిలో ఉపయోగించుకున్నారు అనేది చాల ముఖ్యమైన విషయం. 1962

ఫిబ్రవరి 7వ తేదీ రాత్రి 2 గంటలకు Circle Inspector ను వెంట బెట్టుకొని 100 మంది కాంగ్రెసు వాలంటీర్లు ఆ గ్రామాలలోకి వెళ్ళడం ఆ గ్రామాలలో ముఖ్యమైన వారిని ఎనమండుగురిని arrest చేయడం, వాళ్ళందరిని చావడి దగ్గర కూర్చో పెట్టడం జరిగింది. ఎందుకంటే వాళ్ళు యిళ్ళల్లో ఉన్నట్లయితే వాళ్ళు చేసే దురాగతాలన్నీ ఎదిరించే పరిస్థితి ఉన్నది కాబట్టి మొదలే ఈ విధంగా చేసి ఎనమండుగురిని తీసుకువెళ్ళారు. తీసుకుపోతూ దెబ్బలు కొట్టారు. చావడిలో Police Circle Inspector, Sub-Inspector ఉండగా కూడ ఎనమండుగురిని బాగా దెబ్బలు కొట్టారు. ఆ 100 మంది Volunteers, Circle Inspector గారు గ్రామంలో ఉండగానే రాత్రి 2 గంటలనుంచి 4 గంటలవరకు దాదాపు 30 యిండ్ల మీద పడి వాళ్ళను దెబ్బలు కొట్టడం, స్త్రీలను అవమాన పరచడం ఈ రకంగా ఎన్నెన్నో దౌర్జన్యాలు జరిగినాయి. ఇప్పటికి కూడ ప్రభుత్వం విచారణ సంఘాన్ని వేసినట్లయితే వాటిని ఋజువుచేయడానికి చాల ఆధారాలు ఉన్నాయి. ఋజువు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. దీతుగుంట గ్రామంలో ఈ విధంగా జరుగుతున్నదని తెలియగానే ఉదయమే మేము అక్కడికి వెళ్ళాము. మా కారును చుట్టు ముట్టేశారు, కొట్టడానికి ప్రయత్నం చేసినారు. ఏ రకంగా నైనా బైట పడదామని ఎన్ని ప్రయత్నాలు చేసినా దాదాపు 2 గంటలసేపు confinement లో పెట్టారు. దానిని గురించి పోలీసు పటేలును పిలిపించి బాగా హెచ్చరించాము. పోలీసు పటేల్ ఉండికూడ ఈ రకంగా జరుగుతున్నది అంటే అప్పుడు మాకు రక్షణ యిచ్చి గ్రామం బైటికి వెళ్ళనిచ్చారు. మేము వెళ్ళి Circle Inspector గారితో చెబితే ఆయన వెంటనే బైలుదేరక సాయంకాలం మూడు గంటలకు వచ్చారు. ఎక్కడెక్కడ జరిగిందో అవన్నీ ఆడవాళ్ళతో మగవాళ్ళతో Station లో చెప్పిస్తే వ్రాసుకోలేదు. పైగా బహుశః నేను వెళ్ళినాక జరిగి ఉండాలి యిదంతా అని చెప్పడం జరిగింది. వీరిద్దరు యిక్కడ ఉండగానే ఆ 100 మంది దీతుగుంటనుంచి మైలు దూరంలో ఉన్న చండుగొండ గ్రామానికి వెళ్ళారు. అక్కడ ఏదైన చేస్తారు మీరు వెంటనే బైలుదేరాలి అంటే Circle Inspector గారు Sub-Inspector గారు మీరు బాధ్యత గల వ్యక్తి కాబట్టి మీరు వెళ్ళాలి అంటే మీరు వెళ్ళాలి అని గంటసేపు తగాదా పెట్టుకొన్నారు ఏమండీ మీ తగాదాతోనే సరిపోతుందా అని అడిగితే అప్పుడు జీప్ లేదు అన్నారు. ఒక్కటే జీప్ ఉన్నది. Circle Inspector గారు నేను యివ్వను అన్నారు. అప్పుడు మా జీప్ యిస్తే ఆ జీప్‌లో అక్కడికి వెళ్ళేసరికి 10 మందిని దెబ్బలు కొట్టారు. సర్పంచ్‌ని బర్సితో పొడిచారు. ఆయన అక్కడనే పడిపోయారు. తలపైన బలమైన గాయాలు తగిలాయి. ఇవన్ని మొదటినుంచి మేము హెచ్చరిస్తున్నప్పటికి చర్య తీసుకోలేదు. పంచనామా వ్రాయలేదు. Statement తీసుకోలేదు. Case register చేయలేదు. ఒకరినీ arrest చేయలేదు. నెక్కొండలో Police Station ఉన్నది. అక్కడ మేము ఫిబ్రవరి 18 వ తేదీన బహిరంగసభ పెట్టుకోడానికి పిటిషన్ పెట్టుకొన్నాము. అంగీకరించారు. పోలీసు బందోబస్తు చేశారు. అయిదుగురు reserve constables ఒక Sub-Inspector గారు వచ్చారు. వారు అక్కడ ఉండగానే కాంగ్రెసువారు వచ్చి దాడి చేస్తుంటే reserve constables అయిదు

గురు అడ్డం వచ్చారు. "మీకెందుకు, మీరెందుకు వెళ్ళుతున్నారు. వాళ్ళు ఏవో పాత పగలు తీర్చుకుంటారు." అని నేను వింటూ ఉండగా Sub-Inspector గారు అన్నారు. వాళ్ళు వచ్చి లైట్లు పగలగొట్టారు, దెబ్బలు కొట్టారు. చాలమందికి గాయాలు తగిలినాయి. ఆ రకంగా meeting fail అయిపోయింది. అవన్నీ Sub-Inspector గారి సమక్షంలో జరిగినాయి. రెండుసార్లు మేము చందుగొండ గ్రామంలో జరిగిన దురాగతాలు విచారించడానికి పోయివస్తూ ఉండగా మమ్ములను దెబ్బలుకొట్టడానికి ప్రయత్నం చేసినారు. నా ప్రక్కనున్న వారికి నలుగురికి మోచేతులమీద గాయాలు తగిలినాయి. అదేరోజు S.P. గారు వచ్చారు. వారికి చెప్పడం జరిగింది. ఇంత జరిగినప్పటికీ వాటిని విచారించడం గాని arrest చేయడంగాని జరగలేదు. దొంగకేసులుపెట్టి మా కార్యకర్తలు అందరినీ arrest చేయడం, కార్లుకూడ జప్తు చేసుకోవడం, ప్రచారంలో పని జరగకుండా చేయడం యివన్నీ దాదాపు 15 రోజులు సాగినాయి. చివరకు ఎన్నికలలో ప్రశాంతంగా ఉండి ప్రచారం చేసుకోలేనటువంటి పరిస్థితిలో సుందరయ్యగారి దగ్గరికి వెళ్ళి వారికి ఈ విషయాలు చెపితే వారు I.G.P. గారికి represent చేయడం జరిగింది. I. G. P. ఆపైన గట్టిగా క్రిందివారికి వ్రాశారో లేదో తెలియదు. మొత్తంమీద సుందరయ్యగారు 4 రోజులు అక్కడ ఉండడం వల్ల ఒక రకంగా ఎన్నికలలో పని చేసుకోగలిగాము. వీటన్నిటికి బహిరంగ విచారణ పెట్టినట్లయితే ఋజువుచేయడానికి సిద్ధంగా ఉన్నాము. సుందరయ్య గారి సమక్షంలోకూడ మాదన్నపేట, ద్వారకపేట గ్రామాలలో దెబ్బలు తగిలినాయి. వీటన్నిటిని త్రోసిపుచ్చడం బాగుండదు.

మా తాలూకాలో పాకాలచెరువు మాదన్నపేటచెరువు అని ఉన్నవి. ఈ చెరువులు కాకతీయుల కాలం నాటివి. కాలువలుకూడ ఆనాటివే. దాదాపు 15 వేల ఎకరాలు ఆ రెండు చెరువుల క్రిందనే సేద్యం అవుతున్నవి. ఇప్పటివరకు ఒక్క పైసాకూడ ఆ కాలవలగురించి ఖర్చు పెట్టలేదు. 1950 నుంచి ఆందోళన జరుగుతున్నది. 1953 లో పెద్ద conference జరిగింది. అప్పుడు Deputy Minister అయిన రాజలింగంగారుకూడ వచ్చారు. శ్రీ జె. వి. నరసింగరావుగారు ఇరిగేషన్ మినిష్టరుగా ఉన్నప్పుడు వారుకూడ అక్కడికి వచ్చారు. వారుకూడ ఆ విషయాన్నిచూసి వెంటనే మంజూరు చేస్తామని చెప్పారు. Crossing Canal గురించి రైతులందరు ఆందోళన చేశారు. Estimates కూడ తయారైనాయి. కాని యింతవరకు ఆ కాలువ పూర్తికాలేదు. వెడల్పు లేకపోవడంవల్ల నీళ్ళు సక్రమంగా రాకపోవడంవల్ల చివరలన్నీ ఎండిపోయి ప్రతి సంవత్సరం 4,5 వేల ఎకరాలలో పంట పండకపోవడం తలప్ మాల్ పంటలు చెడిపోవడం అనేది జరుగుతున్నది. ఈ విషయం మన రెవిన్యూ మంత్రిగారైన రామచంద్రారెడ్డి గారికి కూడ తెలుసు. వారుకూడ ఎన్నోసార్లు జె. వి. నరసింగరావుగారి దగ్గరకు వచ్చి చెప్పడం జరిగింది.

ఈ విషయాలన్నీ దృష్టిలో వుంచుకుని వెంటనే దానిని మంజూరు చేయడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను.

చివరిగా ఒక ముఖ్య విషయమును ప్రభుత్వ దృష్టికి తీసుకురావలయునను కుంటున్నాను. మైనర్ ఇరిగేషన్ పరియాస్కు సంబంధించి మల్టీపర్పస్ ప్రాజెక్టువుంది. దీనికై మొత్తం 27 లక్షల రూపాయల వరకు కేంద్రప్రభుత్వం మంజూరుచేసింది. ఈ అయిదేళ్లలోను పన్నెండు లక్షల కంటె ఎక్కువ దీని క్రింద ఖర్చు పెట్టడం జరగలేదు. ఇంకా పదిహేను లక్షల రూపాయిలు ఖర్చు కావలసి వుంది. ఇంత వరకు అక్కడ ఏ విధమైన సౌకర్యాలు జరుగలేదు. ఇళ్లు కట్టుకొనడానికి వంద రూపాయిలు యిస్తామున్నారు. వంద రూపాయిలు ఒక యింటిని పీకివేయడానికి సరిపోదని మనవి చేస్తున్నాను. ఈ మొత్తం ఏ మాత్రం సరిపోదు. అంతేగాక యీ మొత్తాన్ని కొత్త రూల్సు ప్రకారం రెండు దఫాలుగా మొదట అరవై, తరువాత నలభై రూపాయిలుగా యిస్తామంటున్నారు. నేను తెలియ జేసిన విషయాలను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం వెంటనే వారికి కావలసిన సౌకర్యాలను చేయడానికి పూనుకుంటుందని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

* *శ్రీ గంజి రామారావు ( గుడివాడ )* :— అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసం చాలా ఆశాజనకంగా వుందని చాలామంది సభ్యులు చెప్పారు. కాని, నిజానికి చాలా నిరుత్సాహముగా వున్నదని చెప్పక తప్పదు. ఈ నాడు వ్యవసాయ కార్మికుల పరిస్థితి చాలా దుర్భరముగా వున్నది. ఉద్యోగుల జీత భత్యములు ఏమాత్రము చాలడములేదు. కార్మికులు జీవించలేక సమ్మెలు చేయవలసి వస్తున్నది. ఇటువంటి పరిస్థితులకు పరిష్కార మార్గము చూపవలసిన గవర్నరుగారు తమ ప్రసంగములో ఎటువంటి పరిష్కార మార్గమును సూచించి వుండకపోవడము చాలా విచారకరమైన విషయమని మనవిచేస్తున్నాను.

రెండవ పంచవర్ష ప్రణాళిక ముగిసి, మూడవ ప్రణాళికలోనికి వెళ్లినాము. ప్రణాళికా కార్యక్రమాలు నిర్వహించుచున్న సమయములో ప్రభుత్వము అనేక చట్టములు చేయడం జరిగినది. కాని, ఆ చట్టములు ఆచరణలో ఏ విధంగా అమలు జరుగుతున్నవనేది ముఖ్యముగా గమనించవలసిన విషయము. వీటిలో ఒక్క చట్టము కూడ సరిగా, సక్రమంగా అమలు జరగడం లేదు. ఉదాహరణకు మద్యపాన నిషేధ చట్టమును తీసుకోండి. త్రాగుతూ వున్న వారిని త్రాగుతూ వున్న పోలీసులు పట్టుకొనడం, త్రాగుతూ వున్న జడ్జీలు వారికి శిక్ష విధించడం జరుగుతున్నది. ఈ దుర్భర పరిస్థితిని ప్రభుత్వం తొలగించాలి. అవసానదశలోనున్న వారికి, ఇంకా బ్రతుకుతాడేమోననే ఆశతో కొంచెం మద్యం యిస్తూ వుంటారు. అదే విధంగా ఎన్నికలలో కూడా, అవసానకాలం వచ్చిందనుకున్నారేమో తెలియదుగాని, ప్రజలను త్రాగించి ఓట్లు వేయించుకునే స్థితి గతి మన ప్రభుత్వానికి పట్టిందని చెప్పడానికి చింతిస్తున్నాను. ఈ చట్టం యీ విధంగా అమలు జరుగుతున్నది.

ఇటువంటిదే మరొక చట్టం వుంది. అది కౌలుదారీ చట్టం. ఇది రక్షణ చట్టంగా కాక, భక్షణ చట్టంగా తయారైంది. గవర్నరు గారి ఉపన్యాసంలో యిటువంటి వాటికేమీ పరిష్కారమార్గం సూచించలేదు. 'పంచవర్ష ప్రణాళికలు, ప్లానింగ్' అనడం తప్ప సరియైన విధానాలు మాత్రం వాటిని సాధించుటకు

అమలు జరుగుటలేదని యీ సందర్భములో తమ ద్వారా ప్రభుత్వమునకు నేను చెప్పదలచుకున్నాను. ప్రణాళికలు జయప్రదం కావాలంటే రెండు ప్రధానమైన విషయాలను ప్రభుత్వం గమనించాలి. ప్రణాళికల అములుకు ప్రజలు ఉత్సాహం చూపించాలి. అవి తమకు కూడుగుడ్డ నిస్తాయనే విశ్వాసం ప్రజలలో కలగాలి. దీనిని అములుజరిపే సిబ్బందికి కూడ వీటిపై ఉత్సాహం కలగాలి. ఈ రెండు చాలా ప్రధానమైన అంశాలు. దురదృష్టవశాత్తు అవే ప్రస్తుతం లోపించాయి. ఎందుకు యీ కార్యక్రమాలలో పాల్గొనాలి? అని అనుకుంటున్నారు ప్రజలు. ఆ వాతావరణాన్ని మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి.

ఎనిమిది లక్షల ఎకరాల బంజరు భూమిని పంచామని గవర్నరుగారు తమ ఉపన్యాసంలో తెలిపారు. అవి ఏ రకంగా పంచబడ్డాయో ఒక్కసారి గమనించ వలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆరేడు నెలల లోపల మొత్తం పంచివేయాలని ప్రభుత్వం చెప్పింది. పనిచేయలేదని అంటారేమోనని తహసిల్దారు గారు పంచినా, పంచకపోయినా మొత్తం భూమినంతా పంచేసినట్లుగా ప్రభుత్వా నికి లెక్కలు చూపించారు. తిరిగి 1-5-61 తరువాత బంజరు భూముల కిచ్చిన పట్టాలన్నీ రద్దు చేయమన్నారు. మళ్లీ మొత్తం రద్దు అయిపోయినట్లుగా తెలియబరుస్తున్నారు. కాని పెద్ద పెద్ద భూస్వాముల పట్టాలు వస్తున్నాయి. హైదరాబాదులో వున్న వారికి కైకలూరు తాలూకాలోని భూములకు పట్టాలు వచ్చినట్లుగా తెలుస్తున్నది. వెస్ట్ గోదావరి జిల్లాలోని రాజులు తను పాలేళ్ల పేరుతో 60, 70 ఎకరాలు కాజేయడం జరుగుతున్నది. ఈ పంపకం యీ విధంగా జరిగింది. పట్టాలు రద్దు అయిన తరువాత కూడ 8 లక్షల ఎకరాలు పంచినట్లుగా చెబుతున్నారంటే ప్రభుత్వానికి యీ విధమైన రిపోర్టులు ఎట్లా వస్తున్నాయో తెలియడం లేదు. పట్టాలు రద్దు అయినట్లు చెబుతున్నారుగాని, రద్దు కాలేదని నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఇంకొక రకమైన పరిస్థితులు కూడా యీనాడు గ్రామాలలో వున్నాయి. రుద్రపాక, పులికిడి, పిలవర్రు, బుడమేరు మొదలగు గ్రామాలలో జరుగుతున్న విషయాలను గూర్చి తెలియజేస్తాను. అక్కడ కొంతమంది రావణాసురులు వున్నారు. రైతులు పండించుకునే పంటలో సగానికి సగం వారు కాజేస్తున్నారు. అక్కడ ప్రభుత్వ అజమాయిషీ లేనేలేదు. అక్కడి జనం చెబుతున్న విషయాలు మీకు మనవి చేస్తాను. గారపాటి కనకయ్యగారనే షావుకారున్నారు. ఆయనకు ప్రభుత్వం వారు తుంగభద్ర నీరు యిచ్చిపంపిస్తున్నారట. అందుకుగాను వారికి రాయల్టీగా పండిన పంటలో సగం చెల్లించుకోవాలట. ఏమిటీ పద్ధతి? అని అడుగుతున్నారు. తహసీల్దారు, గ్రామ కరణం మొదలయినా ఉద్యోగులు అక్కడ ఏమిజేస్తున్నారు. ప్రజలను యీ విధంగా దోచుకుంటూ వుంటే వారేమి చేస్తున్నారు? ఇక, లాండ్ అక్విజిషన్ ఆక్టువుంది. ఇది ఎప్పుడో బ్రిటిషు వారి కాలములో తయారుచేయ బడినది, యిప్పుడు అమలు జరుపబడుతున్నది. ఆలస్యంగా అములు జరుగు తుండడం వలన ఆచరణలో అనేక చిక్కులు వస్తున్నవి. ఈ బాధ్యతను తీసుకొచ్చి జిల్లాపరిషత్తుల కిచ్చారు. వాటికి స్టాండింగ్ కమిటీలుంటాయి. జనరల్ బాడి వుంటుంది. ఇన్ని అంతస్థుల నుండి రావడంతో ఆచరణలో

చాలా ఆలస్యం జరుగుతున్నది. అందువలన పేదప్రజలకు ఇళ్లస్థలాలు వచ్చేవిధం కనబడడం లేదు.

బూములూరు అనే గ్రామములో 15 సంవత్సరాలుగా అవస్థపడి ఇళ్ల స్థలాలు సంపాదించుకున్నారు. ప్రభుత్వం ఆ భూస్వామికి కోర్టు ద్వారా డబ్బు చెల్లించింది. ఇంక రేపో మాపో వాటిని వారికి స్వాధీనం చేస్తారనగా కలెక్టరుగారు అమాంతంగా వాటిని యివ్వడానికి వీల్లేదని ఆర్డర్సు పాస్ చేయడానికి ప్రభుత్వానికి వ్రాశారు. ఈ విధంగా ఆచరణలో జరుగుతున్నది. రిపోర్టులో మాత్రం యిన్ని యిళ్లు యిచ్చాము, హరిజనుల కొరకు ఇంత ఖర్చు పెట్టాము అని చెబుతున్నారు. తరువాత, ఒక్కొక్కచోట కేటాయించిన డబ్బుకూడ ఖర్చుగాక లాప్స్ అయిపోవడం జరుగుతున్నది. ఈ విషయాలన్నీ ప్రభుత్వం తిరిగి శ్రద్ధగా ఆలోచించాలని, ఆచరణలో యీ కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతున్నాయో గమనించవలసిందిగాను కోరుతున్నాను. స్థలాల విషయం వున్నది. చిన్న జగిరాల అని ఒక గ్రామం వుంది. అక్కడ మెట్ట భూమి కావాలంటే ఉద్యోగస్తులు వ్రాశారు; కలెక్టరుగారు చూచి బాగుంది అన్నారు' పల్లం భూమి యిస్తే ఉత్పత్తి తగ్గిపోతుందని ఒక ప్రక్క చెబుతూకూడ మెట్ట పొలం యివ్వడానికి తయారయ్యారు. అందువల్ల బంజరు భూముల పంపకం విషయంలోను, ఇళ్ల స్థలాల విషయంలోను చాల అన్యాయం జరిగిందని మనవి చేస్తున్నాను.

పంచవర్ష ప్రణాళిక అమలు చేయడానికి ఉద్యోగస్తుల సహకారం కావాలి. కాని ఉద్యోగస్థులు చాల నిరుత్సాహ పడుతున్నారు. 1958 లో Pay scales మార్చారు. అవి సరిగా అమలు జరుగలేదు. తిరిగి 1961 లో రివిజన్ తెచ్చి పెట్టారు. అనేక రకాలైన యిబ్బందులున్నాయి. దీనివల్ల లాభం ఎంత అంటే - ఒక సంవత్సరం చేసిన ప్యూనుకు నెలకు 4 రూపాయలు ఎక్కువ వస్తోంది. 15 సంవత్సరాలు చేసిన peon కు ఏ విధమైన benefit లేని పరిస్థితి వున్నది. L. D. C. ల విషయంలోకూడ ఒక సంవత్సరం చేసిన వారికి 8 రూపాయలు వస్తోంది. 5 ఏండ్లు చేసిన వారికి 8 రూపాయలు వస్తోంది. 15 ఏండ్లు చేసిన వారికి ఏమీ లేని పరిస్థితి వున్నది. ప్రభుత్వం వారు అదనంగా యిచ్చినది సంవత్సరంలో 12 రోజుల కూరగాయలకు సరిపోయే పరిస్థితి వున్నది. U. D. C's విషయంకూడ అట్లాగే వున్నది. ప్రమోషనుల విషయంలోగాని, జీతభత్యాల విషయంలోగాని - వారికి ఉత్సాహం కలిగేటట్లు చేయడంలేదు. 1935 ఆ ప్రాంతంలో ఉద్యోగికి 30 రూపాయల జీతం మాత్రం వున్నది. అతను 25 రూపాయలు పెట్టితే 10 బస్తాల ధాన్యం వచ్చేది. ఈనాడు 3 నెలల జీతం పెట్టినా 10 బస్తాలు రాని పరిస్థితి వున్నది. ఇటువంటి పరిస్థితులలో మనం ఉద్యోగస్థుల సహకారాన్ని పేక్షిస్తున్నాము. అందువల్ల వీరి పరిస్థితులు బాగు చేయడం అవసరమని మనవి చేస్తున్నాను.

*(Mr. Speaker in the Chair)*

*శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ):—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం ఆశాజనకంగా లేదని ప్రతి పక్షసభ్యులు విమర్శించడం జరిగింది. ప్రతి పక్షం

వారు చెప్పినది సదుద్దేశంతో చెప్పలేదని తోసేయకుండా, సహనభావంతో సముచితమైన చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను. నేను యిప్పుడు పూర్తి ప్రసంగంలోకి దిగకుండా కొన్ని విషయాలు మాత్రం చెబుతాను. మా తాతల కాలముంచీ రాయలసీమలో కరువు అని మాట్లాడడం జరుగుతోంది. సభ నాయకులు, ముఖ్య మంత్రిగారు యీ విషయం చాల దఫాలు మాట్లాడేవుంటారనుకోంటున్నాను. 3 ఏండ్ల కొక దఫా సభ్యులు, ప్రతి పక్ష సభ్యులు అంతా రాయలసీమ కరువు గురించి మాట్లాడడం, తాత్కాలికంగా అక్కడ వుండే ప్రజలు చావకుండా గంజి పోయడం జరుగుతూనేవుంది. మా తాతల కాలం నాడు కరువుతో చచ్చారు. మేము కరువుతో బాధపడుతున్నాము, మా సంతతి కూడ కరువుతో బాధ పడవలసి వుంటుందేమోననే ప్రశ్న ఉదయిస్తున్నది. కరువు నివారణకు శాశ్వతమైన కార్యక్రమం ఏదీ కనబడడం లేదు. రాయలసీమలో తుంగభద్ర ఎగువ కాల్వ గురించి పూర్వం నుంచి వింటున్నాము. ఆ కాల్వ ఎప్పుడు ముగుస్తుందో, మేము మా పిల్లలు చూస్తామో లేదోననే అనుమానం కలుగుతున్నది. ప్రారంభించడం, నిలుపుచేయడం జరిగింది. తుంగభద్ర ఎగువ కాల్వ పని పూర్తి అయితే లక్షా ఇరువది వేల ఎకరాలు మాత్రమే సాగు క్రిందకు వస్తుంది. దీనితో కరువు నివారణయ్యే అవకాశం లేదు. రాయలసీమలో కరువు పోవాలంటే యింకా చాలా చేయాలి. అనంతపురం జిల్లాలో నూటికి 80 వంతుల భూమి ఎర్ర నేల అక్కడ బావులు త్రవ్విస్తే నీరు రావడానికి అవకాశం వుంది. వర్షాలు లేనందువల్ల జలపాతం క్రమేపీ తగ్గి పోతున్నది. రాయలసీమలో అనంతపురం జిల్లా ఎడారిగా మారిపోతుందనే భయం కూడ ప్రజల్లో లేక పోలేదు. పెద్దెత్తున ఒక well sinking Scheme అట్టి ఏర్పాటు చేసి power తో 1000, 500 అడుగుల లోతు నుంచి పాతాళగంగను తెచ్చి పొలాలకు అందజేస్తేనేగాని క్షామ నివారణకు అస్కారం లేదు. కాబట్టి అట్టి Well Project Scheme వెంటనే తీసుకొని విరివిగా బావులు త్రవ్వించి power dirlls తో విద్యుచ్ఛక్తి సహాయంతో నీటిని తెచ్చి రైతులకు అందజేయాలి. ఇందుకయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలి. ప్రాజెక్టులు నిర్మించి నప్పుడు కొన్ని సంవత్సరాలపాటు నీటి తీరువ వసూలు చేసే పద్ధతిలోనే, యీ Wells Project Scheme ద్వారా నీరు సప్లయి చేసినప్పుడు కొన్ని సంవత్సరాలు నీటి పన్ను వసూలు చేసుకోవచ్చును.

అనంతపురం జిల్లాలో 3 సంవత్సరాల కొకసారి కరువు వచ్చేది. ఇప్పుడు 4 సంవత్సరాలు వరుసగా కరువు వచ్చినది. దీని నుంచి ఎట్లా బయటపడగలమని ప్రజలు చాల ఆందోళన చెందుతున్నారు. చాల గ్రామాలలోని ప్రజలు చిన్న మధ్యరకం రైతాంగం 100, 150 కుటుంబాల వారు కరువు బాధ పడలేక మైసూరు స్టేటులోకి పోయి జీవిస్తున్నారు. ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. ఇక ముందైన తీసుకుంటారనే ఆశలేదు. నిరాశ కాకుండా, తుంగభద్ర ఎగువ కాల్వను వెంటనే ప్రారంభించి పూర్తిచేస్తూ, క్రమబద్ధంగా యీ Wells Project Scheme తీసుకొని అమలు చేసినట్లయితే జీవించడానికి అవకాశాలుంటాయి.

అనంతపురం జిల్లా పారిశ్రామికంగా కూడ అభివృద్ధి కావడానికి అవకాశం వుంది. అక్కడ ప్రత్తి ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. నూలు మిల్లులు

ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ సమస్య నివారణ చేయవచ్చు వారి ఆర్థిక స్తోమతు పెంచడానికీ, కరువు నివారణకూ అవకాశాలున్నాయి. అనంతపురం జిల్లాలో ఒక సిండికేటు ఏర్పాటు చేసి రాయగిరి, పెనుకొండ, రాంపురం మున్నగు బంగారు గనులకు, పేరూరు మున్నగు రాతి గనులను ఉపయోగించ వచ్చు. రాయల చెరువు, గుట్టూరు దగ్గర ఒక సిమెంటు ఫ్యాక్టరీ స్థాపించడానికి అవసరమైన రాతి గనులున్నాయి. అనంతపురం జిల్లాలో కరువు నివారణకు యీ రెండు పథకాలను తీసుకొని, వ్యవసాయకం గాను, పారిశ్రామికం గాను కూడ అభివృద్ధి చేసినప్పుడే కరువు శాశ్వత నివారణ జరగడానికి ఆస్కారం వుంటుందని మనవి చేస్తున్నాను. నాలుగు సంవత్సరాల నుంచి వరుసగా కరువు వస్తోంది. శిస్తు రెమిషన్ ఇవ్వడం లేదు. వాయిదా వేయడం మాత్రం జరుగుతోంది. నాలుగైదు సంవత్సరాలుగా వరుసగా వాయిదా అసెస్సులన్నీ ఇపుడు వసూలు చేస్తున్నారు. ఒక వైపు శిస్తు రెమిషన్ ఇవ్వాలని కోరుతూంటే నాలుగైదు సంవత్సరాల నుంచి పోస్టుపోన్ చేసిన సెస్సులను వసూలు చేయ డానికి ఉత్తరువులు జారీ చేస్తూంటే హాస్యాస్పదంగా ఉంది. కనుక ప్రభుత్వం వెంటనే ఈ బకాయి పడిన సెస్సులను వెంటనే రద్దు చేయవలసిందని నేను మనవి చేస్తున్నాను. జీవనభృతి అప్పులని ఇది వరకు ఇచ్చారు. వారందరు పేదవారు. సంవత్సరం క్రితమే గ్రామాలను వదలి వెళ్లారు. జీవించడానికే వీలులేని పరిస్థితిలో వారున్నారు. వారి నుంచి బకాయిలు వసూలు చేయడానికి వీలులేదు. అందుచేత ఈ జీవనభృతి అప్పులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అగ్రికల్చర్ ఇంప్రూవ్‌మెంట్ యాక్టు క్రింద అనేక లోన్సు ఇచ్చారు. ఏ కొద్ది మందో తప్ప అనేక మంది బావి కారణాలవల్ల ఏపని చేయలేకుండా పోయారు; పని మిగులుగా ఉండిపోయింది. వర్షాలు వచ్చిన తరువాత పంటలు పండితే పనులు ముగించుకోవచ్చుననే అభిప్రాయంతో వారు కుటుంబ ఖర్చులకు ఆ డబ్బును వాడుకోవడం జరిగింది. మూడు నాలుగు సంవత్సరాల నుంచి వసూలు చేయకుండ అగ్రికల్చర్ ఇంప్రువ్‌మేంట్ యాక్టు క్రింద ఇచ్చిన లోన్సు ఇపుడు recover చేయాలని summary orders వేసి జప్తులు చేస్తున్నారు. ఉరవ కొండ నియోజకవర్గంలోని కొట్టాలపల్లి బట్టా రంగప్ప అనే రైతు రు 5,000 లు అప్పుగా తీసుకుంటే పని పూర్తి చేయలేదని ఆయనపై summary recovery orders వేసి జప్తులు చేయడం జరిగింది. అదే రకంగా లచ్చవరం గ్రామంలో ఒక రైతు రు 5,000 లను అప్పుగా తీసుకున్నాడు. దీనిని వసూలు చేయడానికి జప్తులు చేయడానికి ఉత్తరువులు కలెక్టరు గారు ఇచ్చారు. ఆ ముదాల గ్రామంలో గుర్రం శ్రీ రాములు అనే ఆయన నుంచి రు. 5,000 లను వసూలు చేయడానికి ఆర్డర్లు ఇచ్చారు. కరువు కాలంలో అయిదు సంవత్సరాలనుంచి బ్రతకడానికి కష్టంగా వుంటూంటే, ఎలా బ్రతకాలా అని ఆలోచిస్తున్న రోజులలో రైతాంగాన్ని ఈ విధంగా కష్టపెట్టడం సరియైనదికాదని ప్రభుత్వానికి తెలియజేస్తూ వెంటనే జిల్లా కలెక్టరు గారికి summary recovery orders రద్దుచేసి పంటలు పండేకాలంలో వసూలు చేయడానికి ఉత్తరువులు జారీ చేస్తారని ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. కరువు కాలంలో రోడ్ల నిర్మాణానికై పంచాయతీసమితులకు జిల్లా పరిషత్తులకుకొన్ని ఉత్తరువులు ఇచ్చారు.

కొద్ది డబ్బుతో రోడ్లు ప్రారంభించారు. కొన్ని మైళ్ల రోడ్లు వేయగలిగారు. మట్టిరోడ్డు వేయగలిగారు. కంకర consolidation కు ప్రభుత్వం అనుమతించలేదు. లక్షలు ఖర్చుచేసి కంకరను స్టాకుచేసినా, మరల కరువు వచ్చేవరకు consolidation చేయకూడదనో, ఏమో, ప్రభుత్వం consolidation కు ఉత్తరువులు ఇవ్వలేదు. ఇది ఆలోచనచేస్తే నష్టం వస్తోంది. మూడింట రెండు వంతులు collections చేసి stock చేసి consolidation చేయకుండావుంటే బ్రహ్మాండమైన నష్టం వస్తుంది. ఇందుకు సంబంధించి పంచాయతీ సమితులకు consolidation ఉత్తరువులు ఇవ్వకుండా వుంటే అంతా వృధా అయిపోయే ప్రమాదంవుంది. వృధాకాకుండా పోవాలంటే consolidation కు పర్మిషన్ ఇవ్వాలని మనవి చేస్తున్నాను. మధ్యపాన నిషేదం గురించి మాట్లాడాలంటే చాల బాధగా ఉంది. దానిని ఎందుకు అమలు పరిచారు, దానివల్ల ఎవరు బాగుపడుతున్నారని ఆలోచిస్తే ఇది నామకార్థంఉందని తెలుతుంది. ప్రతి ఒక్కరికి ఈ విషయం తెలుసు; సభాధ్యక్షులకు, ముఖ్యమంత్రులకు కూడా తెలుసు. ఇంతకు పూర్వం ఎవరో కొద్ది మంది అలవాటు పడి వుండేవారు. ఈ నాడు అది ఒక cottage industry గా తయారైనది. ప్రతి గ్రామంలోను పిల్లలు మొదలు పెద్దలు వరకు త్రాగడం నేర్చుకున్నారు. ఇది ఒక వ్యాపారం అయి రౌడీలు లక్షల కొద్ది డబ్బు సంపాదించుకుంటున్నారు. ఖర్చు ఆదాయం అనే దృష్టితో కాకుండా, ఇట్టి పరిస్థితులలో మన సంతతి ఎట్లా తయారు అవుతుందో ఆలోచించాలి. రాబోయే సంతతివారు బలహీనులు, నిర్వర్యులు అయిపోయే ప్రమాదం ఉంది. ఈ చట్టంవల్ల ప్రజలకు ఆత్మ వినాశనం జరుగుతున్నది. ప్రొహిబిషన్‌ను extend చేస్తారని తెలుస్తున్నది. Extend చేయకుండా రద్దుచేస్తే బాగుంటుందని నా అభిప్రాయము. బ్రహ్మాండమైన ఆదాయంకూడా ప్రభుత్వానికి వస్తుంది. ఆరోగ్య దృష్ట్యా చూస్తే, కల్లులో విటామినులున్నాయని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. కల్లును త్రాగితే ఆరోగ్యం బాగు పడుతుందని చెబుతున్నారు. మేలుచేసే కల్లును నిషేధించి నష్టాన్ని కలిగించే illicit arrack ను ప్రోత్సహిస్తున్నట్లున్నది. దానివల్లన ఎంతో ఆదాయం నష్టం వస్తోంది. ఆ లోటును పూడ్చడానికి మరల taxation వేయవలసి వస్తోంది? మద్యపాననిషేధాన్ని రద్దుచేసి ఇదివరకు మాదిరి వ్యవహరిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

*శ్రీ జి. సి. కొండయ్య (నెల్లూరు):— అధ్యక్షా, గవర్నరు గారి అడ్రెసు ప్రభుత్వ పాలసీయా, లేక కేవలం చిత్తు పత్రంగా వుండేదేనా ఈ అడ్రెసు అనే విమర్శ వినిపిస్తోంది. ఈ వేళ ప్రత్యేకంగా గవర్నరుగారి అడ్రెసు పాలసీగా ఉండ నక్కరలేదని అభిప్రాయపడుతున్నాను. అయిదు సంవత్సరాలకు ఒకసారి ఎలక్షన్లు జరిగినంత మాత్రంచేత అధికారంలోని పార్టీ మారకుండా వున్నపుడు ప్రత్యేకమైన పాలసీ చేసుకోవలసిన అవసరం ఉండదని నా అభిప్రాయం. ఈ అయిదు సంవత్సరాలుగా సాగుతూ వచ్చిన ప్రభుత్వ కార్యకలాపాలు వెనుక ఒక పాలసీ ఉన్నది. దానిని అధికారానికి వచ్చిన పార్టీ అమలు చేయడానికే గవర్నరు గారి అడ్రెసు ఉద్దేశించబడిందని నేను అనుకుంటున్నాను. బంజరు భూముల పంపకం, హరిజనుల ఇండ్ల స్థలాలు, ప్రొహిబిషన్ మొదలైన వివరాలు ఇందులో లేవని అవి కూడా వుంటే బాగుంటుందని కొంతమంది సభ్యులు అభిప్రాయపడుతున్నారు. అటువంటి వివరాలను చేర్చడం సులభమేకాని ఒక పాలసీ outline గా చేసిన ఈ

అడ్రెసులో అవి అన్నీ ఉండవలసిన అవసరంలేదని అభిప్రాయ పడుతున్నాను. కొన్ని ప్రధానమైన సమస్యలు ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నయి. వీటి విషయం ఇందులో ప్రస్తావించ నందువల్ల ఆ సమస్యలకు పరిష్కార మార్గం ఆలోచించ లేదని కొంత మంది విమర్శిస్తున్నారు. యన్. జీ. వోల విషయం చెప్పారు. వారి డి. ఏ. ను జీతంతో కలిపి రు. 5 లు పెంచితే బాగుంటుందనే అభిప్రాయం ప్రకటించారు. ప్రభుత్వం ఈ విషయం కూడా తప్పకుండా ఆలోచిస్తుంది. ఎన్నికలు తరువాత వచ్చే నూతన ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారం చేస్తుందని ఎన్నికల ముందు ప్రకటన చేశారు. ఇందులో ప్రస్తావించనంత మాత్రంచేత ఆ సమస్యను ప్రభుత్వం వదలి పెట్టిందని, నిర్లక్ష్యం చేసినదని ప్రతి పక్షం మాత్రమే ఆ సమస్య పరిష్కారం చేయడానికి ఆదుర్దా చూపుతోందని చెప్పడం ప్రచారం చేసుకోడానికి మాత్రమే ఉదహరిస్తున్నారేమో కాని ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేయడంలేదని అభిప్రాయ పడుతున్నాను. ఈ సమస్య సుముఖంగా పరిష్కారం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని అభిప్రాయ పడుతున్నాను. గ్రామోద్యోగుల సమస్య ఈ నాటిది కాదు. నాలుగైదు సంవత్సరాలుగా ఉంటోంది. ఇదివరలో సమ్మె జరగడం, ఆందోళన జరగటం, పరిష్కారానికి ప్రయత్నం చేసినా సమస్య అపరిష్కృతంగానే నిలచి పోవడం, మరల ఆందోళన-ఇవన్నీ జరుగుతున్నాయి. ఈ మధ్య సుప్రీం కోర్టు వారు ఇచ్చిన తీర్పు దృష్ట్యా గ్రామోద్యోగులకు ఉద్యోగాలు శాశ్వతంగా వారసత్వంగా ఉండడానికి వీలులేదని తీర్పు ఇచ్చారు. ఆ అభిప్రాయంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఒప్పుకోవలసి ఉంటుందా; ఒప్పుకుంటే ఉద్యోగులను నిర్ణయించే పద్ధతి ఏమిటి, జీతాలు ఏకరంగా ఉండాలి అనేది దీర్ఘ సమస్య. దీనిని తాత్కాలికంగా పరిష్కారం చేయడమా లేక శాశ్వతంగా యీ సమస్య పరిష్కారం చేసే టప్పుడు ప్రభుత్వం అనుసరించవలసిన పద్ధతి ఏమిటి? జీతాల విషయంలో ప్రభుత్వం ఒక స్కేలు చేసి దానికి ఉండవలసిన విధులను దాని పరిశీలను చూడవలసి ఉన్నది. ఈ విషయం గవర్నరుగారి యడ్రెసులో మెన్షను చేయనంత మాత్రం చేత పరిష్కారం చేయడం నిర్లక్ష్యం చేస్తారని కాదు, ప్రభుత్వం దీనిని వివరంగా ఆలోచించి పరిష్కారం చేస్తారని అభిప్రాయ పడుతున్నాను. ఆ విధముగా చేయాలని కోరుతున్నాను. ప్రొహిబిషను పాలసీ గురించి చెబుతూ కల్లు త్రాగుటకు ఎలక్షను రాజకీయులకు ముడిపెట్టారు. నా నియోజకవర్గంలో జరిగిన అనుభవాలు చెబుతున్నాను. ఇందులో ఏ పార్టీకి మినహాయింపు లేదు. ఈ రోజున కాంగ్రెసు అధికారంలో ఉన్నది. రేపు ఇంకొక పార్టీవారు కావచ్చు. వ్యభిచారం, ఖూనీలు చేయడం, నిషాచేయడం యివి తప్పులని, నేరాలుగా పరిగణించారు. ఇవి జరగకుండా చేయడం కొరకు ప్రయత్నం చేస్తాం. ప్రయత్నలోనే అనేక రకాలైన నష్టాలకు దారి తీయవచ్చు. లోపాలను సర్దుబాటు చేసి ఖచ్చితంగా అమలు జరపడానికి మార్గాలున్నాయా అని ఆలోచించడం ఒక పాలసే. ఎలానూ దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి కాబట్టి, ఖూనీలు ఎలానూ చేసుకుంటూ ఉన్నారు కాబట్టి ఉరి శిక్షలు తీసివేసి హత్యలు చేసుకో వలసినదిగా ప్రోత్సహించడం ఒక పాలసీ కాదు కదా! ఎలానూ త్రాగుతున్నారు కాబట్టి, దానిని అమలు పరచడం సాధ్యంకాకుండా పోతున్నది కాబట్టి త్రాగమని

ప్రోత్సహించడం ఒక పాలసీ, దీనిని పకడ్బందీ చేసి లూప్ హూల్స్ లేకుండా చేసి ఖచ్చితంగా అమలు పరచడం ఒక పాలసీ, ఒక ప్రాంతంలో విఫలమైనది కాబట్టి కొంతమంది మనుష్యులు తమ స్వార్థానికి వినియోగించారు కాబట్టి ఎత్తేస్తే పోతుందనడం సరియైనది కాదని నేను భావిస్తున్నాను. నైతిక ధర్మాలు కేవలం చట్టంద్వారా అమలు పరచడం సాధ్యం కాదనడం ఇది మానవ ప్రవర్తనకు సంబంధించినది, నైతిక ధర్మం విషయం అవును, కాదు అని నిర్ణయించడం కష్టం అని నా అభిప్రాయం ఇటువంటి అవినీతిని, నిషాతో కూడిన దానిని నిర్మూలించే చట్టాన్ని ప్రతి పక్షం ప్రభుత్వ పక్షంలోని వారందరం కలిసి అమలు పరచడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ఇది కొన్ని ప్రాంతాలలో విఫలమయి పోయింది కాబట్టి రద్దు చేయాలనడం సరియైనది కాదని అభిప్రాయపడు తున్నాను. నదీ జలాల వివాదం గురించి అనేక అభిప్రాయాలను ప్రకటిస్తున్నారు. ప్రభుత్వం నీటి విషయంలో మన హక్కులను జారవిడిచి మనకు నష్టం వచ్చేటట్లు చేస్తుందనే అభిప్రాయం కొంతమంది మిత్రులు వెల్లడించారు. ఇది సరియైనది కాదని అభిప్రాయ పడుతున్నాను. 1951 వ సంవత్సరపు అగ్రిమెంటు మీద ఆధారపడిన పరిష్కారం ఏది కుదిరినా దాని మీద పునాదిగా మాట్లాడితే ఆంధ్ర దేశానికిగల నీటి హక్కులకు నష్టం రాదని ఒక అభిప్రాయం ఉంది. 1951 సంవత్సరపు అగ్రిమెంటును యీ ప్రభుత్వం వదులు కుంటుందని, వదలిపెట్టేసినదని చెప్పడానికి ఆధారం లేదు. కేవలం ప్రచారం కొరకు చెప్పవచ్చు. ఇప్పుడు ముఖ్యమంత్రుల సమావేశం జరుగుతుంది కాబట్టి సమావేశానికి ముందు మైసూరు ముఖ్యమంత్రి తదితరులు గతంలో ఉన్న అగ్రిమెంటుకు సంబంధం లేదని ప్రకటించారు. కాబట్టి అగ్రిమెంటుకు ఉంటేనే ముఖ్యమంత్రుల సమావేశానికి వస్తామని ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించ లేదని యీ విషయాలు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందనే భయాన్ని వ్యక్తం చేశారు. అంతర్ రాష్ట్రీయ నదులలోని నీటిలో వాటా కావాలని మనం ప్రయత్నం చేస్తున్నట్లే యితర రాష్ట్రాలు చేస్తున్నాయి. ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం కేవలం మన రాష్ట్రాన్ని మాత్రమే మోసము చేసి యితర రాష్ట్రాలను భుజాన వేసుకొని వాటికి లాభం కలుగజేస్తుందనే భయానికి కొన్ని కారణాలు సూచించారు. కేంద్ర ప్రభుత్వం యీ విషయంలో పాల్గొనకుండా పరిష్కారం కావడం సాధ్యం కాదనుకుంటాను. కొన్ని రాష్ట్రాలకు సంబంధించిన విషయాలు కాబట్టి ఆ రాష్ట్రాలంతా కలిసి ఒక డిస్ప్యూట్ వచ్చినప్పుడు రాష్ట్రాలను సమన్వయం చేసే పద్ధతిని కేంద్రప్రభుత్వం పాల్గొని దీనిని పరిష్కారం చేయడం సరియైనదని అభిప్రాయ పడుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ఒక రాష్ట్రానికి పక్షపాతంగా ఉంది. మరొక రాష్ట్రాపు హక్కులకు నష్టదాయకంగా ప్రవర్తించి నప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం వాటిని రక్షించడానికి తప్పకుండా పోట్లాడ వలసి ఉంటుంది. పోట్లాడ గలుగుతుందని అభిప్రాయ పడుతున్నాను. పోట్లాడ వలసినదని చెబు తున్నాను. 1951 వ సంవత్సరపు అగ్రిమెంటును పదే పదే ప్రస్తావించలేదు. కాబట్టి ఆ అగ్రిమెంటుకు మన ప్రభుత్వం తిలోదకాలు యిస్తుందని భయపడ వలసిన అవసరం లేదని అభిప్రాయ పడుతున్నాను. మనకు పటుత్వంగల ముఖ్యమంత్రి ఉన్నారు. ఇరిగేషను మంత్రికూడా చాలా డ్రైవ్, డైనమిజమ్

ఉన్నమంత్రి పీరిద్దరు ఆంధ్రయొక్క నీటి హక్కులు కోల్పోయేటట్లు ప్రవర్తిస్తారని నమ్మలేను. గతంలో జరిగిన అగ్రిమెంటువల్ల మనకు వచ్చే లాభాలను పోకుండా తప్పకుండా కృషి చేయగలరని, సందేహ పడవలసిన అవసరం లేదని అభిప్రాయ పడుతున్నాను. ఎలక్షన్లలో ప్రజాస్వామ్యం దెబ్బ తిన్నదంటూ ప్రతి పక్షంలోని మిత్రులు చాల ఘటనలను వివరించారు. మీటింగు పెట్టుకునే అవకాశం కొన్ని ప్రాంతాలలో లేకపోయిందని, రాళ్లవర్షమురిపించారనే, మీటింగు ప్రశాంతంగా జరగడానికి వీలు లేకుండా పోలీసులు అధికార పార్టీవారి మద్దతుతో చేశారని చెప్పారు. ఎక్కడ జరిగినా పార్టీనాయకుల బాధ్యతతో జరిగి ఉందని అభిప్రాయ పడలేక పోతున్నాను. నెల్లూరు నియోజక వర్గంలో నేను కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా నిలబడినప్పుడు అధికారంలో ఉన్నది కాంగ్రెసు పార్టీ కాదేమో కమ్యూనిస్టు పార్టీ యేమోనని ప్రజలంతా అభిప్రాయ పడ్డారు. దీనికి కమ్యూనిస్టు పార్టీ నాయకులను అనలేను. కమ్యూనిస్టు పార్టీ నాయకులు వారి సహచరులు సభ్యులు చేస్తున్న అరాచక చర్యలను అరికట్టలేక పోవడం వల్ల నేను కమ్యూనిస్టు పార్టీ తన పార్టీ సభ్యులను, సమర్థించే ప్రజలను అదుపులో పెట్టుకోలేని స్థితిలో ఉందేమోనని అభిప్రాయ పడుతున్నాను. కొన్ని ప్రాంతాలలో పార్టీల అనుచరులు తప్పుగా ప్రవర్తిస్తే పార్టీ పాలసి సరియైనది కాదను కోడానికి ఆధారాలు లేవు. డెమోక్రసీ నాశనం అయిపోతున్నదని కమ్యూనిస్టుపార్టీ బాధపడడం విచిత్రమైన విషయము. దేశంలో మల్టీ పార్టీ డెమోక్రసీని ప్రవేశపెట్టి డెమోక్రసీలో నమ్మకం లేని పార్టీలకు ఎన్నికలలో అవకాశం యిచ్చింది కాంగ్రెసు పార్టీ. ఈ విషయం కాదనలేము. వయోజన వోటింగు హక్కుయిచ్చి ప్రజాస్వామ్యంలో ఆ నమ్మకం లేని పార్టీలనుకూడ ఎన్నికలలో పాల్గొన డానికి అవకాశం యిచ్చింది కాంగ్రెసు పార్టీ, కాంగ్రెసుపార్టీ రాజకీయ ధ్యేయం ప్రజాస్వామ్యంమీద ఆధార పడినది కనుక అటువంటి అవకాశాలు పౌరహక్కులను కలుగ జేసినది. కమ్యూనిస్టు పార్టీ ప్రచారం కోసం చెబుతున్నారు. భారత దేశంలోని కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ కమ్యూనిస్టు విధానంతో సంబంధం లేదని ప్రకటించలేదు. కమ్యూనిస్టు పార్టీ అధికారానికి వచ్చిన ఏ దేశంలోనైనా మల్టీ పార్టీ డెమోక్రసీని అంగీ రించరు. యితర పార్టీలకు అవకాశం యివ్వడానికి అంగీకరించరు. ఇది దాచి పెట్టుకోవలసిన అవసరంలేదు. అది సరియైన పద్ధతి అని వారు నమ్ముతున్నారు. ఆ నమ్మకాన్నే విశ్వాసంగా భావిస్తున్నారు. కాని యీ దేశంలో కాంగ్రెసు పార్టీ ప్రవర్తనవల్ల డెమాక్రసీ భంగపడుతుందని బాధపడుతున్నారు. డెమాక్రసీద్వారా తాము అధికారంలోకి రావడానికి వీలులేదని భయపడడం, డెమాక్రసీకి భంగం కలుగుతుందని భయపడడం అర్థంలేని విషయమని అభిప్రాయ పడుతున్నాను. ప్రత్యేకంగా మీటింగులు చెడగొట్టారని చెప్పారు. నెల్లూరులో కాంగ్రెసు పార్టీ గెల్చిన తరువాత రెండు మీటింగులు మినహా అంతకుముందు నెల రోజుల కార్యక్రమంలో ఒక మీటింగయినా సరే ఎన్క్వయిరీ చేయించండి, కమ్యూనిస్టు పార్టీ చెడగొట్టకుండా కమ్యూనిస్టు పార్టీ దౌర్జన్యం లేకుండా వారు లైట్లు పగుల గొట్టకుండా కమ్యూనిసు పార్టీ వారు త్రాగివచ్చి కత్తి తీసుకొకి నన్ను పొడవ డానికి ప్రయత్నం చేయకుండా వేదిక పైకి వచ్చి మాటాడడానికి వీలు లేదని చేతులు పట్టుకుని నన్ను బయటకు లాగకూండా జరిగిందా అని అడుగుతున్నాను.

ఎవరు దీనికి బాధ్యులు అని అడుగుతున్నాను. దీనిని కూడ enquiry చేయమని చెపుతున్నాను. కమ్యూనిష్టు పార్టీ దానిని ఒక పాలసీగా పెట్టి meetings చెడగొట్టమని చెప్పినదని ఆరోపించడంలేదు. కాని అది ఎందుకు జరిగినదో ఆలోచించాలి అని కోరుతున్నాను. వారి Policy గా స్వీకరించారేమో అని అడుగు తున్నాను. కల్లు, సారాయి కావలసివస్తే కమ్యూనిష్టుపార్టీకే వోటు వేయండి అని సీసాలలో నీరుపోసి బహిరంగంగా ఊరేగింపులు, నినాదాలు ఇచ్చారు. కాంగ్రెసు జెండాలు కట్టుకొన్న ఇండ్లముందు నిలబడి ఇద్దరికి వేషాలు వేసి-ఒకరికి భర్త వేషం ఇంకొకరికి భార్యవేషము వేసి— భర్త కాంగ్రెసుకు వోటు ఇస్తాను అని చెపుతూవుంటే భార్య వేషము వేసుకొన్నఆమె కాంగ్రెసుకు ఓటు ఇస్తే చీపురు కట్ట, చెప్పు పుచ్చుకొని కొడతాను" అని ప్రదర్శనలు సాగించారు. కాంగ్రెసు జెండా కట్టుకోడానికి హక్కులేదా. ఈ అరాచక చర్యలకు training కమ్యూనిష్టుపార్టీ ఇచ్చి ఇవి చేయించిందని అనను కాని కొన్ని ప్రాంతాల్లో ఆ పార్టీలకు support చేసేవారు హద్దులు లేకుండా ప్రవర్తించినందువల్ల జరిగినాయి. నెల్లూరు పట్టణములో ఒక అభిప్రాయము సర్వవ్యాప్తమై వున్నది. పోలీసులు కమ్యూనిష్టు దౌర్జన్యాలకు భయపడి కమ్యూనిష్టులమీద చర్య తీసుకోరనే అభిప్రాయంవుంది. అది నా అభిప్రాయం కాకపోవచ్చు కమ్యూనిష్టు పార్టీని అంతవరకు support చేస్తున్న ఒకఅతను మనస్సుమార్చుకొని కాంగ్రెసు జెండాను తన ఇంటిమీద కడితే నూరుమంది రాత్రివేళ అతని ఇంటికి వెళ్ళి నిద్రపోతున్న మనిషినిలేపి, ఒక అరమైలుదూరం తీసుకొనివెళ్ళి చితకగొట్టి వెళ్ళిపోయారు. ఇది పోలీసువారికి రిపోర్టుచేశాము, వారికి సాధ్యముకాదని వారుచెప్పారు, ఒకవైపున గందరగోళంవుంది జిల్లాఅంతా మేము చూసుకోవలసి వుంటుంది. ఇది అంతా వారికి సాధ్యముకాదని అన్నారు. అంతమాత్రముచేతనే కమ్యూనిష్టుపార్టీకి మద్దతుఇచ్చారనిఅనడము లేదు. కాని కొన్నిప్రాంతాలలో పోలీసువారి అసమర్థత వుండవచ్చు. అధికముగా దౌర్జన్యచర్యలున్నపుడు, ప్రజలంతా ఆవేశపరులై వీధులలోకి వస్తున్నపుడు వారిని ఎదుర్కొనడము సాధ్యముకాక పోలీసువారు control చేయలేకపోవచ్చు. అంతమాత్రముచేత ఒక పార్టీకిమద్దతు ఇచ్చారని అనడము లేదు కమ్యూనిష్టు పార్టీకి భయపడి పోలీసులు వారిమీద చర్యతీసుకొనరు అనేది సర్వత్రావున్న అభిప్రాయం. Enquirycommittee వేయమని కొంతమంది చెబుతున్నారు. వేస్తే ఎక్కడెక్కడ ఏమి జరిగినవీ సంపూర్ణముగా enquiry చేయాలని చెపుతున్నాను. కాని చిన్నచిన్న విషయాలుకాబట్టి అసలుకమిటీ అవసరములేదనే నా అభిప్రాయము.

* శ్రీ సి. బాలిరెడ్డి (పులివెందల): అధ్యక్షా మహాశయా గవర్నరుగారి ప్రసంగముపై మాట్లాడే అవకాశం నాకు ఇచ్చినందులకు తమకు నమస్కారములు అర్పిస్తున్నాను. ఎన్నికలుగురించి దాదాపు అందరు మాట్లాడినారు. అవి సక్రమముగా జరిగినవా లేవా అనేవిషయములో జరగలేదనే అందరు చెప్పారు. దానికి ప్రభుత్వమువారుకూడ ఒప్పుకొంటారని నానమ్మకము. అయితే ఇప్పుడున్న ముఖ్యమంత్రిలాటివారు, ఇప్పటి పరిపాలన అప్పుడులేదని నా అభిప్రాయము. కొంతమంది పోలీసువారు జోక్యము కల్గించుకొన్నారని చాల

మంది మాట్లాడారు. పోలీసువారిని నేనుకూడ అడిగాను. "Minimum expenditure-లో జరుపుకోవాలని, బందోబస్తుకు ఇద్దరిని లేక ముగ్గురుకంటె ఇవ్వలేము"ని చెప్పారు. పోలీసువారేకాదు ఇతర ఉద్యోగస్థులుకూడ జోక్యముకల్పించుకొన్నారని నేను చెప్పుచున్నాను. మా నియోజకవర్గానికి కర్నూలు నుంచి కూడ ఉద్యోగులు పనికట్టుకొని వచ్చి ఎన్నికలలో ప్రత్యక్షముగా పాల్గొన్నారు. "ఏమయ్యా మీరు ఎందుకు పాల్గొంటారా"ని నేను అడిగితే మేము ప్రభుత్వము తరఫున ఉన్నాము వారి అన్నము తింటున్నాము. అందుచేత పాల్గొంటున్నాము"ని చెప్పిన ఉదంతాలున్నాయి. Enquiry చేస్తామని అంటున్నారు. చేస్తే బాగుంటుందని నా ఆశ. ఇక రాయలసీమలో క్షామమనేది ముందుగా నోటీసు ఇవ్వకుండా 4 సంవత్సరాలనుంచి వరుసగా వస్తోంది. చాలమంది ఇంటి యజమానులు ఇంటిలో వున్న భార్య, పిల్లలు అన్నములేక కష్టపడుతూంటే వారి బాధ చూడలేక రాత్రిళ్లు పొలాలుపోయి అక్కడ నిద్రించి ఉదయమే ఇంటికివచ్చిన ఉదంతాలు చాల వున్నవి. Famine Code మార్చి సత్వర చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ క్షామప్రాంతాలకు రు. 25 లక్షలు ఏర్పాటు చేశామని చెప్పారు. అది ఏ మాత్రం చాలదు. ఈ క్షామముతో కడపజిల్లా పులివెందల తాలూకా వారలు ఎక్కువగా బాధపడుతూ వుంటారు. ఇక్కడ ఎక్కువగా బావులున్నవి. ఈబావులక్రింద చాల భూమి సాగుచేసుకొనేదానికి వీలున్నది. అయితే విద్యుచ్ఛక్తి లేనిదానివల్ల సాగుచేయడానికి చాల కష్టపడుతున్నారు. అక్కడ రాతినార గనులు, ముగ్గురాయి గనులు ఎక్కువగా వున్నవి. వాటి అవసరం తీర్చడానికి, పనులులేనివారికి పనులు కల్పించేదానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని విన్నవించుకొంటున్నాను. Power Drills గురించి చెప్పారు. ఇంతకుముందు మాకు సప్లైచేయమని అడిగితే అవి మంచినీటిబావులకు మాత్రమే అనిచెప్పారు. కాని ఈ మధ్య విచారిస్తే 4 మాత్రం మాకు సరాఫరా చేసేదానికి వీలుంటుందని అన్నారు. పవరుడ్రిల్సు సప్లైచేస్తామన్నారు. కాని వాటికికావలసిన పోగర్సు అమెరికానుంచి రావాలని చెప్తున్నారు. తొందరగా తెప్పించి బావులను లోతుగాత్రవ్వించి మా ప్రాంతపు రైతులకు మేలు కల్గించవలెనని కోరుతున్నాను. గవర్నరుగారు తమ ప్రసంగములో labour గురించిచెప్పారు. మా తాలూకాలోవున్న గనుల విషయములో శ్రద్ధ తీసుకోవాలి. ఫలానాపని చేయాలని ఏదికూడ సూచన చేయలేదు. Vague గా చెప్పారు. ఇంకా ఎక్కువ డబ్బు కేటాయించి ఈ గనులలో పనులు కల్పిస్తే పనులు లేనివారికి కొంతపని కల్పించినట్లు అవుతుంది. ఎగువ కాల్వగురించి ముఖ్యమంత్రిగారికి తెలుసు. మెకంజీస్కీము గురించి తెలుసు. పులివెందల తాలూకా వారము ఈ దిగువకాల్వ క్రిందిభాగాన వున్నాము. ఈ కాల్వమాత్రం మా అవసరాలను తీర్చగలదు. ఈ మధ్య ఎన్నికలకాలములో పులివెందల కాల్వ తెప్పిస్తామని రాళ్లు నాటారు. నీరు వస్తుందో లేదోగాని ఎగువకాల్వ పనిఅయినా కల్పిస్తే ఈ క్షామ సమయములో పనులు లేనివారికి పనులు కల్పించినట్లు అవుతుంది.

*శ్రీ వి. *గున్నయ్య* (కొత్తూరు) — అధ్యక్షా, గవర్నరుగారు ఉభయ సభలను సమావేశపరచి వారి ఉపన్యాసం అందచేసినందుకు వారికి తమద్వారా నా

హృదయపూర్వక వందనములు సమర్పిస్తున్నాను. వారు ప్రథమంలోనే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో తెలుగుభాష ప్రధానమయినది. ప్రభుత్వంయొక్క కార్యకలాపాలన్నీ తెలుగులోనే జరపాలని చెప్పారు. నీటిపారుదల విషయం గురించి కూడ వారి ఉపన్యాసములో వుంది. మన ఆంధ్రప్రదేశ్ లో నాగార్జున సాగర్ వంటి పెద్ద ప్రాజెక్టులు, శ్రీకాకుళం జిల్లాలో కోటి రూపాయలతో వంశ ధారకు నేరడివద్ద ఒకబ్యారేజీ కట్టుటకు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇంకా ఎన్నో ప్రాజెక్టులు కడుతున్నారు. రాష్ట్రం మొత్తంమీద 8 లక్షల ఎకరాల బంజరు భూమి పంచామని, పంచబోతున్నామని వారి ఉపన్యాసంలో వుంది. విద్యాభివృద్ధి విషయంలో నేను ఎం. ఎల్. ఎ. కాకముందు శ్రీకాకుళం జిల్లాలో 11 హైస్కూల్స్ వుండేవి. మిడిల్ స్కూల్సు, హైస్కూల్సు కలిపి ఇప్పుడు 135 వున్నాయి. ఇటువంటి బ్రహ్మాండమైన కార్యక్రమాలను ప్రభుత్వం చేస్తున్నది. దేశాభివృద్ధికి ఎన్నోవిధాల తోడ్పడుతున్నదని చెబుతున్న ఈ గవర్నరుగారి ప్రసంగాన్ని ప్రతిపక్షంలోని సభ్యులు విమర్శించారు. మంత్రులు ఆలస్యం చేస్తున్నారని విమర్శించవచ్చు. కాని మూడున్నరకోట్ల ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులనుకూడ విమర్శించటం మంచిదికాదు. మైనర్ ఇరిగేషన్ పనులు ప్రభుత్వం చేస్తున్నదని, చేస్తుందని గవర్నరుగారు తమ ప్రసంగంలో చెప్పారు. నా ఏరియాలో ఒత్తలిఎర్రగడ్డ, గొట్టంపల్లి రిజర్వాయరు, మజ్జిపాడుగడ్డ రిజర్వాయరు ములగమానిగ రిజర్వాయరు జామినికొండలొయగడ్డ అని కొన్ని వున్నాయి. అ_త్రి కొత్తూరు కొత్త చెరువు స్కీముఅని ఒకటివుంది. గవర్నరుగారుచెప్పినట్లు ఇటువంటి చిన్న స్కీములను ప్రభుత్వం ఈ సంవత్సరాలలో చేస్తే 1967 ఎన్నికలలో ఒక్క కాంగ్రెసు మనిషి వెళ్ళి ఓటు అడిగితేచాలు, అన్నిఓట్లు అతనికి పడి పెద్ద మెజారిటీతో గెలుస్తాడని మనవి చేస్తున్నాను. నేను 1952 సం. నుండి యం. ఎల్. ఎ. గా వుంటూ అనేక బడ్జెటులు చూశాను. నేను కొద్దిగా చదువుకొన్నా ప్రకాశంగారు, రాజగోపాలాచారిగారు, సంజీవరెడ్డిగారు, గోపాలరెడ్డిగారు, హైదరాబాదు ప్రభుత్వంలో వున్న మహామహుల అభిప్రాయాలు నాకు తెలుసు. వారంతా దేశానికి ఎంతో సేవ చేశారు. ప్రతిపక్ష సభ్యులు ఎన్నికల గురించి చెప్పారు. మా ప్రాంతంలో సమితి ప్రసిడెంటు స్వతంత్ర పార్టీ తరఫున వ్యవహరించాడు. ఆయన నివాసానికి వెళ్ళినపుడు ఒక కారు, పోలీసులు వెంట వుండేవారు. ఆయనతో పోలీసు సూపరెంటెండెంటు, సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు కలసి కాంగ్రెసు అభ్యర్థిని ఓడించడానికి ప్రయత్నించారు. పోలీసులు ఎంతగా కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రచారంచేసినా కాంగ్రెసుచేసిన సేవలు, మేళ్లు ప్రజలకు తెలుసు కనుక నానియోజకవర్గం ప్రజలు నాలాంటివాడిని ఎన్నుకొన్నారు. వారికి సభద్వారా నా హృదయపూర్వక నమస్కారాలు అందజేస్తున్నాను. స్వతంత్ర పార్టీవారు ఒక జీపు, నాలుగు నల్లకారులు, మైకులతో ఒక నల్ల [illegible] వరకు వెళ్లటం, వారిలోనే ఒకరు ప్రసిడెంటు, ఉపన్యాసకులు వుండి సభలు చేశారు. కాంగ్రెసు వారిమీద అనేక అభాండాలు వేశారు. మాకు ఓటు వేస్తే కల్లు ఇప్పిస్తా, జమీందారులను తిరిగి తెప్పిస్తాము అని చెప్పారు. అయినా కూడా ప్రజలు వాగి మాటలను నమ్మలేదు. నాతో పోటీ చేసిన స్వతంత్ర పార్టీ అతను ఎంత డబ్బు ఖర్చుచేశాడో కాని పది ఎకరాల పొలం అమ్మాడు. అయినా ఆయనకు

పదివేల ఓట్లుకూడ రాలేదు. కాంగ్రెసు చేసిన మహత్తర కార్యాలే దానికి కారణం. ఆ పార్టీ వారు చివరకు కాంగ్రెసుకు భయపడి కమ్యూనిస్టు పార్టీని బలపరిచారు. మా జిల్లాలో లచ్చన్న అని సంతకం పెడితే చాలు ఏ పనైనా సరే పెద్ద పోలీసు ఆఫీసరు, కలెక్టరుకూడా చేయవలసిందే అయినా అలాంటి పరిస్థితులలో కూడ ఆ జిల్లా వారు కాంగ్రెసుకు పదమూడు సీట్లు ఇచ్చారంటే కాంగ్రెసు ఎంతటి మహత్తర కార్యాలను చేసిందో తెలుస్తుంది. కమ్యూనిస్టులు రష్యాలోవున్న పాలసీని ఇక్కడకు తేవాలంటారు. అక్కడ షావుకార్లు కూలీలు అయితే ఇక్కడకూడా కావాలి. రష్యాలో అంతా జోళ్ళు వేసుకుంటే ఇక్కడి వారుకూడా వేసుకోవాలి. అక్కడ బుష్‌కోటు వేసుకుంటే ఇక్కడకూడా వేసుకోవాలని చెబుతారు. మా ప్రాంతంలోని డెప్యూటీ తహశీల్దారు స్వతంత్ర పార్టీ మనిషి అక్కడ ప్రొహిబిషన్ సబ్-ఇన్‌స్పెక్టరుగారు ఇక్కడ కమ్యూనిస్టు గెలుస్తే మీరంతా కల్లు తాగుతారనే వేలాది ప్రజలను బెదరించాడు. అయినా ఇన్ని ఘట్టాలుగడచి కాంగ్రెసు అక్కడ జయించినది. 67 ఎలెక్షన్‌లో రూలింగు పార్టీ దరఖాస్తు వేస్తే అభ్యర్థి మటుకు ఆ గ్రామాలకువెళ్లి అగుపిస్తేచాలు తప్పకుండా రూలింగు పార్టీని బ్రహ్మాండంగా ప్రజలు ఎన్నుకుంటారని మనవి చేస్తున్నాను. ఇంకొక చిన్నమనవి. ఒక హరిజనుడు, ముఖ్యమంత్రిగారు, నేనుకూడా ఒక హరిజనుడను. నేను పదేండ్లనుంచి ఉన్నాను. నాకు డబ్బు ఏమీలేదు. కాంగ్రెసు చరిత్రను గుర్తించే మీరు ఓట్లు ఇవ్వండని చెప్పిన సమయంలో పోలీసువారు వ్యతిరేకమైన ప్రాపగాండా జరిపిరి. అలాంటప్పుడు నేను గత ప్రభుత్వానికి తెలియజేశాను. హోమ్ డిపార్టుమెంటులోని డెప్యూటీ సెక్రటరీగారు మన సమక్షములోనే ఉన్నారు. మరి ఈ విషయంలో నాకు కాంపెన్సేషన్ ఏమీ ఇవ్వమని అడగను. ఆ డిప్యూటీ సూపరెంటెండెంటును సర్కిల్ ఇన్‌స్పెక్టరును, సబ్ ఇన్‌స్పెక్టరును ఆ మహానుబావులను అక్కడ లేకుండా కావలసివస్తే తెచ్చి హైదరాబాదులో పెట్టండని, అక్కడ మాత్రము వారిని లేకుండా ఏర్పాటు చేయండని మిమ్ములనందరిని వినయ పూర్వకముగా ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

**Sri P. Anthony Reddy (Anantapur)*:—Mr. Speaker, Sir : The Governor, in his speech, has told us that the elections in general have been quite peaceful. In my own district, they have been really very peaceful. No doubt, a few incidents here and there have happened, but they are purely very minor and could simply be forgotten. In this House, for the last two days people have been accusing one another and making allegations that some party or some individual has used force or resorted to unhealthy methods for the success at elections. This accusation could be made against most of the individuals and most of the parties. But instead of accusng one another in this august House, I would suggest to the leaders of the various parties here and also to the various parties in the country itself to sit together to formulate a code of conduct and see that hereafter at least such unhealthy and unhappy incidents do not occur in the elections. If one or two persons break or violate this code of conduct, such people should be expelled from that particular party and no other party should take such people into its fold. If such a code is formulated hereafter, I am sure our elections will be peaceful and everything will be quite happy.

I would like to make a small remark about a certain phrase used by the Governor in his address. He has been using the phrase 'My Government', which is not quite pleasing, because the Government is that of the people but not of the Governor. During the British regime such phrases might have been tolerated but after independence such phrases can no longer be tolerated. I would therefore suggest to the Government that the phrase 'my Government' might not be used in the address hereafter. The phrase 'the Government', or 'our Government' would, I think, be more appropriate.

I would like to offer a few suggestions. The Governor in his speech has given us the broad outlines of the various works that the Government would like to achieve during the course of the Five-Year Plan, and he has touched almost every point. Unfortunately, the address could not give details, for which we need not criticise the Government. The Government is bent on improving the efficiency of our administration for which they have already appointed a Committee and the said Committee also gave its report. But this Committee, I feel, has not tackled the problem of red-tapism properly. Red-tapism, as it is being said by various administrative experts, is leading our country into inefficiency. There are too many people, and too many people have been spoiling the efficiency of the administration. There is a phrase in English, viz., too many cooks spoil the broth. The same could be applied to our administrative set-up. I wish the Government should seriously tackle the problem of red-tapism and see that wastage is avoided and efficiency is improved.

Next, Sir, I would like to congratulate the Government for introducing Panchayat Raj. My own experience connected with the working of the Panchayat Raj is that in the working of the Panchayat Raj non-officials can do much better work than officials. No doubt there are a lot of defects in the working of the Panchayat Raj at present, but if the Government makes a thorough study of the working of the Panchayat Raj system as it exists at present and tries to improve it, I am sure this will lead to greater success. In this, I have to say that I differ with my friend Sri Tenneti Viswanadham who said that the Panchayat Raj has introduced more Zamindars. I do not agree with his view. The Panchayat Raj is making the plan schemes more and more approchable to the common man and the villager. Especially, after the formation of the Samithis, the Panchayat Presidents and the Samithi Presidents have greater approach to people who could convince the people and make them do something for the improvement of the villagers. The Panchayat Raj is really doing some good work. We have already worked the Panchayat Raj for the last 2 1/2 years. It is better that the Government postpones elections for another 2 years and see to its proper working. I would suggest to the Government that they should make the Universities send some scholars to study the working of the Panchayats and make a few suggestions for their better working. Similarly also the Government could depute or appoint a small Committee of 2 or 3 persons who are interested in the working of the Panchayat Raj and make them go on a study tour and study the working of the Panchayat Raj and have their suggestions for its improvement. If such study tours are conducted, it will be of great help to the Government and also for the improvement in the working of the Panchayat Raj.

I would like to make one suggestion which I have made during the last budget session I remember the hon. Finance Minister accepted that suggestion. I made a suggestion then that every Minister should have a Committee of M. L. As. of this House and also of the Council which should make suggestions to the Minister in regard to the formulation of policies of his department. At present the Ministers are merely led by the Secretariat. The Secretaries have little contact with the members of the Legislature or with the people. It is the members of the Legislatue that come in contact with the common man on the one side and with the Government on the other. So their suggestions will be of real help to the Government. Therefore, I request every Minister to have a consultative body of members of the Legislature, preferably of all parties and whenever they want to launch a policy or do a reform, they should consult these members first and then only, after such consultation with them, the Ministers should bring in legislation. If such a method is adopted, I am sure our legislation will be much better I think such a system does exist in foreign countries especially United States of America. There, it is the Committees that actually draft the Bills and the Committees are composed of members of the Legislature, both of the Congress and the Senate. I am sure our new Chief Minister who is very enthusiastic about it and who in the party meeting made a similar statement would begin this system hereafter which would lead to better legislation for the State.

I have to congratulate the Government for starting a National Foundation for Teachers' Welfare. Teachers have been the most neglected lot in our State as well as in the country. The starting of such a foundation will be a real benefit to the teachers. The pittance of Rs. 25 thousands may not be much but this is a very good beginning and I am sure if this scheme is extended to the State level it will give a lot of relief to the poor teachers. As Sri Viswanadham just mentioned, the great problem facing the State is relating to N G.O.s., teachers and village officers. There was a lot of agitation for their betterment, for better emoluments and service conditions. The present Government, I am sure, will tackle this problem fairly and during the course of two or three years they, I think, should be able r egsolve this problem which would enable our State to develop in a to ater degree than now.

Thank you.

* శ్రీ పి రాజగోపాల నాయుడు (తవనంపల్లి):— అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసానికి అభినందన తీర్మానాన్ని ప్రవేశ పెడుతూ ఒక సభ్యుడు ఒకమాట చెప్పినాడు. స్వతంత్ర పార్టీ మితవాద పక్షమని ఫ్యూడల్ వ్యవస్థను పునరుద్ధరించటానికి ప్రయత్నం చేస్తోందని అందువల్ల దానికి భవిష్యత్తు లేదని చెప్పినారు. ఇది కొత్తదికాదు. అందువల్ల ఆశ్చర్య పడవలసిన అవసరం లేదు. అది వారి మహానాయకుడు నెహ్రూగారి మొదలు క్రింది వరకు కాంగ్రెసు వారు చేసే విమర్శ, ఈమధ్య ఎఱ్ఱ గంధము వ్రాసుకొన్న తరువాత కాంగ్రెసు వారికి Stereo-typed విమర్శలు చేయుట పరిపాటి అయిపోయినది. అయితే నెహ్రూగారు చెప్పినటువంటి టోపీలు గాని, తలపాగాలు గాని, కిరీటాలుగాని భుజకీర్తులుగాని స్వతంత్ర పార్టీవారికి లేవు. అవి కాంగ్రెసు పక్షములోని ట్రెజరీ. బెంచెస్‌లో ఉన్నవారికే ఉన్నవిగాని మరొకరికి లేవని చెప్పదలచు కొన్నాను

అన్ని పార్టీలవారు ఎన్నికలలో జరిగి నటువంటి అవకతవకల గురించియు, ప్రభుత్వ ఉద్యోగులు ఏ విధముగా జోక్యము చేసుకొన్నదీ చెప్పినారు. మిత్రులు ఆంథోని రెడ్డిగారు Code of conduct విషయం చెప్పినారు. ఇంతకు ముందు అది ఉన్నది. ఇప్పుడు అది భగ్నమైనదనే అన్నిపార్టీలయొక్క ఆవేదన. శ్రీకాకుళం నుంచి కూడ స్వతంత్ర పార్టీమీద ఆరోపణలు వచ్చినవి. దానికి రేపు శ్రీ సిమ్మా జగన్నాథంగారు సమాధానం చెబుతారు. ఇట్లా ఆరోపణలు, ప్రత్యారోపణలు జరిగినప్పుడు విచారించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. ప్రభుత్వోద్యోగులు జోక్యం పుచ్చుకున్నారా, లేదా, అధికారం దుర్వినియోగం చేశారా, లేదా, అందరికీ తెలియాలి. ఒక జ్యుడిషియల్ ఆఫీసరునువేసి ఎంక్వైరీ చేయిస్తే యీ విషయాలన్నీ ప్రజలకు తెలుస్తాయి. అన్నిటికంటె హెచ్చు విమర్శనీయమైనది ప్రతిపక్షనాయకులు సుందరయ్యగారు, తెన్నేటి విశ్వనాథంగారు, మా పార్టీ నాయకులు శ్రీ లచ్చన్నగారు చెప్పారు, నేనుకూడ చెబుతున్నాను. అదేమంటే కాంగ్రెసుకు ఓట్లు యివ్వకపోయినట్లయితే, కాంగ్రెసును గెలిపించక పోయినట్లుయితే తప్పని సరిగా ఆ నియోజక వర్గములో పనులు జరగవని బాధ్యతగల మంత్రులు ప్రచారం చేసిన దానిని ఎవరూ కాదనలేరు. ఈ నినాదం తెచ్చింది మొట్టమొదట శ్రీ సంజీవరెడ్డిగారు. ఇది లాభదాయకంగా ఉందని ప్రతివారు అందుకొన్నారు. ఆ విధంగా బెదరించేది సరిగా లేదని మనవి చేస్తున్నాను. దానిలో భావగర్భితంగా ఒకటి ఉన్నది. Executive, independent గా ఉండబోదు, అది తప్పనిసరిగా ప్రభుత్వానికి subordinate అయియున్నదని అందువల్ల ఏమి చేసినా సరిపోతుందని అనుకొంటున్నారు. అయితే యీనాడు జరుగుతున్నది ప్రభుత్వమా ? Is it Government under Law? or is it the Government above the Law? అనేది ముఖ్యమంత్రిగారు తెలియజేయాలనేది కోరుతున్నాను. ఇదిశాసన బద్ధమైన ప్రభుత్వం అయితే, శాసనా తీతమైన ప్రభుత్వం కాకుండా వుంటే, బాధ్యతగల మంత్రులు యిలాంటి బెదరింపులు చేసేందుకు వీలున్నదా ?- అని ప్రశ్నిస్తున్నాను. శాసనాతీతమైన, నియంతృత్వ ప్రభుత్వం అయితే అలా చెప్పవచ్చును గాని, యీ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో -all are equal before the Law-అన్నప్పుడు యీచెప్పేదానికి వీలుంటుందా? కాంగ్రెసుకు మెజారిటీ ఉంటే తమకుతోచిన శాసనాలు చేయటానికి, శాసనసభలో మెజారిటీ ఉన్నది కాబట్టి ప్యాస్ చేసుకొనుటకు వీలున్నదిగాని, శాసనాలు చేసినతరువాత వాటిని అమలు జరిపేటప్పుడు, ప్రభుత్వ కార్యక్రమాలు జరిపేటప్పుడు ప్రతిపక్షాలేకాదు, సాధారణ సిటిజన్సు కూడ యీ Law ముందు సమానులా, లేక కాంగ్రెసువారు అయితేనే పనులు జరుగుతాయి, లేకపోతే లేదు అని చెప్పటానికి అవకాశం ఉన్నదా, తెలుపమని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఆవిధంగా అయితే యీ Executive ను independent గా కాకుండ, subordinate గా చేయటానికి ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెసువారిమీద ఆరోపణలు చేయవలసి వస్తుంది. ఆవిధముగా చేసినప్పుడు executive ను independent గా పెట్టుటకు తప్పనిసరిగా ప్రతిపక్షాలు ప్రతిఘటన కొనసాగించవలసి వస్తుంది. ఈనాడు అడ్మినిస్ట్రేషన్ ఎలాసాగుతుందో దానిమీద check లేకపోతే, ఈ రూలింగ్ పార్టీ, యీమంత్రివర్గం, Executive ను ఉద్యోగస్థులను తమ దయాదాక్షిణ్యాల మీదపెట్టుకొనుటకు

వీలుగాఉన్నది. ఎక్కువ discretionary powers. Executive కు యిచ్చియున్నారు. దానిని ఉపయోగించుకొని మంత్రివర్గం అంతా వారిని తమయిష్టం వచ్చినట్లు ఆడించుటకు వీలున్నది. కాబట్టి Executive కు definite powers ఉండాలి. లేక పోతే చాల ఇబ్బందులు వస్తున్నవి. Fundamental Rights కు భంగం కలిగి నప్పుడే సిటిజన్సు హైకోర్టుకు పోవటానికి వీలుంటుంది గాని సాధారణంగా దిన దినంజరిగే lapses విషయంలో చెప్పుకోవాలంటే, పైఉద్యోగస్థులకే వారు అప్పీలు చేసుకొనవలసిన అవసరంఉన్నది. ఈలోటు పరిపాలనా నిర్వహణలో ఉన్నందున సామాన్యజనులకు న్యాయంజరుగుట లేదు. అందువల్ల పరిపాలనా నిర్వహణలో జరుగుతున్న అన్యాయాలు, దురంతాలు పరిష్కారం చేయుటకు కోర్టుకు అధికారం యివ్వాలి. లేకపోతే ప్రత్యేకం Administration tribunals ఏర్పాటుచేస్తే అడ్మినిస్ట్రేషన్ మీద చెక్ ఉంటుంది. Executive కు definite powers యిస్తే కాంగ్రెసు మంత్రులు అలాంటి మాటలు మాట్లాడటానికి వీలులేకుండ ఉంటుంది. తప్పనిసరిగా ప్రతివారికి న్యాయం కలుగుతుందని మనవిచేస్తున్నాను.

నదీజలాల తగాదాలకు సంబంధించి శ్రీ విశ్వనాథంగారు చెప్పినట్లు ప్రస్తుత మంత్రివర్గం వెనక్కి పోతున్నట్లు కనిపిస్తోంది. మైసూరు గవర్నరుగారి ఉపన్యాసములో కేంద్ర ప్రభుత్వానికి, నీటి తగాదాల పరిష్కారం విషయమై ఒక ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేయవలెనని మైసూరు ప్రభుత్వం ఒక రిఫరెన్సు పంపారన్నారు. అయితే దానిమీద సంప్రదింపులు ఏవిధంగా జరపటానికి ఆస్కారం ఉంటుందో చెప్పాలి? తగాదాలమీద ఏమి సంప్రదింపులు చేస్తారు? 1951 సం. అగ్రిమెంటు మాట ఏమిటి? దానికి సంబంధించి ప్రభుత్వం ఇక్కడ ఒక తీర్మానం తెచ్చింది. మొట్టమొదట స్వతంత్ర పార్టీతరఫున మేముతెచ్చాము. కాని ప్రభుత్వం తామే ఒక తీర్మానం తెస్తున్నామని ఆమోదించ వలసినదని చెప్పారు. ఆంధ్రప్రజల తరఫున గట్టిగా 1951 అగ్రిమెంటుకు నిలబడతామని ఆనాడు చెప్పినందున మేము withdraw చేసుకొని వారికి అవకాశం యిచ్చాము. 1951 అగ్రిమెంటుకు వెనక్కు పోవటానికి వీలులేదని శాసనసభ ఆమోదించింది. ఆనాడు P. W. D. మంత్రిగా ఉన్న సత్యనారాయణరాజు గారు శాసనసభకు హామి యిచ్చారు. ఏమైనా కొత్త పరిస్థితులు ఏర్పడితే ప్రతిపక్ష నాయకులను, మిగతా పెద్దలను పిలిచి వారితో సంప్రదించిన తరువాత నే, పాలసీలో ఏదైనా మార్పు చేస్తామని, సంప్రదించకముందు ఏమియూ చేయము అని హామీ యిచ్చినారు. కాని, అలా యీనాడు జరగటంలేదని నేను బాధపడుతున్నాను. తుంగభద్ర నీటి పంపకానికి సంబంధించి 1950 లో అప్పటి మద్రాసు ప్రభుత్వానికి మైసూరు ప్రభుత్వానికి మధ్య ఒక అగ్రిమెంట్ జరిగిఉన్నది. ఆ ఎగ్రిమెంట్ ద్వారా తుంగభద్ర నీరు మైసూరు రాష్ట్రనికి ఎంత రావాలి, ఆనాటి కంపోజిట్ మద్రాసు రాష్ట్రానికి ఎంత రావాలి అనేది అనాడే తేలిపోయింది. అటువంటి పరిస్థితిలో యీనాడు కృష్ణనీటిపై తమకుకూడ హక్కు కలదని, అందుకు ట్రిబ్యునల్ ను వేయవలెనని కోరే అధికారము, హక్కు మైసూరు రాష్ట్రానికి ఏమి ఉన్నదని అడుగుతున్నాను. తుంగభద్ర కృష్ణానదికి ఉపనదిగా ఉండవచ్చును. తుంగభద్ర విడిచి, కృష్ణా బేసిన్ ఏదీ ఆనాటి మైసూరు రాష్ట్రంలో లేదు. కాబట్టి

1951 వ సంవత్సరంలో జరిగిన ఎగ్రిమెంట్‌తో మైసూరు ప్రభుత్వానికి సంబంధం లేదు. 1951 ఎగ్రిమెంట్‌పై తాను సంతకం పెట్టలేదు కాబట్టి, అది చెల్లదని మైసూరు ప్రభుత్వము చేస్తున్న వాదము సరైనదికాదు. అది సంతకం పెట్టవలసిన అవసరము లేదు. కృష్ణానది జలాలకు సంబంధించి—ఆనాటి బొంబాయి రాష్ట్రము, హైదరాబాద్ రాష్ట్రము, కాంపోజిట్ మద్రాసు రాష్ట్రము కలిసి 1951 లో ఒక ఎగ్రిమెంట్ చేసుకొన్నవి. తుంగభద్ర నీటి పంపకం సంబంధించి అంతకుముందే తాను మద్రాసుతో ఎగ్రిమెంట్ కుదుర్చుకొన్నందు వలన, తిరిగి 51 ఎగ్రిమెంట్‌లో మైసూరు సంతకం చేయనవసరం లేకపోయెను. కాబట్టి, తాను సంతకం చేయలేదు కావున 1951 ఒడంబడిక చెల్లదని మైసూరు చేస్తున్న వాదన సక్రమమైనది కాదని తెలియజేస్తున్నాను. 1953 లో మద్రాసు స్టేటునుండి ఆంధ్ర ప్రాంతం విడిపోయిన తర్వాత, ప్రస్తుత మద్రాసు స్టేటులో కృష్ణాబేసిన్ లేదు కాబట్టి, ఇప్పుడు కృష్ణా వాటర్ పై మద్రాసు ప్రభుత్వానికి ఎట్టి సంబంధం లేదని మనవి చేస్తున్నాను. బొంబాయి స్టేటునుండి గుజరాత్ విడిపోయింది గుజరాత్‌లో కృష్ణా బేసిన్ లేదు. హైదరాబాద్ స్టేట్ విడగొట్టబడి, కొంతభాగము మైసూరు రాష్ట్రములో కలుపబడినందున—1951 ఎగ్రిమెంటులో హైదరాబాదు స్టేటుకు ఉన్న హక్కులలో కొన్ని మైసూరు రాష్ట్రానికి సక్రమించినవి. అట్లా సంక్రమించిన హక్కులు గురించి మాత్రమే వారు మాట్లాడటానికి వీలున్నది. కాబట్టి, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్, మైసూరు రాష్ట్రాలు 1951 ఎగ్రిమెంట్‌కు తప్పనిసరిగా బద్ధులై ఉండాలి. 1951 అగ్రిమెంటు చెల్లదని యీనాడు మైసూరు స్టేటు అంటున్నది. నేటి మైసూరు స్టేట్ సక్సెసర్ స్టేటు. హైదరాబాద్ స్టేటునుండి తమకు వచ్చిన ప్రాంతాలకు సంబంధించి వచ్చిన లాభనష్టాలలో, కేవలం లాభాలే కావాలని, నష్టాలు వద్దని ఇప్పటి మైసూరు ప్రభుత్వం అడగటానికి ఏమి హక్కు ఉన్నది? కాబట్టి సెంట్రల్ గవర్నమెంటును ట్రిబ్యునల్ ఎపాయింట్ చేయమని కోరే హక్కు మైసూరు గవర్నమెంట్‌కు లేదు. సెంట్రల్ యాక్టులో ట్రిబ్యునల్ ఎపాయింట్ చేయమని కోరేదానికి రెండు అవకాశాలు ఉన్నవి. నదీజలాల పంపకం, వాటి వినియోగం విషయాలలో తగాదాలు వచ్చినపుడు ట్రిబ్యునల్ ఎపాయింట్ చేయమని కోరవచ్చును. లేదా, ఆ అగ్రిమెంట్ ఇంప్లిమెంట్ చేసే విషయంలోగాని, దానికి సంబంధించిన సెక్షన్స్ ఇంటర్‌ప్రిటేట్ చేసే విషయంలోగాని ఏవైనా తగదాలు వచ్చినపుడు ట్రిబ్యునల్‌ను ఎపాయింట్ చేయమని కోరవచ్చును. కాని ఇప్పుడు ఆ విధమైన తగాదాలేమీ రాలేదు. 1951 ఎగ్రిమెంట్ అమలుకు సంబంధించి ఎటువంటి తగదాలు రాలేదు కనుక, మహారాష్ట్ర ప్రభుత్వం కూడ సెంట్రల్ గవర్నమెంటును ట్రిబ్యునల్ ఎపాయింట్ చేయమని కోరేదానికి అవకాశం లేదు. ట్రిబ్యునల్‌కు ఎపాయింట్ చేయకూడదని మన ప్రభుత్వం ఖచ్చితంగా సెంట్రల్ గవర్నమెంట్‌కు చెప్పవలసి ఉన్నది. అలాంటి విధానం యీ ప్రభుత్వం చేపట్టకుండా, వారిని సంప్రతింపులకు పిలుస్తున్నది. 1951 ఎగ్రిమెంటుకు లోబడి, చిన్న చిన్న మైనర్ ఎడ్జస్ట్‌మెంట్స్ చేసుకొనుటకు కొరకు మాత్రమే అయితే, తప్పనిసరిగా సంప్రతింపులు అవసరమే. అట్టి సంప్రతింపులకు మనమెప్పుడూ సంసిద్ధమేననే ఇంతకుముందు ఉన్న మంత్రివర్గము కూడ చెప్పిఉన్నది. కాబట్టి అందుకొరకు మాత్రమే వారితో సంప్రతింపులు జరపాలని

నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఆ విధానంనుండి ముఖ్యమంత్రిగారు డీవియేట్ కాకూడదని కోరుతున్నాను.

తృతీయ పంచవర్ష ప్రణాళిక గురించి నేను కొంత చెప్పవలసి ఉన్నది. ఈ ప్రణాళికా రచనా విధానమునకు సంబంధించి కొంత మార్పుచేస్తే మంచిది. మూడవ పంచవర్ష ప్రణాళికను ప్లానింగ్ కమీషన్ రచించింది. దానిని కాలం చెల్లిపోయిన పార్లమెంట్, కాలం చెల్లిపోయిన అసెంబ్లీ ఆమోదించినవి. ఐదేళ్ల కాలంవరకు తిరిగి దానిని మార్పుచేసే దానికి వీల్లేకుండా ఉన్నది. అలాకాకుండా, దానిని కొత్త పార్లమెంట్, కొత్త అసెంబ్లీ ఎందుకు చర్చించి అమలు జరుప కూడదు? కొత్త పార్లమెంట్, కొత్త అసెంబ్లీ వచ్చాయి. మన అసెంబ్లీలో 300 మంది సభ్యులలో నాలుగవవంతు వారైనా పాతవారు రాలేదు. మూడు వంతులమంది కొత్తవారు వచ్చారు. దానినిబట్టి తెలుస్తున్నదేమంటే—రాను రాను ప్రజల భావాలు మారుతున్నాయి. ప్రజల కోర్కెలు మారుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరపున కూడ చాలామంది కొత్తవారు వచ్చారు. కాబట్టి, కొత్త అసెంబ్లీ, కొత్త పార్లమెంట్ యీ మూడవ పంచవర్ష ప్రణాళికను ఆమోదించి ఉంటే, తమ అభిప్రాయాలను తెలిపిఉంటే చాలా బాగుండేది. అట్లాగాక, పాత పార్లమెంట్, పాత అసెంబ్లీ ఆమోదించినటువంటి యీ ప్రణాళికలను కొత్త అసెంబ్లీ, కొత్త పార్లమెంట్ అమలు జరుపవలెను అనటం సరికాదు. కాబట్టి, ప్రణాళికా రచన చేసేటప్పుడు, ఆ ప్రణాళికను కొత్త అసెంబ్లీ, కొత్త పార్లమెంట్ ఆమోదించటానికి తగినట్లుగా ఆ కాలం మార్చే టట్లయితే చాలా చక్కగా ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

పంచాయితీ రాజ్యంగురించి గవర్నర్ చెప్పారు. శ్రీ ఎస్. కె. డే గారు యీ జిల్లా పరిషత్‌లో పంచాయితీ సమితులలో శాసన సభ్యులు ఉండటం మంచిదికాదన్నారు. మనం లెజస్లేచర్‌ను, ఎగ్జిక్యూటివ్‌ను విభజించి ఉన్నాము. ఇప్పుడు లెజిస్లేటర్స్‌కు అక్కడ పంచాయితీ సమితి ప్రెసిడెంట్స్‌గా, జిల్లా పరిషత్ చైర్‌మన్‌లుగా—ఎగ్జిక్యూటివ్ హెడ్స్‌గా—ఉంచే ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందో ఆలోచించండి. కేంద్ర ప్రభుత్వ మంత్రి చేసిన సూచనలను కూడ మన ప్రభుత్వం అమలు జరుపనటువంటి స్థితిలో ఉన్నది. ఇక్కడి ప్లానింగ్ మంత్రిగారుకూడ ఇకమీదట పంచాయితీ సమితులలో, జిల్లా పరిషత్‌లలో ఎం. ఎల్. ఏలు లేకుండా చూస్తామన్నారు. కాని—మూడుసార్లు సమితి పరిషత్ సమావేశాలకు హాజరుకానటువంటి శాసనసభ్యులయొక్క సభ్యత్వము రద్దు అయినప్పుడు, వారు తిరగి దరఖాస్తు పెట్టకుంటే, జిల్లా పరిషత్‌లలో వారి సభ్యత్వము తిరిగి పునరుద్ధరింపబడుతుందని జిల్లా పరిషత్, పంచాయితీ సమితుల శాసనాన్ని సవరించారు. ఇది ప్రభుత్వముయొక్క తిరోగమన విధానమా, పురోగమన విధానమా, అని అడుగుతున్నాను. శ్రీ విశ్వనాథంగారు చెప్పినట్లు, యీ జిల్లా పరిషత్‌లు కొత్త జమీందారీలుగా అవుతాయి తప్ప వేరేకాదు. ఎం. ఎల్. ఏ. సమితి అధ్యక్షుడుగా ఉండాలి, ఆయనే జిల్లా పరిషత్ అధ్యక్షు డుగా ఉండాలి; ఆయనే కో-ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్‌గా ఉండాలి; ఆయనే మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్‌గా ఉండాలి—అనే పద్ధతి, విధానం సరైంది కాదు. ఇలా ఒకే వ్యక్తికి 15, 16 పదవులు ఉంటే తప్ప, అతనికి తృప్తి లేదా?

అని అడుగుతున్నాను. ఈ విధంగా ఒక వ్యక్తి అనేక రంగాల్లో తన నియంతృత్వాన్ని ప్రజలపై రుద్దటానికి ప్రయత్నిస్తుంటే ఏమి ప్రయోజనం ఉంటుందో ఆలోచించాలని కోరుతున్నాను.

పరిపాలనా సంస్కరణలు చేశాము; చక్కగా వాటిని అమలు జరుపుతున్నాము—అని గవర్నర్ గారు అన్నారు. నేను ఒక విషయాన్ని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇనామ్ రిక్లమేషన్ సెక్షన్ అని ఒకటి కలెక్టర్ ఆఫీసులో పెట్టినారు. దానికి సంబంధించిన గ్రాంట్స్ విషయం నేను మాట్లాడుతున్నాను. గత సం. మార్చి 31 న బడ్జెట్ పాస్ అయింది. కాని యీ సంవత్సరం మార్చి 15 వ తేదీవరకుకూడ, ఇనామ్ రిక్లమేషన్‌కు సంబంధించిన గ్రాంటుకు ఒక దమ్మిడీకూడ కలెక్టర్ ఆఫీసుకు చేరలేదంటే—పరిపాలన సంస్కరణలు ఏ విధంగా అమలు జరుపబడుతున్నవో గౌరవ సభ్యులు ఆలోచించుకోవచ్చును. Tribal welfare కు ప్రత్యేకంగా ఒక Finance Commission పెట్టి వారికి సహాయం చేయాలనే ఉద్దేశ్యం చూపుతున్నటువంటి గవర్నమెంటు ఈ డబ్బును ఎలాగ ఖర్చు పెడుతున్నదనేదానికి యిదే తార్కాణంగా ఉన్నది. ఎందువల్ల ఆలస్యం జరుగుతున్నది? మార్చి 15 వ తేదీలోగా grant రాకుండా 20, 25 తేదీలలో వచ్చేటట్లయితే ఏవిధంగా ఖర్చు పెట్టగలరు, యిండ్లు ఎలాగ కట్టగలరు. బావులు ఎలాగ త్రవ్వగలరు. పాఠశాలలు ఎలా నిర్మాణం చేయగలరు? old age pensions యివ్వాలని మార్చి 31 వ తేదితో ముగిసే బడ్జెటులోనే చెప్పినారు. దానికి సంబంధించిన rules prepare చేయడానికి 10 నెలలు పట్టింది. ఆ తరువాత కమ్యూనికేట్ చేసేందుకు 10 దినాలు పట్టింది. Applications లో అన్నీ కొత్త forms లో పంపాలి. దానికి సంబంధించిన certificates ఎన్నో ఉన్నాయి. అవన్నీ తీసుకొని పంపించేదానికి యింకో నాలుగు నెలలు వారికి పడుతుంది. దానిమీద enquiry జరిగే దానికి యింకో 7 నెలలు పడుతుంది. ఈ విధంగా budget లో పెట్టిన డబ్బు ఖర్చు కాని పద్ధతిలో పరిపాలన జరుగుతున్నది. ఇది ఉదాహరణగా చెప్పినాను. యిలాగ ఎన్నో చెప్పవచ్చును. ఫిబ్రవరి మార్చికిగాని grants రాకుండా ఉన్నట్లయితే యిది పరిపాలన అని అనుకోవడం ఎలాగ? మార్చిలో budget pass అయితే April, May నెలలో రావలసిన grants అక్టోబరు, నవంబరు నెలలలో కూడ రాకుండా జనవరి ఫిబ్రవరి మార్చి నెలలలో వచ్చేటట్లయితే ఏవిధంగా జరుగుతుంది? ఆ విధంగా రావడం వల్ల contractors తమ యిష్టం వచ్చినట్లుగా పనులుచేసి డబ్బులు కొట్టెయ్యడానికి వీలు ఉంటుంది గాని, ఉద్యోగస్తులు ఎంతగట్టివారైన supervise చేసి సక్రమంగా పనులు జరిగేటట్లు చూసేదానికి వీలు ఉంటుందేమో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. బంజరు భూములు పంపకానికి సంబంధించి ఒక విషయం చెప్పవలసి ఉన్నది. దానికొరకు ఎంతో ఆందోళన జరిగింది. బంజరుభూములు అంటే ఈ నాడు ఉన్నటువంటి assessed, unassessed waste lands కాకుండా మిగతా ఎన్నో రకాలైన భూములు పంచిపెట్టాలని యింతకుముందు ఉన్న ముఖ్యమంత్రి గారి దగ్గరకు అన్నిపార్టీలవారు కలసి రాయబారం వెళ్ళినారు. ప్రాజెక్టుల క్రింద ఉన్న చెరువులన్నీ నిష్ప్రయోజనంగా ఉన్నాయి. అందులో ఉన్న భూములను

20, 30 ఏళ్ళ నుంచి పేదవారు సాగుచేసుకుంటున్నారు. వారికి ఆ భూములు పట్టాలు యివ్వాలని చెపితే యింతవరకు ఆమోదించలేదు. ప్రాజెక్టుల క్రింద ఎన్నో లక్షల ఎకరాల భూములు ఉన్నాయి. వాటన్నిటిని 40, 50 ఏళ్ళ నుంచి పేదవాళ్ళు దున్నుకొని సాగుచేసుకుంటున్నారు. ఆ భూములను అమ్ముకోవాలనే commercial aspect ప్రభుత్వానికి వచ్చినది. Socialistic pattern of societyని నిర్మాణం చేయాలనుకొనే గవర్నమెంటువారికి వర్తకధోరణి వచ్చినది అంటే ఆశ్చర్యంగా ఉన్నది. 40, 50 ఏళ్ళ నుంచి పేదవాళ్లు దున్నుకొనే భూములను వారికి పట్టాలు యివ్వకుండా, అమ్ముకోడానికి ప్రయత్నంచేసి నట్లయితే అది అంతా ఎవరి చేతులలోకి పోతుందో Socialistic pattern of society ని గురించి మాట్లాడే కాంగ్రెసు పార్టీ వారుగాని, వారి నాయకులు గాని చెప్పాలని కోరుతున్నాను. ఎవరైతే ఆ భూములు దున్నుకుంటున్నారో వారందరికి ఆ భూములు పట్టాలు యివ్వాలని నేను ప్రతిపాదన చేస్తున్నాను. forest భూములు ఉన్నాయి. సాగుకు యోగ్యమైన భూములు అడవులలో చాలా హెచ్చుగా ఉన్నాయి. ఈ నాడుభూమి దాహం ఎక్కువగా పెరిగిపోయింది. అటువంటప్పుడు ఆ భూములు యివ్వవలసిన అవసరం ఉన్నదా లేదా? ఒక కమిటీని వేసినారు. ఆ కమిటీ రిపోర్టు చూచినట్లయితే కొన్ని వేల ఎకరాలు ఒక్కొక్కచోట అనవసరంగా forest లో చేర్చి ఉన్నట్లుగా తెలుస్తున్నది. ఆనాడు అక్కడ జనసమర్థం లేకపోవడం వల్ల, గ్రామాలు లేకపోవడం వల్ల ఆ భూమినంతా చేర్చి ఉండవచ్చు కాని ఈ నాడు జనాభా పెరిగినందు వల్ల జనం అక్కడనివసిస్తూ ఉండటంవల్ల క్రొత్తగా గ్రామాలురావడంవల్ల అక్కడ ఎక్కువగా భూమి కావలసి ఉన్నది. కాబట్టి ఆ భూముల నన్నిటినీ disafforest చేసి తప్పని సరిగా పేదవాళ్లందరికీ యివ్వాలని వారు చెప్పినారు. కొన్నిచోట్ల అనవసరంగా భూమి పడి ఉన్నది. దానిని forest లో చేర్చి పెద్దది చేయాలని చెప్పినారు. 100 కి 33 వంతులు తప్పనిసరిగా forest ఉంటేనే గాని వర్షాలు కురవవని చెప్పవచ్చు. forest అంటే కంచెవేసి అందులో ఉన్న చెట్లను forest అనుకుంటే లాభంలేదు. తోపులు పెంచండి, చెట్లు పెంచండి, దొడ్లు పెంచండి తోపులు, దొడ్లు, forest లో ఉన్న చెట్లు అన్నీ కలుపుకుంటే మొత్తం 33 % ఉంటే చాలు. అలాంటి ప్రయత్నం చేసినట్లయితే ఈ నాడు అనవసరంగా పడివున్న భూములు సాగు లాయకి అయిన భూములన్నిటినీ పేదవాళ్ళకు యిచ్చేదానికి వీలు ఉంటుంది. కాబట్టి ఆ విషయంలో వెనువెంటనే decision తీసుకోవాలని ముఖ్య మంత్రి గారిని కోరుతున్నాను.

కరువు కాటకాలకు సంబంధించి ఒకవిషయం చెప్పాలి. Finance Commission కు సంబంధించి శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య గారు చెప్పినారు. ఆ విషయం నేను చర్విత చర్వణం చేయదలచుకోలేదు. మన గవర్నమెంటుకు famine ను prevent చేసేదానికి permanent measures తీసుకొనేందుకు డబ్బుకావాలసి ఉంటుంది. డబ్బు యివ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగింది. అంతవరకు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుకోవాలి. grants-in-aid గా నైనా వస్తుందనే ఆశ ఉన్నదా, లేదా? మూడవ పంచవర్ష ప్రణాళిక వేసినారు. Plannig Commission ఏమి ఆలోచన చేస్తోందో తెలియదు. ఎవరైతే కష్టాలు

పడుతున్నారో,' ఎవరైతే బాధలు పడుతున్నారో వారిని సంరక్షించే దానికి మొట్ట మొదట plan కావాలి. మహారాష్ట్రంలో గాని మైసూరు రాష్ట్రంలో గాని contiguous గా షుమారు 20 జిల్లాలు పూర్తిగా కరువు ప్రాంతాలుగా ఉన్నాయి. దీనినంతా సస్యశ్యామలం చేయవలసిన duty ఈ ప్రభుత్వానికి ఉన్నదా లేదా ? ఈ planners అలాంటిప్లాన్ తయారు చేయవలసి ఉన్నదా లేదా ? చెప్పండి. Flood control, కొరకు ఎలా అయితే డబ్బు కేటాయించినారో అలాగే prevention of famine కు కూడ తప్పనిసరిగా డబ్బు కేటాయించ వలసిన అవసరం ఉన్నది. ఆ విషయంలో Planning Commission కు నొక్కి చెప్పేదానికి ముఖ్య మంత్రి గారు ప్రయత్నం చేయవలెనని కోరుతున్నాను. అంతే కాదు. Famine Commission యొక్క duties లోనే దీనికి సంబంధించి, వారు యివ్వవలసినటువంటి grants గాని, grants-in-aid గాని ఒక ప్రకరణం ఉన్నది. అతీతమైన పరిస్థితులవల్ల ఏదైన ఆర్థిక బరువు రాష్ట్రాలమీద పడేటట్లయితే తప్పనిసరిగా దానికి grant యివ్వాలని ఉన్నది. దేశ విభజన జరిగినప్పుడు శరణార్థులరాకవల్ల అతీతమైన పరిస్థితులు ఏర్పడినవి. ఆ పరిస్థితిని ఎదుర్కొనే దానికి బెంగాల్‌కు, పంజాబ్‌కు ప్రత్యేకమైన grant యిచ్చినారు. అలాగే యితర కార్యాలకు కూడ కొన్ని చోట్ల యిచ్చి ఉన్నట్లు తెలుస్తున్నది. Reorganisation of States జరిగినందువల్ల, వారు పుంజుకొనే దానికి విలుగా grant యిచ్చిన పరిస్థితి ఉన్నది. ఈ నాడు కరువు అనేది State control చేయలేని అతీతమైన పరిస్థితిలో ఉన్నది. దానిని control చేసే దానికి మన రాష్ట్రానికి డబ్బు యివ్వవలసి ఉన్నది. మన గవర్నమెంటు ఒక కమిషన్‌ను వేసి ఏ విధంగా parmanant measures తీసుకోవలెనో ప్రయత్నం చేస్తే మంచిది. 1951 Plan వచ్చినప్పటి నుంచి కరువు కాటకాలను లేకుండా చేసేందుకు తీసుకోవలసిన శాశ్వత చర్యలను గురించి పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వంగాని, Planning Commission గాని యింతవరకు ప్రయత్నించి ఉండలేదు. ఇంగ్లీషు వారి కాలంలోనే Famine Commission వేసి దేశం అంతా త్రిప్పి ఏ విధమైన చర్యలు తీసుకోవలెనో చెప్పినారు. ఇంగ్లీషువారి కాలంలోనే రాయలసీమ బోర్డు పెట్టి రాయలసీమలో కరువు కాటకాలను ఎలా నివారించవలెనో ప్రయత్నించడం జరిగింది. ఈ నాడు ఉన్నటువంటి ప్రజాస్వామిక ప్రభుత్వం కరువుకాటకాల విషయంలో విస్మరణ చేసి ఉండడం మంచిది కాదు. కేంద్ర ప్రభుత్వమే Famine Commission ను వేసి దేశం మొత్తం మీద కరువు నివారించడానికి, శాశ్వత చర్యలు తీసుకొనే దానికి, ఏ ఏ పనులు చేయవలసి ఉంటుందో పరిశీలించి మూడవ పంచవర్ష ప్రణాళికలో దీనికి సంబంధించిన సొమ్మును ఖర్చుపెట్టించవలెనని కోరుతూ ముగిస్తున్నాను.

*శ్రీ ఎల్. లక్ష్మణదాస్ (పాతపట్నం) :— అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసంపైన తీసుకు వచ్చిన అభినందన తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేస్తున్నాను. ఎన్నికలకు సంబంధించినంతవరకు ప్రతిపక్షం నుంచి చాల బ్రహ్మాండమైన విమర్శ జరిగింది. తప్పు ఎవరిది అనేది వారుకూడ పరిశీలన చేసుకుంటే వారిలోకూడ చాల తప్పులు ఉన్నవనేని అందరికీ తెలిసిన విషయమే. వయోజన ఓటింగ్ వచ్చిన తరువాత మూడవ సారి యింత

ప్రశాంతంగా ఎన్నికలు జరగడం ప్రతి ఒక్కరము గర్వించవలసిన విషయం. సరియైన చదువులేక, బీదతనముతో బాధపడుతున్న యీ కోటానుకోట్ల ప్రజానీకము ఎంతో చైతన్యముతో ఎన్నికలలో పాల్గొని తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఎంతో ప్రశాంతముగా ఓటింగు కార్యక్రమాన్ని నిర్వర్తించారు. దీనికి మనలో మనం ప్రతి ఒక్కరము అభినందించుకోవాలి. ప్రజలను అభినందించాలి. కొన్నిచోట్ల కొన్ని లోటుపాట్లు జరిగి వుండవచ్చు. అది నేను కాదనడంలేదు. అయితే వాటిని యిక్కడికి తీసుకువచ్చి ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకోనడం మాత్రం సరియైన విధానం కాదని మాత్రం మనవి జేస్తున్నాను. ఈ విషయాన్ని ప్రతిపార్టీ కూడా తమ పార్టీ ఆఫీసులలో ప్రవేశపెట్టి, ఎక్కడ ఏవిధంగా జరిగింది అనేది పరిశీలించడం మంచి పద్ధతి. అంతేగాని అధికారంలో కాంగ్రెసు వున్నది గనుక యీ అక్రమాలను, అన్యాయాలను కాంగ్రెసుపార్టీ చేయించిందని విమర్శించడం మాత్రం చాలా అన్యాయమని మనవి జేస్తున్నాను. నిజానికి, అధికారమును వుపయోగించుకుని, ఓట్లు సంపాదించుకుని గెలవాలను కున్నట్లయితే మంత్రులయినవారే ఎందుకు ఓడిపోతారు అనే విషయాన్ని ప్రతిపక్ష సభ్యులు ఆలోచించవలసి వుంటుందని చెబుతున్నాను. ఒక్క ప్రతిపక్షమే కాదు, అన్ని పార్టీలవారు కూడా యీ విషయాన్ని తమ పార్టీ ఆఫీసులలో ప్రవేశపెట్టి ఆలోచించవలసి వుంటుంది. అంతేగాని, అధికారములో వున్నది గనుక కాంగ్రెసు పార్టీయే యివన్నీ చేయించిందనడం మాత్రం న్యాయమైన విషయం కాదని మరొకసారి మనవి జేస్తున్నాను. కాంగ్రెసుయొక్క సిద్ధాంతాలను, కార్యక్రమాలను, ప్రణాళికలను ప్రజానీకం గుర్తించింది, ఆమోదించింది కాబట్టే తిరిగి కాంగ్రెసు అధికారములోనికి ఎన్నుకోనబడినది. కాంగ్రెసు ప్రభుత్వమే దేశములో వుండాలని ప్రజానీకం తీర్పునిచ్చింది. ఈ తీర్పుకు మనం బద్ధులంగా ఉండాలి. ప్రజాస్వామ్య సిద్ధాంతాలను ఆచరణలోపెట్టి సక్రమంగా నడుపుతున్న కాంగ్రెసు ప్రభుత్వమే యిః ముందు పరిపాలన సాగించాలని యింకొకరికి ఆ అర్హత లేదని గత మూడు ఎన్నికలలోను ప్రజానీకం తీర్పునిచ్చింది. దానికి కారణం ఏమిటోకూడా యితర పార్టీలవారు ఆలోచించు కొనవచ్చును. కమ్యూనిస్టులకు ప్రజాస్వామికంపట్ల విశ్వాసంలేదనేది అందరికి తెలిసిన విషయమే. వారికి ఓట్లు యిచ్చి వారిని గెలిపించడం ప్రమాదకరమని గ్రహించింది ప్రజానీకం. కాంగ్రెసువారు కేవలం అధికారంతో ఓట్లు సంపాదించలేదు. వారియొక్క ప్రణాళిక ప్రజల ఎదుటపెట్టి, యీ ఆయిదేళ్లలో మేమీ కార్యక్రమాలను సాధించబోతున్నాం అని ప్రజానీకమునకు తాముచేయనున్న, చేసిన కార్యక్రమాలను వివరించి ఎన్నుకోనబడి వచ్చినారు. ఇది చాలా సంతోషించవలసిన విషయము. అందుచేత ఎన్నికలలో జరిగిన అక్రమాలన్నీ కాంగ్రెసు పక్షమే చేయించిందనడం మాత్రం భావ్యంకాదని వారికి మనవిజేస్తున్నాను. మొత్తం దేశంలోని 21 కోట్ల ప్రజానీకం యీ ఎన్నికలలో పాల్గొని ప్రశాంతముగా యీ కార్యక్రమమును నిర్వర్తించినారు. ఇది చాలా సంతోషించదగిన విషయము. గెలిచినాం అని ఊరుకోనడం కాకుండా కాంగ్రెసు పక్షము, యితర పక్షములు కూడ తమ తమ పార్టీ ఆఫీసులలో యీ విషయాలను ప్రవేశపెట్టి ఎన్నికలలో జరిగిన అన్యాయాలు, అక్రమాలగూర్చి పరిశీలిస్తే బాగుంటుంది. అది మంచిపద్ధతి.

అంతేగాని, యిక్కడ ఆ విషయాలన్నీ చర్చించి ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వడానికి ప్రయత్నించడం మంచి పద్ధతి కాదని నేను అభిప్రాయపడుతున్నాను. శ్రీకొండయ్యగారు నెల్లూరుజిల్లాలో జరిగిన వ్యవహారాలనుగూర్చి చెప్పారు. మా శ్రీకాకుళం జిల్లాలో జరిగిన వాటిగూర్చి యింతకుముందు శ్రీ గున్నయ్యగారు చెప్పారు. ఉద్యోగస్థులు కాంగ్రెసుకు వ్యతిరేకంగా వ్యవహరించారని ప్రచారం చేశారని కూడ వారు చెప్పారు. ఆవిధంగా కొన్నిచోట్ల జరిగివుండవచ్చు, జరగలేదని నేను అనడం లేదు. అయితే అవన్నీ పదవిలో కాంగ్రెసు వుంది గనుక కాంగ్రేసే చేసిందని ఆరోపించడం మాత్రం భావ్యం కాదని మనవిజేస్తున్నాను.

ఇంకా అనేక యితర విషయాలను గూర్చి మిత్రులు చెప్పారు. నేను ముఖ్యముగా ఒక విషయమును గూర్చి మాత్రం చెప్పదలచుకున్నాను, ఋతు పరిస్థితులు, కరువు కాటకాల గూర్చి గవర్నరుగారు తమ ప్రసంగములో పేర్కొన్నారు. దీనిపై చాలా మంది సభ్యులు, ప్రభుత్వము కూడ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొనకపోవడం చాల విచారకరమైన విషయం. ఈ కరువు కాటకానికి గురి అవుతున్న రైతాంగాన్ని గమనించాలి. పంటలు పోతే రెమిషన్ యిచ్చాము, లోన్ ఇచ్చాము అంటే సరిపోదు. దానినిగూర్చి ప్రత్యేక శ్రద్ధ అవసరమని నేను ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను. కరువు కాటకాలకు నిలయమైన రాయలసీమ ప్రాంతము నుండి మన ముఖ్యమంత్రిగారు వచ్చారు, వారికి యీ విషయాలన్నీ బాగా తెలుసు, రెమిషన్ యిచ్చినంతమాత్రాన పరిస్థిలు బాగు పడతాయా? కరువు శాశ్వతంగా తొలగిపోతుందా? రైతాంగం ఏ విధంగా వుంది? అనే విషయాలు అలోచించాలి. అప్పుడు పరిష్కారానికి పూనుకోవాలి. శ్రీకాకుళం, విశాఖపట్నం, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో యీ సంవత్సరం పరిస్థితులేమీ బాగాలేవు. దురదృష్టవశాత్తు యింకా మనం పాత రూల్సునే అమలు జరపడం జరుగుతున్నది. ఫామిన్‌కోడ్ ఎప్పుడో రూపొందించబడినది. అప్పటికీ, యిప్పటికీ పరిస్థితులెంతో మారాయి. ప్రస్తుత పరిస్థితుల కనుగుణ్యంగా వాటిని మనం సరిదిద్దుకొనవలసిన అవసరమెంతయినా వున్నదని మనవిజేస్తున్నాను. నాలుగణాలకంటె తక్కువ పంటవుంటే అది కరువు ప్రాంతంగా ప్రకటించవచ్చునన్నారు. కాని ఆచరణలో మాత్రం ఆ విధంగా గమనించడం లేదు. నాలుగణాలకు తక్కువగా వున్నప్పటికి లెక్కలు తీసుకొనడం పైకి పంపించడం, రెమిషన్ యివ్వడం యీ మొదలైన చిక్కులెందుకని తహసిల్దార్లు నాలుగణాలు వుందని వ్రాయడం, దానిని రెవిన్యూ యినస్పెక్టర్లు ఆరణాలకు పెంచడం జరుగుతున్నది. అనేక పరిశ్రమలకు సంబంధించి యీనాడు ప్రభుత్వం బోర్డులను స్థాపిస్తున్నది. కాని వ్యవసాయమునకు సంబంధించి మాత్రం ఏవిధమైన కృషిచేయడం లేదని చెప్పడానికి నేను చాలా విచారిస్తున్నాను. రైతు గనుక ఒక సంవత్సరం పంట దెబ్బతింటే దానిని తట్టుకోనడానికి అతడెన్నో సంవత్సరాలు శ్రమపడవలసి వుంటుంది. అన్ని రంగాలలోని కార్యక్రమాల వలెనే వ్యవసాయ రంగమునకు సంబంధించి కూడా ప్రభుత్వం క్షుణ్ణంగా తెలుసుకొనడానికి ప్రయత్నించి, రైతుకు ప్రోత్సాహము, సహకారము యిచ్చి యీ రంగాన్ని అభివృద్ధికి తీసుకు రావడానికి ప్రభుత్వం యిప్పటికైనా ప్రయత్నించాలి. ఎప్పుడో పదిహేను, యిరవై ఏళ్ల క్రిందట కుమారప్ప కమిటీని నియమించడం,

వారుకొన్ని సూచనలు చేయడం జరిగింది. ఆతరువాత ఎటువంటి ప్రయత్నమూ జరుగలేదు. రెండవ పంచవర్ష ప్రణాళిక ముగించుకుని, మూడవ ప్రణాళికలో మరికొన్ని కార్యక్రమాలు సాధించుకొననున్న యీ సమయములో రైతుల పరిస్థితిని క్షుణ్ణంగా తెలుసు కొనడానికి ఒక కమిటీని నియమించి తద్వారా వారి అభివృద్ధికి కృషి చేయవలసివుంది. శ్రీకాకుళం జిల్లా జమీందారీ ఈనాం గ్రామాలతో కూడినది. ఈనాములు రద్దు చేయబడినవి. ఎనిమిది, తొమ్మిదేళ్లు గడిచినప్పటికి ఏపోటెక్నికల్ అడ్జస్ట్మెన్స్ పేరిట అక్కడ తెగిపోయిన చెరువుల మరమ్మతు చేయడానికి పూనుకొనడంలేదు. ప్రభుత్వం శిస్తువసూళ్లు మాత్రం ఆపుచేయలేదు. పదేళ్లుగా మరమ్మతులు జరుగలేదంటే యింక రైతు ఏవిధంగా బాగుపడతాడో మీరే ఆలోచించండి. ఈ విషయం ప్రభుత్వం గమనించాలి. ఇంతకుముందు అనేకసార్లు దీనినిగూర్చి చెప్పడం జరిగింది. ఉద్యోగులను అడిగితే వారేవేవో కారణాలు చెబుతూ ఉంటారు. వ్యవసాయమునకు సంబంధించినంత వరకు, అది ఏప్రాంతమైనా కానివ్వండి, రాయలసీమ కానివ్వండి, సర్కారు జిల్లాలు కానివ్వండి, ఎక్కడయితే కరువు కాటకాలు నిలయం చేసుకున్నాయో ఆ ప్రాంతాలలో కరువును శాశ్వతంగా నివారించడానికి ప్రయత్నించాలి. అది ఏ ప్రాంతమైనా సరే ప్రభుత్వం వెంటనే ప్రయత్నించాలని మరొకసారి చెబుతున్నాను. కుమారప్ప కమిటీ ఇదివరకు అనేక విషయాలను చెప్పడం జరిగింది. అనేక సూచనలు చేయడం జరిగింది. అటువంటి కమిటీనొకదానిని తిరిగి నియమించి ప్రస్తుత పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి, రైతుయొక్క సాంఘిక ఆర్థిక జీవితాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సర్వ ప్రయత్నాలు చేస్తుందని నేను ఆశిస్తున్నాను.

బంజరు భూముల విషయమున్నది. ప్రభుత్వం అనేకమంది బీదలకు బంజరు భూములను పంచడం జరిగినది. ఆనాడు శాసనసభలో మేమందరము దీనిని గూర్చి కొన్ని విషయములు చెప్పడం జరిగింది. బంజరు భూముల పంపకం జరిగే సమయములో ఆఫీషియల్సుతోను, నానఫీషియల్సును కూడిన కమిటీలను నియమించండి, నానఫీషియల్సు కూడ అక్కడ కూర్చుని ఆ బంజరు అందవలసిన వారికి అందుతున్నదీ లేనిదీ గమనించడానికి అవకాశమేర్పడుతుంది. అవి భూములు లేని బీదలకు సరిగా, సక్రమంగా అందుతున్నదీ లేనిదీ వెంటనే తెలుస్తుంది. ఈనాడు అనేకమంది భూకామందులు ఎంతో భూమిని బీదలకు దక్కనివ్వకుండా తమ స్వాధీనం చేసుకొనడం జరుగుతున్నది. మేము యీ విషయాన్ని శాసనసభలో అనేకసార్లు చెప్పడం జరిగింది, అనేక సూచనలు చేయడం జరిగింది.

పాతపట్నం తాలూకాలలో 15 వేల ఎకరాల భూమి వున్నది. 7 వేల ఎకరాలు భూమి...వున్న భూమినికూడ లేదని లెక్కలలో చూపించి...జమిందారీ ఏరియా లివ్వడంవల్ల సర్వే సెటిల్మెంటు అయినప్పటికీ; ఇది బంజరు భూమి అని తెల్సినప్పటికీ, లేదని మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. ఇచ్చిన భూమిని తామే స్వాధీనం చేసుకొన్నారు. ఈ విషయాలన్నీ బైటపెట్టడానికి-నేను అక్కడవున్న తాలూకా అధికారులకు కూడ తెలియచేశాను. ఎవరెవరికి యిచ్చారు; ఎంతెంత యిచ్చారు అనేది నేనడిగి 3 మాసాలు అయినది. ఇంత వరకు ఏ కాగితమూ రాలేదు. అందువల్ల యీ విషయంలో పునః పరిశీలన

చేయాలని కోరుతున్నాను. సామాన్యమైన బీద ప్రజలకు యివ్వాలనే సముద్దేశంతో కాంగ్రెసు ప్రభుత్వాలు యిట్లా చేస్తున్నాయి. కాంగ్రెసు ప్రభుత్వాలు చేస్తున్న మహత్తరమైన కార్యక్రమాలు ప్రజల్లో సరైన విధంగా ప్రచారం సాగించి వుంటే యీ ఎన్నికలలో కాంగ్రెసుకు విజయం యింకా అఖండంగా లభించి వుండేది. ఈనాడు కాంగ్రెసు తలపెట్టిన కార్యక్రమాలు సామాన్య ఆటంకాలవల్లనో ఉద్యోగస్తులు తప్పుమార్గంలో పట్టడం మూలంగానో ఆచరణలో పెట్టడానికి వీలుకాక పోవడంవల్లనో కొంత అడ్డుపడినందు వల్లనే యీనాడు స్వతంత్రపార్టీవారు గాని, కమ్యూనిస్టుపార్టీవారు గాని కాంగ్రెసు పార్టీమీద రెండు పెల్లలు విసరడానికి అవకాశం కలుగుతోంది. ఒక్క పార్టీయే యింత కాలం పరిపాలనలో వున్న దేశం మరొక్కదేదైనా వున్నదాయని ప్రశ్నిస్తున్నాను. ప్రజల్లో ఎంత విశ్వాసం లేకపోతే 14 ఏండ్లు పరిపాలన సాగించిన తరువాత కూడ తిరిగి కాంగ్రేసే దేశాన్ని పరిపాలన చేయాలని ఎంచుకొంటారు. ఏ ప్రజాస్వామిక దేశమైనా...అమెరికాగాని, ఇంగ్లాండుగాని...ఇన్ని సంవత్సరాలు ఒక్క పార్టీకే అధికారం యివ్వడం జరగలేదు. కాంగ్రెసువట్ల, కాంగ్రెసు సిద్ధాంతాలపట్ల ప్రజలకు సంపూర్ణమైన విశ్వాసం వున్నది. ఏదో కొద్ది లోటు పాట్లున్నందువల్లనే యీనాడు కమ్యూనిస్టు పార్టీవారుగాని, స్వతంత్రపార్టీ వారుగాని ముందుకువచ్చి రెండు పెల్లలు విసరడానికి అవకాశం కలుగుతోంది. ఈ ఎన్నికలలో సభ్యులు నియోజకవర్గాలలో తిరగడమే కాకుండా జరిగిన విషయాలు తెల్సుకున్నారు. శాసనాలు చేసి అమలుచేయడంలో వచ్చే అక్రమాలకు పరిశీలించి, జరిగిన అక్రమాలను తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసినట్లయితే యీదేశంలో కమ్యూనిస్టు పార్టీకిగాని, యితర పార్టీలకుగాని తావులేదు. ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసం వున్న యింకొకపార్టీ దేశంలో వుండడం అవసరమే. కాని కమ్యూనిస్టులు కోరినట్లు, కమ్యూనిజం యీదేశంలో పనికిరాదని మనమంతా అంగీకరించాము. కమ్యూనిస్టులు వుండ కూడదనేదే ప్రజల ఉద్దేశం కూడాను. సుందరయ్యగారు కమ్యూనిస్టులు ఇండిపెండెంట్లు కలిసి ఒక పక్షంగా ఏర్పడాలని ప్రయత్నం చేస్తున్నారు. 1952లో మదరాసులో కూడ యిటువంటి ప్రయత్నం చేశారు. అది భగ్నం అయింది. ప్రకాశం, విశ్వనాథంగార్ల వంటి వారినికూడ అందులోకి తీసుకోవాలని చూచారు. అది సాధ్యపడలేదు. ప్రజాస్వామ్యంమీద విశ్వాసం వున్న గ్రూపు ఏదైనాసరే, అవసరం వచ్చిననాడు ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకుంటామంటే అందుకు కాంగ్రెసుకూడా సంతోషిస్తుంది. అందువల్ల స్వతంత్రులుగాని, యితర పార్టీలవారుగాని కమ్యూనిస్టుల వలలో పడకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోడానికి పూనుకోవాలని కోరుతున్నాను. అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి అభినందనలర్పిస్తూ నేనింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ టి. మురళీధరరెడ్డి:—అధ్యక్షా, గవర్నరుగారు ఉభయసభల సమిష్టి సమావేశములో ప్రసంగించిన సందర్భములో ధన్యవాదములు తెలుపుతున్నాను. వారి ప్రసంగములో ఎలాంటి తళుకు చెళుకులు లేవు. వారు వాస్తవము మాత్రమే చెప్పారు. దేశం మొత్తంపైన ఎన్నికలు శాంతియుతంగా జరిగాయి. ప్రతిపక్ష నాయకులు పెద్దలు ఎన్నోరకాల విమర్శలు చేస్తున్నారు.

తప్పులెన్నువారికి తమతప్పులు తెలియవన్నట్లు వారు ఏమి అన్యాయాలు చేశారో తెల్సుకోకుండానే ప్రభుత్వంపైన నేరారోపణ చేస్తున్నారు. ఈ ఎన్నికలలో వారు ఒక కొత్త విధానం అవలంభించారు. ఎన్నికల ప్రచారానికి వెళ్లే కాంగ్రెసు నాయకుల త్రోవలో గోతులు త్రవ్వివారు అందులో పడేటట్లు చేయడానికి ప్రయత్నించారు. ఖమ్మంజిల్లాలో యిటువంటివి చాలా జరిగాయి. సిద్ధారెడ్డిగారు యిటువంటి ప్రమాదంనుంచి కొద్దిలో తప్పించుకోగలిగారు. కాంగ్రెసు వారిని ప్రజాస్వామిక పద్ధతిలో ఎదుర్కోలేక ప్రజలను మభ్యపెట్ట డానికి, ప్రజలకు కాంగ్రెసువారు ఏమీచెప్పుకోడానికి అవకాశం కలిగించకూడదని ప్రయత్నంచేశారు. ప్రభుత్వోద్యోగులు, పోలీసులువారికి తోడ్పడనందునవారికి బాధగావుంది. ఒకనియోజకవర్గములో కమ్యూనిస్టుపార్టీకి సంబంధించిన ఒకడాక్టరు తన యిష్టంవచ్చిన వారికి ప్రజలు ఓటు యివ్వలేదని, తన దగ్గరకు వచ్చిన రోగులను ఎవరికి ఓటు చేశారో వారి దగ్గరకే వెళ్లి ఔషధం తెచ్చుకోమని చెబుతున్నాడు. **M.B. B.S.** చదువుకొన్న డాక్టరు తన కర్తవ్యాన్ని మరచి యీ విధంగా చెప్పడం ఎంతవరకు సమంజసమో వారేతెల్సుకోవాలని కోరుతున్నాను. ఏది జరిగినా ఎన్నికల సమయంలో ఎన్నికలకే ముడిపెట్టడం జరుగుతుంది. అదిసరైనది కాదని విన్నవించుకొంటున్నాను. మూడవ ప్రణాళికలో మన రాష్ట్రాభివృద్ధికి మహత్తరంగా తోడ్పడే రెండు కార్యక్రమాలకు సరైన స్థానం యివ్వకపోయి నందుకు చింతిస్తున్నాను. విద్యుచ్ఛక్తి రహదార్ల విషయంలో మన ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోలేదని నా అభిప్రాయం. విద్యుదుత్పత్తి పెంచడానికి మనకు శక్తివున్నది. అందుకు తగు ప్రయత్నం జరుగలేదని చింతిస్తూ అవకాశం చిక్కినప్పుడు, దీనిని సరిదిద్దాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మనం ఏన్నో త్యాగాలు చేసి, కష్టపడి భాషా ప్రయుక్తరాష్ట్రాలను ఏర్పాటుచేసుకున్నాము. ఒకరి సహకారం మరొకరికి వుంటుందనీ, అందరూకూడ అభివృద్ధిచెంది దేశాన్ని బలిష్టం చేయాలనీ అనుకొన్నాము. ఇదివరకు మన ప్రక్క రాష్ట్రాలలో స్నేహ పూర్వకంగానే కొన్ని విషయాలలో కొన్ని ఒడంబడికలు చేసుకొన్నాము. అందులో నీటి పారుదల విషయం ఒకటి, 1951 లో మన రాష్ట్రం ప్రక్క రాష్ట్రాలతో ఒక ఒడంబడిక చేసుకొన్నది. అప్పట్లో నిపుణులుకూడా ఆ సమా వేశాలలో పాల్గొన్నారు. బాగా చర్చించి తదుపరి ఒక ఒడంబడికకు వచ్చారు. కాని ఏ కారణంచేతనో మన రాష్ట్రాలవారు దానిని తిరుగదోడారు. మన రాష్ట్రం వ్యవసాయరంగంలో చాలా ముందంజవేసినదని మన రాష్ట్రానికే కాకుండా ఇతర రాష్ట్రాలకు తిండిగింజలను సరఫరాచేస్తున్నందుకు వారి రాష్ట్రాలు ఎందుకు అభివృద్ధి చెందకుండావున్నదో కారణాలు ఆలోచించియో, ఏకారణంవల్లనో తెలియదు- దానిని తిరుగదోడడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం జోక్యంకలిగించుకుని 1951 ఒడంబడికను గౌరవించడానికి చూడక ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటుచేసారు. అదే గుల్హాతీ కమీషన్‌వారు ఇప్పుడు, అప్పుడు అని కాలక్షేపం చేస్తున్నారు. మన రాష్ట్రంలో నీటి పారుదలకు విద్యుచ్ఛక్తికి ఎన్నోఏర్పాట్లు చేసుకున్నాము. అవి పురిట్లోనే ఆపుచేయబడ్డాయి. ఈ కమిషన్ తొందరగా నిర్ణయాలకు వస్తేనే కాని మన పథకాలు అమలు జరగడానికి అవకాశంలేదు. మన ప్రభుత్వం సాధ్యమైనంత శీఘ్రంగా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడిచేసి సరియైన పద్ధతిలో

కమిషన్ అభిప్రాయం వచ్చేటట్లు చూడాలని, వెంబడే మన పథకాలను అమలు పరచి తద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నీరు, విద్యుచ్ఛక్తి లభించేటట్లు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ సందర్భంలో ఒక చిన్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. మా మహబూబ్‌నగరం జిల్లాలోని అలంపూర్ తాలూకాకు రాజోలిబండ మళ్లింపు పథకం క్రింద నీళ్ళు ఇస్తున్నారు. దాదాపు 20 వేల ఎకరాలకు రెండు సంవత్సరాలుగా నీరు ఇవ్వబడుతోంది. కాని అది సరియైన సమయంలో ఇవ్వబడడంలేదు. ఎప్పుడు ఏకాలంలో చూచినా పంటలు పండుతాయనే నమ్మకంపోతోంది. ప్రతి సంవత్సరం కాలువ తెగడం, అందువల్ల చేనులు ఎండిపోవడం జరుగుతోంది. 1961-62లో కాలువతెగి 20 రోజులవరకు రిపేరు చేయకపోవడంవల్ల మంచి కాలంలో వెన్ను వచ్చేసమయంలో వరిచేలు ఎండి పంటలు పూర్తిగా నాశనం అయినాయి. రివెన్యూ మంత్రిగారు ఆప్రాంతాలకు వెళ్లి చూచివచ్చారు. కాని రైతులకు ఎలాంటి సహకారం దొరుకలేదు. అక్కడ తక్కావి అప్పులను వసూలు చేయడానికి ఏర్పాటు చేస్తున్నారు. వారికా పంటలు లేవు. పెట్టిన పెట్టుబడి వారికి రాలేదు. విత్తనాలుకూడా వారికి రాని సందర్భంలో వారినుంచి తక్కావీలను వసూలు చేయడానికి పశువులనుకూడ అమ్మే ఏర్పాట్లు చేస్తున్నారు. పశువులు పోయినతరువాత పెట్టుబళ్లురాని పరిస్థితులలో ఏ విధంగా సేద్యం చేసుకోవాలి. ఏ విధంగా ప్రజలకు పంట అందించగలమో ఆలోచించు కోవాలి. ప్రభుత్వం రాజోలిబండ డైవర్షన్‌స్కీము క్రింద ఇవ్వబడిన తక్కావీలను ఈ సంవత్సరం నిలుపుదలచేసి వారికి అవసరమైన ద్రవ్యసహాయంచేసి సరియైన పద్ధతిలో నీటి సప్లై చేయడానికి ఏర్పాటు చేయాలి. ఈ పర్యాయం మెట్టపైరుల కొరకు నీరు ఇచ్చారు, రివెన్యూ డిపార్టుమెంటువారు ఏప్రెలు అంతం వరకు అని, ఇరిగేషన్ డిపార్టుమెంటువారు మార్చి అంతంవరకు అని చెప్పారు. కొంత మంది వేరుశెనగ వేసారు, మరికొంతమంది ఏమీ వేయలేదు. వేసినవారుకూడా ఆలోచ నలో పడి కొంత ఆలస్యంచేసారు. ఏప్రెలు అంతంవరకు నీరు ఇస్తేనేతప్ప పైరు పంటకురాదు. వర్షాకాలంలో పంటపోవడం కాకుండా ఈ పర్యాయంకూడా పంట నష్టం అవుతుంది కనుక ఏప్రెలు అంతంవరకు నీరుఇచ్చి కాలువ తెగినచోట తొందరగా రిపేరుచేయించి వచ్చే వర్షాకాలంలో సరియైన పద్ధతిలో నీటిగ్యారంటీ రైతుకు కలిగించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

* శ్రీ వి. శేషావతారం (నరసాపురం):— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి నేను అభినందిస్తున్నాను. స్థూలంగా ఆంధ్రదేశ పరిస్థితులను భవిష్యత్ కార్యక్రమాలను వారు తమ ప్రసంగంద్వారా మనవిచేసారు. అది కోరికల జాబితాగా తయారుకాకుండా బహుసంక్షిప్తమైన మాటలతో కర్తవ్యబోధకంగ గవర్నరుగారు మనకు తమ ప్రసంగముద్వారా అందచేసారని నేను భావిస్తున్నాను. ఆంధ్రదేశంలోని ఎన్నికలు బహుప్రశాంతంగా జరిగాయని వారు అందులో పేర్కొన్నారు. ఈ విషయం అక్షరాలా నిజమని నేను భావిస్తున్నాను. ఏ చిన్న శుభకార్యం జరిగినప్పటికి ఎక్కడనో చిన్న చెంబు పోయిందనో, ఏదో accident అయినదనో, ఏవో చిన్న గందరగోళాలు కనిపిస్తూనే ఉంటాయి. అంతమాత్రాన శుభకార్యం బాగా జరుగలేదని మొత్తంగా వ్యాఖ్యానంచేస్తే ఎలావుంటుందో,

అదేవిధంగా ఆంధ్రదేశంలోని అనేక నియోజకవర్గాలలో లక్షలాది ప్రజలు ఎన్నికలలో పాల్గొనినపుడు అక్కడక్కడ స్వల్పంగా జరిగే సంఘటనలను ఉదాహరణగా తీసుకొని ఎన్నికలు బాగా జరుగలేదుఅని అభిప్రాయపడడం న్యాయమైన విషయంకాదు. కమ్యూనిస్టుపార్టీ తరఫున ప్రతిపక్షం వారి తరఫున చెప్పిన పెద్దలు ఆమాటలు చెప్పడం మరింత అన్యాయమైన విషయమని నేను భావిస్తున్నాను. వారు ఏ కారణాలవల్ల ఈ ప్రజాతంత్ర పద్ధతులలో జరుగవలసిన ఎన్నికలకు ప్రమాదం ఏర్పడిందని భావిస్తున్నారో ఆ ప్రమాదాలు వారి వల్లనే జరిగాయని స్పష్టమైన ఉదాహరణలు కన్పిస్తున్నాయి. నా నియోజకవర్గం నరసాపురం శాసనసభా నియోజకవర్గం. ప్రతిపక్ష నాయకులు వారి లోపాలను తెలుసుకోవాలని అభిప్రాయంలో వున్నట్లయితే ఏ దోషాలు వారివల్ల జరిగాయో నేను సుస్పష్టంగా రుజువు చేయగలనని చెబుతున్నాను. ధనం ఉపయోగించబడింది ఈ ఎన్నికలలో అన్నారు. ధనవంతులతో స్నేహంచేసి ఆ ధనం సహాయంతో ఇతర నియోజకవర్గాలలో తాము పోటీచేసిన సంఘటన పశ్చిమ గోదావరి జిల్లాలో అందరికి తెలిసిన విషయమే. ధనం ఉపయోగించడం తమ ద్వారానే హెచ్చుగా జరిగిందని నేను చెబుతున్నాను. నరసాపురం నియోజకవర్గంలో అయిదారు గ్రామాలలో ఈ రీతిగా ధనం కమ్యూనిస్టుపార్టీచే ఉపయోగించబడిన సంఘటన రుజువుకు సాక్ష్యానికి రాకపోవచ్చును. కాని మనస్సుకు అర్థం అయ్యే విషయం, మనం భోగట్టాచేస్తే లోపాయికారీగా అందరికి తెలిసిన విషయం. రెండవది, సారాయి పోయించడంవంటి విషయాలు, ఉదాహరణకు చెబుతున్నాను. నరసాపురం నియోజకవర్గంలో సారాయి ఉత్పత్తి చేయడంలో చాలా హెచ్చు మొత్తం ఉత్పత్తి చేసేవారని చెప్పే wholesale dealers అందరూ కమ్యూనిస్టుపార్టీ వెంటబడి వారిని ప్రోత్సాహంచేసినవారే. ఒకానొకచోట ఎలమంచిలి అనే గ్రామంలో ప్రభుత్వమువారు వచ్చి సారాయిపట్టుకుంటె "చూడండి, ఇటువంటి ఘోరం అన్యాయం చేస్తున్నది కాంగ్రెసుపార్టీ" అని ఆ నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ బహిరంగ సభ పెట్టి సారాయిని పట్టుకొనడం చాలఘోరమైన కార్యంక్రింద వర్ణించడం జరిగింది. అదే కనుక శ్రీ సుందరయ్యగారివంటి పార్టీపెద్దలు వింటె తమపార్టీ అవినీతితో ఏపరిస్థితికి దిగజారిపోయినదో చూచి చాలబాధ పడేవారని నాఅభిప్రాయం. అంతేకాదు, సారాయిని పట్టించడంలో కాంగ్రెసు కార్యకర్త శ్రీ నాగేశ్వరరావు గారికి భాగం ఉందని ఆయన యింటిమీదికి వెళ్లి త్రాగిన వారంపరిని పంపించి ఆయన మీద దౌర్జన్యం చేసిన సంఘటన అందరకు తెలిసినదే. అంతేకాదు. మేడవాగు గ్రామంలో ప్రముఖ కార్యకర్త శ్రీ అద్దాల వెంకటరత్నంగారు ప్రచారానికి వెళ్లినప్పుడు ఎవరైతే సారా ఉత్పత్తి చేస్తారని పిలువబడుతున్నారో వారు అమాంతం వచ్చి త్రాగి చేతినికరిచి మెడలోఉన్న లాకెట్‌ను లాగేసి కలహానికి దిగిన సంగతి పోలీసువారి ద్వారా కోర్టులో విచారణకు వచ్చినసంగతి అందరకూ తెలిసినదే. ఈ విధముగా ఎక్కడ సారాయి కంపెనీ ఉందని అనుమానించబడినదో అక్కడ కమ్యూనిస్టు పార్టీజండాలు లేచాయి. వారందరూవచ్చి మాకు వ్యతిరేకంగా తీవ్రంగా ప్రచారం చేశారు. సారాయి పోయించడం కమ్యూనిస్టు పార్టీద్వారా జరిగిందని నేను సవినయముగామనవి చేస్తున్నాను. లోపాయికారిగా తెలుసుకోవాలని కోరిక ఉంటే స్పష్టముగా రుజువుచేయ గలనని మనవిచేస్తున్నాను.

అంతేకాదు, ఈ ఎన్నికలలో మొత్తంమీద చూస్తే కాంగ్రెసుపార్టీకి ప్రజలు యిదివరకు ఎన్నడూలేనంత అభిమానం చూపించారని నేను భావిస్తున్నాను. కారణం ఏమంటే 1952 సంవత్సరం ఎన్నికలలో కాంగ్రెసు పట్ల ప్రజలు కొంత కోపాన్ని వెల్లడించిన సంగతి, ఆ ఎన్నికలు కాంగ్రెసు వ్యతిరేక ఎన్నికలుగా జరిగిన సంగతి అందరకు తెలిసినదే. 1955 సంవత్సరంలో జరిగిన ఎన్నికలు కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకమైన ఎన్నికలుగా జరిగాయి. ఆరోజున కాంగ్రెసుపార్టీ, ఆనాటి కృషికార్ లోక్‌పార్టీ, ప్రజాపార్టీ యితర ప్రజాస్వామిక పక్షాలు కలిసి ఐక్యంగా కమ్యూనిస్టు పార్టీని ఎదుర్కొనడం జరిగింది. తద్రీత్యా ఆ ఫలితాలు ఆ విధముగా ఉన్నవి. కాని యీనాడు జరిగిన ఎన్నికల స్వరూపం వేరుగాఉంది. ఈనాడు కాంగ్రెసు వెనకాల ప్రజాపార్టీలేదు, కృషికార్ లోక్‌పార్టీగాని స్వతంత్రపార్టీగాని లేదు. అదే విధముగా యితర ప్రజాస్వామ్య పక్షంవారు ఎవరూలేకుండా ఎవరిమట్టుకువారు విడిగాస్వతంత్రుడుగా, అస్వతంత్రుడుగా పోటిచేసినసందర్భంలో కాంగ్రెసు వాదులలో వైరుధ్యములు పెట్టుకుని తమలోతాము అంతఃకలహాలతో బాధపడుతూ ఉన్నసమయంలో కమ్యూనిస్టు పార్టీని ఎదుర్కొని ఆంధ్రదేశంలో మొత్తంమీద 177 సీట్లు పొందగలిగాం అంటే సామాన్యమైన విషయంకాదు. గత శాసనసభలో కాంగ్రెసుకు 200 స్థానాలున్నాయి. ఆపైన కాంగ్రెసుపార్టీలో కలిసిన స్వతంత్ర అభ్యర్థులతో సహా 230 స్థానాలు ఉండేవి. నికరంగా 200 స్థానాలు కాంగ్రెసుకు ఉన్నమాట వాస్తవం. అంతఃకలహాలతో వ్యతిరేక వాతావరణంతో ఉన్నప్పటికీ నిక్కచ్చిగా బంగారంలాంటి 177 సీట్లు కాంగ్రెసుకు లభించినాయి. తద్వారా వచ్చిన అభ్యర్థులు యిక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాని కమ్యూనిస్టు పార్టీవారుగాని యితర పార్టీలవారు గాని తమకు వచ్చిన సీట్లన్నీ సొంత బలమని అభిప్రాయ పడితే ఆత్మవంచన చేసుకుంటున్నారని చెప్పగలను. అది కేవలం వారిబలంకాదు. వారికి అనేక రకాలుగా కలిసివచ్చిన దుర్వ్యాపారాలబలం కాని వాస్తవమైన బలంకాదని ఎన్నికలు రుజువు చేశాయని నమ్ముతున్నాను. అంతేకాదు, ఈ ఎన్నికలలో కులతత్వంతో ప్రయత్నం చేసినవారు పరాజితులయినారు మత తత్వం పేరుతో ప్రయత్నించినవారు పరాజితులయినారు. కనుక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్న కాంగ్రెసుకు ప్రజలు సరియైన తీర్పుయిచ్చి అధికారాన్ని, అవకాశాన్ని యిచ్చారని కాంగ్రెసుపట్ల భక్తి విశ్వాసాలను ప్రకటించారని నేను భావిస్తున్నాను. చెదురుగా జరిగిన సంఘటనలు కాకుండా మొత్తంమీద చూస్తే ఎన్నికలు ప్రశాంతంగా చక్కగా జరిగాయనే ప్రశంసలను బలపరుస్తున్నాను. తరువాత మన అందరికీ సంబంధించిన నదీజలాల విషయం ఆంధ్రజాతి జీవన్మరణసమస్య, పార్టీలకు అతీతమైన ఆంధ్రజాతీయ సమస్య, వ్యవసాయం అభివృద్ధి కావాలంటే నదీజలాల సమస్య పరిష్కారం కావాలనే సంగతి గవర్నరు తన ప్రసంగంలో ఉదహరించడం ప్రశంసించ తగిన విషయం. ఈమధ్య పేపర్లలోని ప్రకటనలు చూస్తే 1951 నాటి ఒడంబడికను కట్టుబడి మాత్రం ఆంధ్రదేశం ఉంది, దానిని అమలు జరిపి తీరాలనే నిర్దుష్టమైన నిక్కచ్చిఅయిన వైఖరి అవలంబించడం లేదేమోననే అనుమానం, భయం కలిగిస్తాయని ఒప్పుకోక తప్పదు. కారణం ఏమంటే మనం తగవులాడుకుని యితరులను సర్దుబాటు చేయాలని అడగడంలో మన పూర్వపు వైఖరికి కట్టుబడి

ఉన్నట్లు కాకుండా కొంతవరకు సర్దుబాటు చేసుకుందాం ఒడంబడిక చేసుకుందాం అనేభావాన్ని లొంగుబాటు తనాన్ని వెనులుబాటు తనాన్ని కనపరచినట్లు అవుతుందేమోననే సంకోచం నాకుంది. గతప్రభుత్వం ఏ నిర్దుష్టమైన వైఖరి తీసుకుందో ఆవైఖరిని మరల పునరుద్ఘాటన చేసి దానిని సాధించడానికి ముఖ్యమంత్రి గారు మంత్రిమండలి తీవ్రతరంగా కృషిచేసి దానిగౌరవం నిలిపి ఆంధ్రజాతికి చిరకాలమైన కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టాలని నేను వారిని కోరుతూ తమదగ్గర శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ కె. గోవిందరావు(అనకాపల్లి):—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగము పై జరుగుతున్న చర్చలో నాకు అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞత. గవర్నరుగారి ప్రసంగంలో ఉన్న అనేక అంశాలను గురించి సోదరసభ్యులు మాటలాడారు. వాటి అన్నిటిగురించి చెప్పడానికి నాకు యిక్కడ అవకాశం లేకపోయినప్పటికీ ఒకటి మాత్రం కనిపిస్తున్నది. వాస్తవ పరిస్థితులను సరిగా దృష్టిలో పెట్టుకుని మన రాష్ట్రాన్ని అభ్యుదయ పథంలో నడపడానికి కావలసిన ఉత్సాహాన్ని కలిగించడంలేదు మార్గాన్ని చూపించడం లేదు అనేమాట అనేకమంది సభ్యులు చెప్పారు. నా అభిప్రాయం కూడా అదే. నేను ఒకటి ఉదాహరణ యివ్వదలచుకున్నాను. విశాఖపట్టణం జిల్లాకు సంబంధించినంతవరకు అలాగే మరికొన్ని ప్రాంతాలలో పంటలు—ఏవో కొద్దిగా ప్రాంతాలలో ఋతుపరిస్థితులు అనేదాంట్లో చెప్పి కొన్నిప్రాంతాలలో పంటలు సక్రమంగా లేకపోయిప్పటికీ మొత్తంపైన అనుకూలంగానే ఉన్నాయి, ఎక్కడైనాపోతే వాటికి కావలసిన నివారణోపాయం ఆలోచిస్తున్నాం అనే పద్ధతిలో వ్రాయబడిఉన్నది. ఇది వాస్తవానికి అనుగుణంగా లేదని ఈ సందర్భంలో సవినయంగా మనవి చేయదలచుకున్నాను. ఎందువల్లనంటే సరిగ్గా యిప్పుడే గత ఆరు సంవత్సరాలలో మిగిలిపోయిన శిస్తు బకాయిలు విశాఖపట్నం జిల్లాలో లెక్కలు వేయని కారణంవల్ల మిగిలిపోయిన సెస్సులు సర్ చార్జీలు అనేకమైన భూమిశిస్తు బకాయిలు ఆరు సంవత్సరాలవి వసూలు చేస్తున్నారు.

ఒకవైపునుంచి పంటలు పోయినవని ఒప్పుకొంటూనే మరొకవైపునుంచి ఈ రకముగా శిస్తులు బకాయీలు, మైనరు ఈనాములమీద వేసిన పన్నులు అన్నీ ఒకేసారి ఎన్నికలు అయిపోగానే మొత్తము అంతా వసూలు చేయడానికి ప్రయత్నము చేయడము చాల దారుణమైన, విచారకరమైన పరిస్థితి అని మనవి చేస్తున్నాను. మా ప్రాంతంలో 1958 అక్టోబరులో పెద్ద వరద వచ్చింది. వసూలు చేయవలసిన బకాయీలు అప్పటికి నిలుపుదల చేశారు. ఆ తరువాత కూడ పంటలు సక్రమముగా పండటములేదని శిస్తు వసూళ్లు suspend చేస్తూ వచ్చారు. మైనరు ఈనాములకు సంబంధించినంతవరకు లోగడ క్విట్ రెంటు ఎకరానికి ఒకరూపాయి, రెండు రూపాయిలు పన్ను వుండేదానికి బదులుగా ఇప్పుడు రైత్వారీ రేటును నిర్ణయించిన సంగతి అందరకు తెలుసు. ఎన్నికలు అయిపోగానే 6 సంవత్సరాల బకాయీలు రెవెన్యూ అధికారులు పట్టుదలగా, నిర్బంధముగా వసూలు చేయడం జరుగుతోంది. ఒకవైపున మాటలలో పంటలు పోయినవని ఒప్పుకొంటూ ఆచరణలో మొత్తము బకాయీలన్నీ ఒకేసారి వసూలు చేయడమే నివారణోపాయమా అని అడుగుతున్నాను. ఈ ఈనాముల

విషయములో ఇంకొక అన్యాయం జరుగుతోంది. మా జిల్లాలో ఈ ఈనాములు ఎక్కువని అందరికి తెలుసు. లోగడ ఏదో బ్లాక్ సర్వే జరిగినవి కొన్ని వున్నవి. కొన్ని ఎస్టేట్సులో అసలు సర్వే జరగనివి వున్నాయి. లోగడ ఉజ్జాయింపుగా, అంచనాగా వేసిన లెఖ్ఖ ఏదయితే వుందో ఆ విస్తీర్ణమును లెక్కలోకి తీసుకొని పన్నులు వేయడం చాల అన్యాయం. ఒక భూమి 3 వీసాలు వుంది అనుకోండి. వీసముఅంటే 2 ఎకరాలని అంచనాగా వున్న లెక్క. 3 వీసాలు భూమి నాకు వుంటే సర్వేచేసినపుడు అది 3 ఎకరాలకు మించి వుండడము లేదు. 3 వీసాలు అంటే లెఖ్ఖలలో 6 ఎకరాలని వ్రాసి వుంటుంది. అలాంటి పరిస్థితులలో పాత లెఖ్ఖ ప్రకారం బకాయీలు వసూలు చేస్తున్నారు కాని కొత్తసిర్వే లెఖ్ఖ ప్రకారం వసూలు చేయడములేదు. ఇది అన్యాయము. రైతులకు చిత్తపట్టాల రూపములో ఇచ్చినవి ఒకవైపున ఉన్నవి. ఇనాం తహశీలుదారులనుంచి వచ్చిన నోటీసులున్నవి. నికరముగా తేలిన విస్తీర్ణమునుబట్టి లెఖ్ఖ వేయకుండా పాత లెఖ్ఖ ప్రకారం, అంటే రెండు రెట్లుగా బకాయీలు వసూలు చేయడం అమలు జరుగుతున్నది. అసలు ఇచ్చుకోలేని మెరక ప్రాంతాలలోను, పంట దెబ్బ తిన్నచోట ఈ బకాయీలు వసూలుచేసే పద్ధతి తక్షణమే ఆపు చేయాలని మనవి చేస్తున్నాను. పల్లపు ప్రాంతాలలోకూడ ఒకేసారి వసూలుచేయడము కాకుండా 2, 3 వాయిదాలలో వసూలుచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగములోగాని, లేక ఆ ప్రసంగమును బలపరుస్తూ మాట్లాడిన శ్రీ భట్టం శ్రీరామమూర్తిగారి ఉపన్యాసములోగాని వి శా ఖ ప ట్ట ణం జిల్లా అభివృద్ధి గురించి కొంతవరకయినా వుంటుందేమోనని ఆశించాను. విశాఖ పట్టణం జిల్లాలో ఒక కోటి, రెండు కోట్లు ఖర్చుపెడితే నిర్మింపగల కొన్ని మైనరు ప్రాజక్టులున్నవి. 100, లేక 200 కోట్లు ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. వరహా, శారద, తాండవ మొదలైన నదులున్నవి. కొద్ది డబ్బుతో సాధించడానికి వీలున్నప్పటికి గత 15 సంవత్సరాలుగా నిర్లక్ష్యము చేయబడుతున్నవని నేనే కాకుండా మిగిలిన మా జిల్లానుంచి వచ్చిన శాసన సభ్యులంతా అంగీకరిస్తారు. మొత్తము ఆ జిల్లాలో 33 లక్షల ఎకరాల భూమి వుంటే, 8 లక్షలు ఎకరాలు సాగు అవుతోంది. ఆ 8 లక్షలలో నీటి పారుదలవున్న భూమి 4 లక్షల ఎకరాలు. ఎప్పుడో జమీందారులు త్రవ్వించి మరమ్మత్తులు లేకుండా పడివున్న చెరువుల క్రింద 2 లక్షల ఎకరాలు సాగు అవుతోంది. ఎస్టేట్సులో లోగడ రాజులు మహారాజులు త్రవ్వించిన ఏటి కాల్వల క్రింద మిగిలిన 2 లక్షల ఎకరాలు సాగు అవుతున్నది. రాష్ట్ర వ్యాప్తముగా అభివృద్ధి చేసుకొనే టప్పుడు ఏదో ఒక జిల్లా వెనుకబడి వున్నది కాబట్టి ఆ జిల్లాలో వున్న ప్రాజక్టులకు ప్రాధాన్యము ఇవ్వాలని, దానికోసం ప్రత్యేక గ్రాంటులు ఇవ్వాలని అడగడము సబబా అని ప్రభుత్వము వారు అడగవచ్చు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడము ఒకేసారి కాకపోయినా దఫదఫాలుగా అయినా అంటే ఒక ప్రణాళికలో కొన్ని, ఇంకొక ప్రణాళికలో మరికొన్ని ప్రాజక్టులు తీసుకొని పూర్తి చేయాలికదా. రాష్ట్రం మొత్తములో విశాఖ పట్టణము జిల్లా ఒక భాగమయినప్పుడు ఈ జిల్లాలో గత 15 సంవత్సరాలుగా అమలు జరిపిన పథకాలు ఏమిటి అని అడుగుతున్నారు. ఏయే ప్రాజక్టులు నిర్మాణ మయినవని అడుగుతున్నారు. శారదనది వుంది, ఆ

నదికి ప్రాజక్టు కడతారని నా చిన్నప్పటినుంచి వింటున్నాను. ఇప్పటివరకు అదే విధముగా వింటున్నాను. ముసుర్తి దగ్గర కడతారని ఒకసారి అన్నారు. అరుండేల్ డేమ్ దగ్గర కడతారని ఒకసారి అన్నారు. రైవాడ దగ్గర కడతారని మరొకసారి అన్నారు. చివరకు కడకొండ దగ్గర కడితే బాగుంటుందని అన్నారు. ఎన్ని చెప్పినప్పటికి చివరకు ఇంతవరకు ఎక్కడా కట్టడము జరగలేదు. తరువాత గవర్నరుగారు తను ప్రసంగములో ఫ్లడ్ రిలీఫ్ పథకము వేశామని అన్నారు. సందర్భము వచ్చింది కాబట్టి చెబుతున్నాను. అనకాపల్లి పట్టణం వరదలు వచ్చినపుడు మునిగిపోతుంది. అందుచే దానికి అడ్డముగా వున్న ఏటి కట్టను మాత్రమే Strengthen చేశారు. ఒకవైపున Strengthen చేశారు. కాని రెండవ వైపున వదిలివేశారు. ఇక ముందు అనకాపల్లి మునగడానికి బదులు అవతల వైపున వున్న గ్రామాలు మునిగిపోతాయి. ఇక లోయర్ తరహా ప్రాజెక్టులవేద ఒకటుంది. అది తక్కువ డబ్బుతో కట్టడానికి అవకాశము వుంది. దానిని యే కారణాల వల్ల వదలివేశారో మాకు తెలియదు. ముఠా రాజకీయాల వల్ల ఈ ప్రాజక్టు బయటకు రావడానికి వీలు లేకుండా పోయినది. ఇక మిగిలినదంతా గంభీరంగడ్డ ప్రాజక్టు కట్టారు. అంచనాలలో రు. 10 లక్షలుంటే సుమారు 20 లక్షలు ఖర్చు పెట్టారు. అది నీటి పారుదల ప్రాజక్టుగా ప్రారంభ మయినది. మంచినీటి ప్రాజక్టుగా అంతమయినది. రిజర్వాయరు తయారయింది. కాని కాల్వలు మాత్రం త్రవ్వడం మానివేశారు. కాల్ చెక్కుకు ఈ నీరు మళ్లిస్తే సరిపోతుందని అన్నారు. దానిక్రింద 1,000 ఎకరాలు ఆయకట్టుకంటె ఎక్కువ లేదని నాకు జ్ఞాపకము. అలాగే వరహా నదిపైన ఇంకొక ప్రాజక్టువుంది. అదికూడ కడతామని చెప్పారు. కాని అట్లాగే నీరు కారిపోయింది. మూడవ పంచవర్ష ప్రణాళికలో తాండవ ప్రాజెక్టు నిర్మిస్తామని చెప్పారు. అలా రెండవ పంచవర్ష ప్రణాళిక నుండి చెబుతూనే వున్నారు. కాని అవన్నీ కథలుగానే మిగిలిపోతున్నాయి. తాండవా నదిపైన 'గాదిసుమ్మ' వద్ద ప్రాజెక్టు కడతామన్నారు. శాంక్షన్ చేశామన్నారు. కాని అదేమైందో తెలియదు. గంటావారి కొత్తగూడెం దగ్గర ప్రాజెక్టు ప్రారంభిస్తామని చెప్పారు. దానికి 6 లక్షల రూపాయిలు ఖర్చు పెట్టారు. తరువాత సెంట్రల్ గ్రాంటు రాలేదని ఆపేశారు. నేను ఇవన్నీ చెబుతున్నానంటే ఎంతో బాధతో చెబుతున్నాను. మరోవిధంగా భావించవద్దని కోరుతున్నాను. విశాఖపట్టణంజిల్లాలోని రైతులు 80 సంవత్సరములనుండి గొడవ చేస్తున్నప్పటికీ ఆ ప్రాంతంలో ఒక్క ప్రాజెక్టు కూడా లేకపోయిందంటే ఇదంతా వాగ్దానాలను భంగపరచిన చరిత్ర అని చెప్పక తప్పదు. అక్కడ అనేక స్టేటు చెరువులు వున్నాయి. వాటిని ప్రభుత్వం హాండోవర్ చేసుకొన్నది. కాని ట్రాన్సిషన్ పిరియడ్ లో మరమ్మతులు చేయడానికి అవకాశం లేదన్నారు. ఏ కారణాలవల్ల కానీయండి, రాజకీయ ముఠా తగాదాలవల్ల కానీయండి మరేవట కానీయండి విశాఖపట్టణం జిల్లాలో ప్రాజెక్టుల విషయంలోకాని, చెఱువుల విషయంలోకాని, ఆ జిల్లా అభివృద్ధి విషయంలోకాని చూపవలసిన శ్రద్ధ చూపలేదు. ఇప్పటికైనా దీనిని జాగ్రత్తగా ఆలోచించి విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు ఒక డెవలప్ మెంట్ బోర్డు ఏర్పాటుచేసి దానికి గ్రాంటు ఎక్కువచేసి కనీసం మూడవ పంచవర్ష ప్రణాళికలో

నైనా అక్కడ కొన్ని ప్రాజెక్టులు తీసుకోవటం చాలా అవసరమని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో నేను ఆ రెండు జిల్లాల శాసనసభ్యులకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఏ పార్టీనుండి వచ్చినాసరే మనమందరం కలిసి కట్టుగా, పట్టుదలతో మనకు కావలసిన ప్రాజెక్టులను సాధించలేకపోతే ప్రజలు మనలను ఇక్కడకు ఏ కోర్కెతో ఏ ఆశయంతో పంపారో అవి నెరవేర్చినవారం కాకుండా పోతామనేది గుర్తించమని మనవిచేస్తున్నాను.

మద్యపాననిషేధం గురించి కొందరు సభ్యులు చెప్పారు. నేను ఎన్నికల సందర్భంలో గ్రామ గ్రామానికి తిరిగినప్పుడు అచ్చటి స్త్రీలు నాకు ఎంతో ఆందోళనతో చెప్పుకొన్న గోడు ఏమంటే మా కుర్రాళ్లంతా విషం త్రాగుతున్నారు. షుగర్ ఫ్యాక్టరీలోని మొలాసిస్‌తో, నవాసారంతో తయారు చేస్తున్న సారాయిని, ఆ విషాన్ని త్రాగుతున్నారు. దానిని ఎలాగైనా మాన్పించండి అని వారు వేడుకొన్నారు. ఎన్నికలయి ఇక్కడకు వచ్చిన తరువాత మాకు తెలిసిందేమిటంటే తెలంగాణాలో ఇంకా క్రొత్త ప్రాంతాలకు వ్యాప్తి చేయబోతున్నారని అది విని మేము ఆశ్చర్యపడ్డాము. పూర్వంకు ఇప్పటికి ఒక తేడా కన్పిస్తున్నది. పూర్వం పోలీసులు పట్టుకొంటే ఆ సారాయిని మనిషిని మేజిస్ట్రేటు కోర్టుముందు హాజరుపరిచేవారు. ఇప్పుడు ఆ బాధ లేకుండా పట్టుకొన్న సారా త్రాగినంత త్రాగి అమ్ముకొన్నంత అమ్ముకొంటున్నారు పోలీసులు. దానిని ఒప్పుకొన్నా ఒప్పుకోకపోయినా జరుగుతున్న వాస్తవాన్ని ఒప్పుకోవటం మేలు. చెడ్డ పనులన్నీ విఫలం అయ్యాయని మానేస్తారా అని కొండయ్యగారు అడిగారు. మా ప్రాంతంలో త్రాగుడును తగ్గించటానికి ఎన్నో ప్రయత్నాలు చేశాము. మీటింగ్ పెట్టుకొందామంటే వీలులేని పరిస్థితులు వున్నాయి. పిల్లలకు బిళ్లలుపెట్టి, ప్రైజులు ఇచ్చి త్రాగిన వారిని పట్టుకురండి అని చెప్పాము. పోలీసులు కూడ చేయనంత ప్రయత్నం చేశాము. కాని అది సాధ్యం కాలేదు. మన కళ్లఎదుట వారు విషం త్రాగుతుంటే చూడలేకుండా వున్నాము కనుక దానిని అరికట్టలేకుండా వున్నాము. కనుక prohibition తీసివేస్తే కనీసం మంచి సారాయి అయినా త్రాగుతారు. కనుక ఆ ప్రయత్నమైనా చేయటం మంచిదని మనవిచేస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

*_Sri Satyanarayana Raju (Kosigi)_ :—Mr. Speaker, Sir, at the outset let me support the resolution sponsored by Sri B. Sriramamurti thanking the Governor for his address.

The people of Adoni taluk area are very thankful that the Rajolibanda diversion scheme is in good progress. Large areas which are not served by the T. B. P. Low Level Canal will get water for irrigation purposes by the scheme. I think it will be easier for the Government to localise the area that is still left dry. Now there is a regular clamour for water. I hope the Government will be more liberal in including more lands under the wet ayacut. This will not only raise the yield of groundnut and commercial crops but will also provide work for the ryots all through the year. It is better we get the Rajolibanda headworks into our State to enable efficient and smooth functioning of the scheme.

The proposal to extend the life of the Municipal Councils from 3 to 5 years is quite welcome. I would also suggest that the Government be pleased to take up the long contemplated proposal to extend the term of office of the existing Panchayats and Panchayat Samithis from 3 to 5 years. It is only when the period is extended to a period of 5 years that it will be possible for any municipality, panchayat or panchayat samithi to take up schemes and work them out during their tenure.

It will not be out of place if I speak a word on the vehement speech made by the leader of the communist group. In his speech he made a reference about some incident that had taken place in Peda Thumbalam of Adoni taluk which is in my constituency. I assure this House that there was no incident and if at all there was any violence that was used, it was used only by the communist friends and none else. Therefore, I once again appeal to the Communist friends that there was no such incident and if at all there was any such incident, it was only at the instance of the communist friends. With these few words I once again whole-heartedly support the resolution thanking the Governor for his address and also thank the Speaker for giving me this opportunity to speak on this occasion.

*శ్రీ బి. నాగభూషణరావు (వరంగల్):*—అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసముపై నా మనోభావములను ప్రకటించుటకు తమరు అవకాశము ఇచ్చినందులకు నా ధన్యవాదములు. ఈ సభలో పెక్కుమంది నూతన సభ్యులున్న సంగతి మీకు తెలిసినదే. గవర్నరుగారి ప్రసంగములో ఇతర పెద్ద రాష్ట్రమును తీర్చి దిద్దగలిగే పాలసీ వుంటుందేమో ననుకున్నాము. కాని వారి ప్రసంగము క్లుప్తంగా వాస్తవాన్ని కనపరిచేదిగా వున్ననూ ప్రభుత్వముయొక్క కార్యక్రమములను వివరముగా తెలుపకపోవటంవల్ల ఉపన్యాసము కొరకు ఎదురు చూసిన సభ్యులకు, వయోజన వోటర్లకు, అందులో విద్యావంతులకు నిరుత్సాహాన్ని కలుగచేసిందని చెప్పక తప్పదు. బహుశాః ప్రసంగమును గవర్నరుగారు తయారుచేసి వుండరు. అందుకు వారి సహాయకులలో లోపం వుందని చెప్పక తప్పదు. ముఖ్యమంత్రిగారు ఈ విషయమును గమనించి ఇకముందు అయినా సభ్యులకు నిరుత్సాహము, నిరాశ కలుగ చేయకుండా వుండాలని మనవిచేస్తున్నాను.

గవర్నరు గారి ఉపన్యాసములో పన్నుల గురించి పేర్కొన్నారు. ఇప్పటికే పన్నుల భారముతో మధ్య తరగతి వ్యాపారస్తులు, రైతులు బాధపడుచున్నారు. పన్నులు ఎగవేసే వారి సంఖ్య ఎంతయో ఉన్నది. వారిని అదుపులో పెట్టి, వారినుంచి పన్నులు వసూలు చేసిన యెడల 30 per cent వరకు ఆదాయము పెరుగునని చెప్పగలను. ప్రజలు పన్నులు ఎగవేయుచున్నది ఎంతశాతమో ప్రభుత్వము గమనించ గోరుతాను. వాటిని సక్రమంగా తప్పని సరిగా వసూలు చేసిన యెడల, ప్రభుత్వ అవసరములు సులభముగా పూర్తిగా తీరునని, ప్రణాళికలు పూర్తి అగునని చెప్పుటకు సందేహంలేదు. మధ్య తరగతి రైతులు, వ్యాపారస్తులు, ఈ మూడవ పంచవర్ష ప్రణాళిక కాలములో, తమ జీవిత స్థాయిని పెంచుకొనుటకు వీలులేదు. వారికి అధిక పన్నుల భారమగునని చెప్పవలసియున్నది. ధనికులు, భూస్వాములు, తమ యొక్క పన్నులు చెల్లించుటలో గాని, తమ యొక్క విద్యుక్త ధర్మాలను నెరవేర్చుడంలో గాని, లేక గాంధీ

గారి నిర్వచనలో ధర్మకర్తలు అని అనిపించుకోవడంలో గాని సరియైన న్యాయాన్ని కలుగజేయడం లేదని చెప్పక తప్పదు.

ఇక నదీ జలాల విషయంలో ప్రభుత్వము యొక్క policy కచ్చితంగా బయటికి రాలేదు. సంజీవరెడ్డిగారి హయాములో ఈ సమస్య తీరుతుందని ప్రజలు అనుకొంటున్నారు. మనకుఅసలు సమస్యలేదని నేను భావించుచున్నాను. మన ముఖ్యమంత్రి గారు, ప్రజలు అనుకొంటునట్లు Iron hard ఈ Iron hard రెండు రకాలుగా ఉన్నది. Soft iron, Hard iron Soft iron. వంచినా తునగదు. Hard iron ఊరికేనే break అవుతుందని అంటున్నారు. కనుక దీనిని వారు సరిగా తీర్చిదిద్దినట్లయితే, ప్రజలు ఏదైతే అనుకుంటున్నారో దానిని నిలబెట్టుకొన్నవారు అవుతారు. మనకు గొప్ప గొప్ప ఇంజనీర్లు ఉన్నారు. మన పార్లమెంటు సభ్యులైన కె. యల్. రావు గారు ఈ విషయంలో సరియైన సమాధానాన్ని లేక సలహాను ఇవ్వగలరు. సంజీవరెడ్డి గారు ఈ సమస్యను తేల్చక పోలేరు. అటువంటి ఇంజనీర్ల సలహాను తీసుకొంటారని నేను యెంతయో ఆశిస్తున్నాను. అదే రీతిగా అధికార పక్షములో లేని సభ్యులు దాదాపు 123 మంది ఉన్నారు. వారిలో నిపుణులైన కొంతమందిని చెంతకుదీసి వారి సలహాలు కూడతీసుకొనుట ఎంతయో అవసరము. ఒకవేళ ఈ నీటి పంపకంలో మన రాష్ట్రానికి గనుక అన్యాయం జరిగినట్లయితే, ఈ 5 సంవత్సరములు శాసన సభ్యులుగాఉన్న సభ్యులు, మరియు మంత్రి వర్గము తప్పని సరిగా ప్రజలదృష్టిలో తక్కువగా కనిపిస్తారేమో అని భయపడుచున్నాను. రాబోయే సంతతి వారు మనకన్నా, గొప్ప విజ్ఞాన వంతులై తమ యొక్క రాష్ట్ర శ్రేయస్సును చూచుకొనే అవకాశము కలిగి ఉన్నారు. అట్టి వారు మనలను విమర్శించే అవకాశము ఈ సభ ఇవ్వకూడదని నా అభిప్రాయము, ముఖ్యంగా irrigation మంత్రిగారు మన సరిహద్దుప్రాంతమునుంచి వచ్చిన వారు. తమ సరిహద్దును దాటి మననీటిని ఏరీతిగా పోనిచ్చెదరో నాకు అర్థంకావటంలేదు. ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవలసి యుంటుంది. ఈ తగాదాలు పండిత నెహ్రూ గారు చెప్పినట్లు రాష్ట్ర స్థాయిలో పెరగకూడదు. D. M. K. పక్షము గురించి నెహ్రూ గారు చెబుతున్నప్పుడు దక్షిణ, ఉత్తరాది సమస్యలు ఉత్పన్న మవుతున్నాయని వారు నుడివిరి. కాని ఈ నదీజలాల యొక్క సమస్య రాష్ట్ర సమస్యగా మారి కలహములకు దారితీయుట గాని లేక పాకిస్తాన్ హిందూస్థాన్ మధ్య, సింధూనదీ జలముల కొరకు జరుగుచున్న సమస్యగా గాని మీరకూడదని నా అభిప్రాయము. ఒకవేళ 1952 agreement గనుక మొత్తము మార్చినట్లయితే, దాని యొక్క పరిణామాలు ముందురాబోయే సంతతి వారి యొక్క హృదయాలలో ఏరీతిగా ఉండునో మనకు తెలియదు. ఈ రోజున చేసుకొనిన agreement తిరిగి వారు తోసేయవచ్చు. అప్పుడు ఈ agreements అన్నీ వృథా అవుతాయి అనేటటువంటి విషయము మనవి చేస్తున్నాను. ఒకవేళ మద్రాసువారికి గాని, మహారాష్ట్రాలకు గాని, ఇతరులకు గాని, నీరు కావలసిఉన్న యెడల, మన రాష్ట్ర అవసరాలు తీరిన తదుపరి co-existence లేక భారతీయుల మేలుకొరకు మనము నీరు వదలవచ్చు. దానిలో తప్పులేదు. కాని మన అవసరాలు తీర్చక ముందే వారికి నీరు ఇచ్చుట సరియైనదికాదు. ఇక గ్రామీణవైద్య సౌకర్యాలను గురించి మన గవర్నరు గారి ఉపన్యాసములో 15 లక్షల రూపాయలు

ఖర్చుపెట్టి ఆయుర్వేద వైద్యమును అభివృద్ధి చేయుచున్నామని నుడివియున్నారు. కాని ఆయుర్వేదము course ఒకటి స్థాపించినప్పుడు, ఆ course యొక్క వివరాలు గాని, వారికి కావలసినటువంటి సౌకర్యాలు గాని ఈ రోజునకు కూడా కలుగజేయ బడలేదు. ఆ పాఠశాలల్లో పిల్లలు చదువుచున్నారు. ప్రారంభించి అప్పుడే రెండు సంవత్సరాలు అయింది. కాని ఒక నిర్దుష్టమైన ప్రణాళిక వారికి లేకుండానే శుద్ధ ఆయుర్వేద పాఠశాలలు స్థాపించబడినవి. వారికి మోటారుబండ్లు సౌకర్యములు గాని, Science laboratories మొదలైన సౌకర్యములు గాని ఏమీ లేవు.

తరువాత నిరుద్యోగ సమస్య గురించి చెప్పక తప్పదు. మధ్య తరగతి వారు ముఖ్యంగా Backward classes నుంచి వచ్చిన విద్యార్థులు పెక్కు మంది ఈ 10వ తరగతి పరీక్ష పూర్తిచేసి నిరుద్యోగులుగా తిరుగుచున్న విషయము, ఇక్కడ కూర్చొని ఉన్న హెచ్చుమంది శాసన సభ్యులకు తెలుసు. వాళ్ళ వోట్లు అడగడానికి వెళ్ళినప్పుడు, ప్రతి వీధిలో కూడా అటువంటి విద్యార్థుల సంఖ్య ఎంత ఎక్కువగా నున్నదో అందరి సభ్యులకు తెలిసియే యుండును. గోపాల కృష్ణయ్యగారు చెప్పినట్లు, అటువంటి నిరుద్యోగులను ఓటు అడిగినప్పుడు మాబోటి విద్యావంతులకు ఏమి సౌకర్యాలు కలుగజేస్తారని వారినుంచి ప్రశ్న వచ్చింది. అదిపోతే కూలీలలోకూడా ఒక నిరుత్సాహం ప్రబలుచున్నది. ఎన్నో చోట్ల factories ఉన్నాయి. గొప్పగొప్ప సంస్థలు పనిచేయుచున్నాయి. ఈ organised కూలీలలో ముఖ్యంగా వరంగల్లు సమస్య చెప్పక తప్పదు. అక్కడ A.J. Mills అని ఒక బట్టల సంస్థ ఉన్నది. దానిలో అయిదు వేల మంది పనిచేయు చున్నారు. అక్కడ nationalisation scheme ఏర్పాటు చేశారు. దీనిని ప్రభుత్వము ఏంతవరకు ఆమోదించిందో తెలియడం లేదు. కాని 15వందల మంది నిరుద్యోగులు తిరిగి గ్రామాలలో రిజాబండ్లు లాగుతూనో లేక సోమరి పోతులవలె తిరుగుతూనో చెడుపనులకు అలవాటు చేసుకొంటున్నారు. అటువంటి వారి విషయములో ప్రభుత్వము ముఖ్యంగా Labour Minister గారు ఏమి చేయనున్నారో తెలియడం లేదు. అదే A.J. Mills లో తిరిగి వెయ్యిమందిని తీసివేయాలని అనుకొంటున్నారు. ఉన్నవారిమీద భారముపడుచున్నది, work load పెరుగుచున్నది. కనుక, nationalisation scheme ఏంత అపాయకరమో ప్రభుత్వము తెలుసుకొనవలసియున్నది. దానిలో వేలకొలది రూపాయల ఆదాయము management కు వస్తున్నప్పటికీ, సరియైన machinery గాని లేక సరియైన పద్ధతులలో కార్మికులకు సౌకర్యాలుగాని కలుగజేయడం లేదు. ఈ విషయాన్ని ప్రభుత్వము గమనించవలెను. ఇక ఇళ్ళ సమస్యలు ఉన్నాయి. వరంగల్లులో దాదాపు 4, 5 వందలు ఇళ్ళు ప్రభుత్వము కట్టించింది. 7, 8 సంవత్సరాలు అయింది. బీదప్రజలకు అవి పంచిపెట్టరు, వాటిని ఉపయోగమునకు తీసుకొని రారు. వరంగల్లు నగరంలో 30 హరిజన బస్తీలు ఉన్నాయి. ఇళ్ళు వాకిళ్ళు లేక ఎంతో బాధపడుచున్నారు. కనీసం వారికి పంచిపెట్టినట్లయితే, వారి బాధ తొలగిపోతుంది. అటువంటి అవకాశము కూడా ప్రభుత్వము తీసుకొనక ఆ ఇళ్ళు కూలిపోతున్నా చూస్తూ ఉన్నారంటే, ప్రభుత్వం అధికారుల యొక్క అశ్రద్ధ ప్రభుత్వములో ఉన్న పార్టీయొక్క అశ్రద్ధ స్పష్టంగా కన్పడుచున్నది. ఎన్నో పర్యాలయాలు దీన్ని గురించి మెమోరాండాలు పంపించడం జరిగింది.

కొంతమంది గౌరవ సభ్యులు కూడా ఈ విషయం గురించి పేర్కొని ఉన్నారు. ఎన్నో పాఠశాలలు ప్రభుత్వము నడుపుచున్నప్పటికీ, వాటిని కిరాయిభవనములలో నడిపిస్తున్నారు. వాటికి సరియైన సౌకర్యములు లేవు. కాబట్టి విద్యావిషయంలో ముఖ్యంగా buildings విషయంలో శ్రద్ధ తీసుకొనవలెనని ప్రభుత్వానికి మనవి చేయుచున్నాను. లక్షల రూపాయలు జాతీయ ధనం క్రింద వృధా అవుతున్నదని చెప్పక తప్పదు. తరువాత వరంగల్లు పట్టణములో నీటి వసతి గురించి కూడా చెప్పక తప్పదు. నీటి వసతి సౌకర్యాలు, ముఖ్యంగా పట్టణాలకు, ప్రభుత్వము చేయడం లేదని చెప్పక తప్పదు. ఇదివరకే ఒక సభ్యుడు విశాఖ పట్టణముగురించి చెప్పి ఉండెను. వరంగలు పట్టణములో దాదాపు 15 సంవత్సరములకు పూర్వము 40 వేల జనాభ ఉన్నప్పుడు ఏర్పాటు చేయబడిన నీటి స్కీమే నేటికిని నడుచు చున్నది. ఈ రోజున ఆ పట్టణములో లక్ష, యాభై వేల జనాభా ఉన్నది. అటు వంటప్పుడు, అక్కడ ఇంకా ఎక్కువ నీటివసతి కలుగజేసి, ప్రజా ప్రభుత్వము ప్రజల సౌకర్యముకొరకే ఏర్పరచారని రుజువు చేసుకోవాలని ప్రార్థిస్తూ గవర్నరుగారి speech మీద నాకు ఈ అవకాశము ఇచ్చినందుకు తమకు ధన్య వాదాలు అర్పిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

*శ్రీ టి. సన్యాసినాయుడు (గజపతినగరం)*:—అధ్యక్షుమహాశయా, గవర్నరు గారి ప్రసంగమునకు అభినందన తీర్మానాన్ని నేను బలపరుస్తూ కొన్ని విషయాలు తమ ద్వారా తెలియజేసుకొంటున్నాను. ముఖ్యంగా గవర్నరుగారు తమ ప్రసంగంలో తెలుగు భాష ఆవశ్యకతకు గురించి, తెలుగు భాష యొక్క ప్రాధాన్యతను గురించి తెలియజేశారు. ఇది చాలా గొప్పవిషయం. నిజానికి ఈనాడు రాజ్యాంగ వికేంద్రీకరణ సిద్ధాంతం ప్రకారం ప్రజలకు ఉద్యోగులకు సన్నిహితానుబంధము, అవినాభావ సంబంధము, ఏర్పడినటువంటి ఈ పరిస్థితు లలో తెలుగుభాషయొక్క ఆవశ్యకత ఎంతైన ఉన్నది. కనుక ఇది చాలా సంతోషకరమైన విషయము. ఈ విషయం గురించి కృషి జరిపినందుకు ప్రభుత్వా నికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఇంతే కాకుండా నిజానికి ఈనాడు ప్రజాసామ్య యుగంలో రాజ్యాంగ వికేంద్రీకరణ సిద్ధాంతంలో కార్యక్రమాలు సల్పడమే కాకుండా దానికి కావలసినటువంటి మానసిక పరివర్తన తీసుకురావలసిన ఆవశ్య కత మాత్రము ఉన్నదని మాత్రము చెప్పక తప్పదు. ప్రజలు, ప్రభుత్వోద్యోగులు ప్రజా ప్రతినిధులు, అందరూ సన్నిహిత సంబంధముతో కార్యక్రమాలను జయ ప్రదము చేసిననాడే ఈ పద్ధతి సక్రమముగా కొనసాగడానికి అవకాశం ఉంటుం దని నేను మనవిచేస్తున్నాను.

విద్యా విషయములో విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించిన మేరకు అనేక కష్టనష్టాలకు బాధలకు గురిఅయినప్పటికీ ప్రజలు ఉత్సాహంతో ముందుకు వచ్చి పాఠశాలలకోసం డిపాజిట్సు కట్టి మాధ్యమిక, ఉన్నత పాఠ శాలలు, స్థాపించుకొంటున్నారు. కానీ ప్రజలు వెనకపడియున్నందున, ఆర్థిక స్తోమతు లేనందున, పాఠశాలలకు భవనాలు నిర్మాణ చేసుకొనలేకుండ ఉన్నారు. ఆ సందర్భంలో ప్రభుత్వంవారు రూల్సును కొంచెం relax చేసి 3/4 వంతుల డబ్బు ప్రభుత్వం యిచ్చి, 1/4 వంతు ప్రజల సహకారంద్వారా కార్యక్రమాలు

సాగిస్తే, భవనాల నిర్మాణం కొనసాగి విద్యార్థులకు తగు రీతిగా సహాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించిన మేరకు చాల ప్రాంతాలలో పంటలు పోయినవని గవర్నరుగారి ప్రసంగంలో తెలియజేశారు. అక్కడ రైతులకు రెమిషను యివ్వవలసిన అవశ్యకత ఉన్నాకూడా లెక్కలు తేలిక శిస్తులు వసూలు చేస్తున్నారు. ఆ పద్ధతి బాగుండలేదు. రెమిషను పొందుటకు అర్హత గల ప్రాంతాల రైతులకు వెంటనే రెమిషను యిప్పించాలని కోరుతున్నాను.

మాది చాల ఆర్థికంగా చాల వెనకబడిన జిల్లా. ఉన్న నదులకైనా కట్టడాలు లేక వ్యవసాయానికి నీరు లేకుండ ఉన్నది. మాకున్నవి-చిన్న నదులు. గంటికొండ, చంపావతి, గడిగడ్డ, శారద—యిటువంటి స్కీములు రెండు, మూడు కోట్ల రూపాయలతో నిర్మించినచో ఆ రెండు జిల్లాలో ముఖ్యంగా అయిదారు తాలూకాలలో సాలూరు, విజయనగరం, చీపురుపల్లి, బొబ్బిలి, శృంగవరపుకోట, భీమునిపట్నం తాలూకాలలో ఎక్కువ పొలాలకు నీరు సప్లై చేసే అవకాశం ఉంటుంది. మెట్టను పల్లపు భూములుగా మార్చవచ్చును. ఈ ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వీలైనంత త్వరగా తగిన ఏర్పాట్లు చేయాలని ప్రార్థిస్తున్నాను. గంటికొండనుండి నీరు విశాఖపట్టణం మంచినీటి కోసం తీసుకుపోతున్నారు. తీసుకుపోకూడదనే ఉద్దేశం కాదు. విశాఖపట్టణానికి కావలసిన మంచినీటిని యింకొక పద్ధతి ద్వారా సప్లై చేసుకొంటే బాగుంటుంది. ఆ నీరు రైతులకు ఉపయోగపడేలా ఆ నీటిని వినియోగ పర్చాలని మనవి చేస్తున్నాను.

Family Planning గురించి మనవి చేస్తాను. పేదవానికి పిల్లలు ఎక్కువన్నట్లు మన దేశంలో ఈ దీనావస్థ ఎక్కువగా ఉన్నది. దీనికి తీవ్ర ప్రచారం చేసి అరికట్టాలి. ఈ కార్యక్రమం జయప్రదంగా చేసిననాడు, అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కువగా చేసుకొనుటకు వీలుంటుంది. ఈ విషయంలోకూడ తగు శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

**శ్రీ సి.డి. నాయుడు:-అధ్యక్షా,** మీ అనుమతితో ఈ అవకాశం తీసుకొని జరిగిన ఎన్నికలలో గెలుపొందిన అందరు శాసన సభ్యులకు అభివందనలు తెలియజేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగము ప్రభుత్వ విధానాలకు ప్రతిబింబము వంటిది. ఆ దృష్టితో చూచినట్లయితే ఎన్నో సమస్యలమీద ప్రభుత్వం ఖచ్చితమైన విధానాలు కలిగియున్నట్లు కనిపించుట లేదు. గవర్నరుగారి ప్రసంగములో మొట్టమొదటగా ఒక్క విషయం చెప్పి యున్నారు. ఎన్నికలు శాంతియుతంగా, సాఫీగా ప్రశాంత వాతావరణంలో జరిగినవని చెప్పినారు. దానిపై అన్ని పార్టీల సభ్యులు అనేక విధాలుగా విమర్శించారు; చర్చించారు. ఎన్నికల సమయంలో ఎచ్చట చూచినా, అల్లకల్లోలాలు, అక్రమాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు, నిర్బంధాలు, నిష్ఠూరములతో జరిగినవని అన్ని పార్టీలవారు చెప్పారు. ఆ సమయం గుర్తుకు తెచ్చుకుంటే, అభ్యర్థులం గెలుస్తామో, లేదో, అనే ఆవేదన అంత లేదుగాని, ఆ $1\frac{1}{2}$ మాసాలు ఏ విధంగా జరుగుతుందో అనే

భయం ప్రతియొక్క అభ్యర్థిలోను కనిపించిందే. అయితే ఒక్క పొరపాటు కాంగ్రెసు ప్రభుత్వం నుంచి జరిగిందని చెప్పక తప్పదు. కాంగ్రెసు అధికారంలో ఉన్నందున అధికారులంతా వారివైపు ఉన్నారు. వారందరినీ ఉపయోగించుకొని ఎన్నికలు జరిపించటం ప్రజా స్వామ్యానికి విరుద్ధం కాదా అని ప్రతి సభ్యుడు యోచించవలసిన సమస్య ఏర్పడింది. ఎన్నికలకు మునుపే మా పార్టీ నాయకులు శ్రీ సి. రాజగోపాలాచారిగారు చెప్పినారు: ఎన్నికలు ప్రజాస్వామ్య సిద్ధాంతములో, శాంతియుత వాతావరణంలో, న్యాయమార్గంలో జరిపించాలంటే, కాంగ్రెసు మంత్రులు రాజీనామా పెట్టి పార్టీల తరపున ఎన్నికలతో పోటీ చేయాలని సవాలు మూలకంగా తెలియజేశారు. ఎన్నికలలో పోటీ చేసేవి పార్టీలు, వ్యక్తులుగాని, ప్రభుత్వం కాదని నా ఉద్దేశము. 'కాంగ్రెసు ప్రభుత్వానికే వోటు చేయాలి' అని చెప్పిన మాటల్లో ఎంత సత్యం వున్నదో ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ఎన్నికలు అయిన తరువాత మెజారిటీపార్టీ ప్రభుత్వాన్ని స్థాపిస్తుంది గాని ఎన్నికల సమయంలోకూడ ప్రజానీకానికి "మాదే ప్రభుత్వం" అని చెప్పటలో ఎంత లోపం ఉన్నదో ఆలోచించాలి. ఆ విధముగా ఎన్నికలలో 176 సీట్సు సాధించుకొని 'మెజారిటీ మాదే, ప్రభుత్వము మాదే' అని ధీమాతో చెప్పుకొనవచ్చునుగాని. ప్రజాభిప్రాయం కాంగ్రెసుతో లేదని పై కారణాలవల్ల చెప్పక తప్పదు. ఈ అధికారం, యీ ప్రభుత్వ సిబ్బంది అంతా నాబోటివానికి అయిదు రోజులు - 19 వ తేదీనుంచి 23 వ తేదీవరకు - యిప్పించి యుంటే 176 సీట్సు కాదు, 196 సీట్సుకూ స్వతంత్రపార్టీ అభ్యర్థులను గెలిపించగల స్తోమత మాకుకూడ ఉన్నదని ధైర్యముతో చెబుతున్నాను-మూడవ ప్రణాళికలో ప్రభుత్వంవారు 17 కోట్ల 54 లక్షలు సేకరించాలని అదనంగా పన్నులు వేయాలని చెబుతున్నారు. ఈ విషయం యిప్పటికే ప్రజానీకానికి తెలిసి యుంటుంది. అది లేనివారి మనస్సుల్లో, వారి హృదయాలలో ఎంత ఆవేదన ఏర్పడి వుంటుందో ప్రతి సభ్యుడు తెలుసుకోవాలి. ఈనాడు అనేక విధాలైన పన్నులున్నవి. ఇదిగాక యింకా పన్నులు చెల్లించాలంటే ప్రజలు ఎంత కష్టపడాలో ఆలోచించాలి.

ఎక్కువ ఆదాయం వచ్చే వారిపైగాక, నెలకు 100 రూ. లకు పైబడి ఆదాయం వచ్చే వారిపైననే ప్రభుత్వం పన్నులు వేయాలని కోరుతున్నాను. తాము పంచాయితీ రాజ్యం ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వారు చాల గర్వంగా చెబుతున్నారు. ఏ ఆశయాలతో, ఉద్దేశ్యములతో పంచాయితీ రాజ్యం స్థాపించబడిందో, ఆ ఆశయాలు, ఉద్దేశ్యములు ఆచరణలో అమలు జరపబడటంలేదు. ప్రభుత్వం ఇస్తున్న డబ్బు అంతా జీపులకు, పెట్రోల్‌కు ఖర్చు పెడుతున్నారుతప్ప, ప్రజాభివృద్ధికి కార్యక్రమాలకు ఖర్చు పెట్టటంలేదు. కోర్టులో ముద్దాయినే తనపై జడ్జిమెంటు వ్రాసుకోమని చెప్పినట్లుగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతనే ఎవాల్యుయేషన్ కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. దానివల్ల ప్రయోజనం ఏమీలేదని మనవిచేస్తున్నాను. చాలా గ్రామాలలో పాఠశాలలు లేవు. పాఠశాలలు ఉన్నచోట్ల విద్యార్థులులేరు. విద్యార్థులు ఉన్నచోట్ల ఉపాధ్యాయులు లేరువిద్యార్థులు. ఉపాధ్యాయులు కూడా ఉన్నచోట్ల పాఠశాలలకు సరైన బిల్డింగ్‌లులేవు. కొన్నిచోట్ల పాఠశాలలకు సరైనబిల్డింగ్‌లు లేక, విద్యార్థులు చాలా

బాధలు పడుతున్నారు. ఈనాడు గ్రామాలలో వైద్యసౌకర్యాలు లేవు. కొన్ని చోట్ల రూరల్ డిస్పెన్సిరీస్ పెట్టినప్పటికీ, అందులో డాక్టర్ ఉండడు. డాక్టర్ ఉంటే మందులు ఉండవు. కాబట్టి ప్రభుత్వం మొబయిల్ హాస్పటల్ ఏర్పాటు చేసి, ఆ వేన్‌లో ఒక డాక్టర్‌ను కూర్చోబెట్టి, ప్రతి గ్రామానికి పంపిస్తే, గ్రామాలలోని పేద ప్రజలకు వైద్య సౌకర్యం లభింపజేసినట్లు అవుతుంది. ప్రభుత్వం కొత్తగా భారీ పరిశ్రమలను నెలకొల్పి హెచ్చు డబ్బు ఖర్చుపెట్టటానికి ఆలోచిస్తున్నదేగాని, ఇప్పుడున్న పరిశ్రమలలో పని చేస్తున్న పేద కార్మికులకు తిండి, బట్ట, ఇల్లు గురించి ఆలోచించటంలేదు. ఇవాళ కార్మికులు తినటానికి తిండిలేక, కట్టుకోటానికి గుడ్డలేక, ఉండటానికి ఇల్లు లేక బాధపడుతున్నారు. ముందు వారి పరిస్థితిని బాగుచేయటానికి ప్రభుత్వం వెంటనే ప్రయత్నించాలి. ప్రభుత్వం పెద్ద పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో శ్రద్ధవహించటానికిబదులు, గ్రామాలలోని చిన్నచిన్న మైనర్ ఇరిగేషన్ వర్క్స్ నిర్మాణానికి హెచ్చు శ్రద్ధ వహించాలి. చెరువులు మరమతు చేయించి, కాలువలు త్రవ్వించి, చిన్న రైతులకు కావలసిన నీటి వనరులను నిర్మించాలని కోరుతున్నాను. చిత్తూరుకు రెండు మైళ్ల దూరంలో కాజూరు గ్రామం ఉన్నది. అక్కడ ఒక చిన్న చెరువు మరమతు లేకుండా ఉన్నది. అక్కడ ఉన్నవారంతా చాలా పేద రైతులు. ఆ చెరువు మరమతులు చేయటం లేదు గాని ప్రభుత్వం అక్కడి భూములనుండి ప్రతి సంవత్సరం కిస్తీ వసూలు చేస్తూనే ఉన్నారు. అక్కడి ప్రజల గోల వినేవారేలేరు. అటువంటి చిన్న చిన్న చెరువుల మరమతులే చేయించలేనటువంటి ప్రభుత్వం పెద్ద ప్రాజెక్టులగురించి మాట్లాడుతుంటే చాల విచారకరంగా ఉంది. ఎన్. జి. ఓ.ల గురించి గవర్నర్ గారి ఉపన్యాసంలో ఎక్కడ ప్రస్తావించ బడలేదు. వారు సంఘానికి వెన్నెముక వంటివారు. వారిగురించి ఏమి చెప్పలేదు. లక్షలాది కార్మికుల సంగతి గవర్నర్ గారు మరచిపోయారు. పారిశ్రామిక వివాద చట్ట, కనీస వేతనాల చట్టం ఆచరణలో సక్రమంగా అమలు జరపటంలేదు. తప్పో ఒప్పో జరిగి పారిశ్రామిక ఉద్యోగం పోయినపుడు, అతడు పారిశ్రామిక వివాద చట్టం క్రింద కోర్టుకుపోతే, హైకోర్టుపోతే నిర్ణయాలు జరగటానికి ఐదు ఆరు సంవత్సరాలు పడుతున్నప్పుడు, అతని కుటుంబ పోషణ ఏవిధంగా జరగవలసి ఉంటుదో ప్రభుత్వం గుర్తించాలి. కాబట్టి ఎప్పటి కప్పుడు—వెంటనే ఆ వివాదాలు తీర్చి, తీర్పు చెప్పే విధంగా ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేకంగా కార్మిక కోర్టులను పెట్టాలని నేను కోరుతున్నాను. ప్రభుత్వం గృహనిర్మాణాని నిమిత్తం పెద్ద పెద్ద షావుకార్లుగల కో-ఆపరేటివ్ సొసైటీలకు ఎంతో డబ్బు ఎడ్వాన్సుగా ఇస్తున్నదేతప్ప, ఇల్లు వాకిళ్లు లేని పేద హరిజనుల గృహాల కొరకు ఏమాత్రం డబ్బు ఖర్చు పెట్టటంలేదు. మా చిత్తూరులో కో-ఆపరేటివ్ సొసైటీకి 50 ఇళ్లు కట్టటానికి 5 లక్షలు ఎడ్వాన్సు ఇచ్చారు. అటువంటి ప్రభుత్వం హరిజనుల, పేదవారి గృహావసతుల నిమిత్తం ఎంత గ్రాంటు ఇచ్చిందని అడుగుతున్నాను. అల్ప సంఖ్యాక వర్గానికి చెందిన మహమ్మదీయుల, క్రైస్తవుల ఎడల ప్రభుత్వం ఏమీ శ్రద్ధ వహించటంలేదు. మద్యపాన నిషేధచట్టం కేవలం నామమాత్రంగా మాత్రమే ఉన్నది. బ్రాంది విస్కీ త్రాగటానికి మాత్రం పర్మిట్స్ ఇస్తున్నారు. పగలంతా కష్టపడి, శ్రమపడి అలసిపోయిన ప్రజానీకానికి మాత్రం, తమ అలసట,

శ్రమ మరచిపోవటానికి కల్లు త్రాగటానికి పర్మిట్స్ ఇచ్చే పద్ధతి లేదు. మంచి, పులవని కల్లు త్రాగితే దేహారోగ్యంగా ఉంటుంది. అలసట, శ్రమ, తగ్గుతుంది. కాబట్టి ప్రభుత్వం వెటంనే యీ మధ్యపాననిషేధ చట్టాన్నిరద్దుచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. దానివల్ల మధ్యపాన నిషేధచట్టం క్రింద పేదప్రజలపై నేరారోపణచేసే విధానం పోవటమేగాక, ప్రభుత్వానికికూడ అధిక ఆదాయం వచ్చేదానికి అవకాశం ఉన్నది. కాబట్టి ప్రభుత్వం యీ మధ్యపాననిషేధ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతున్నాను.

## BUSINESS OF THE HOUSE.

*Mr. Speaker* :—Some of the hon. Members have represented that time given for sending cut motions is not enough. I am accordingly extending the time till 5.00 P.M. tomorrow (24th March 1962).

I now adjourn the House to meet again at half past eight of the Clock on Saturday, the 24th March, 1962.

(The House then adjourned)

—*—